THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II.—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fourth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 30th October, 1957

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

Questions and Answers

(See Part I)

Announcement by the Chair re: Constitution of a Committee to prepare a Telugu Glossary.

Mr. Speaker: Now I want to make an announcement in the House. I have nominated the following Committee to prepare a Telugu Glossary of Legislative, Legal and Administrative terms to be published under the authority of the Andhra Pradesh Legislative Assembly.

శ్రీ మావలంకర్ లోకసభ స్పీకరుగా ఉన్నకాలములో పార్లమెంటువారు ఇటువంటి కమిటీని వేశారు. తరువాత అనంతశయనంగారి హయాములో శ్రీ బాబు పురుషోత్తమ టాండన్‌గారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. 21 వేల **legal, administrative terms** అయిన ఇంగ్లీషు మాటలకు A to C వరకు హిందీలోనికి తర్జుమా చేసినారు. **All India** పరిపాలనను హిందీలోనికి తీసుకురావటానికి. వీరు మొదటి ప్రాతిపదికగా 21 వేల మాటలను హిందీలోనికి తర్జుమా చేశారు. అటులనే మన రాష్ట్రములో శాసనసభా కార్యక్రమము, కోర్టులలోను తెలుగులోనికి మార్చవలసి ఉన్నది. ఇది ఎంత త్వరగా వీలు అయితే

[illegible] తెలుగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తయారు చేసుకోవాలి. అందుకొరకు ఒక కమిటీ [illegible]. [illegible] కొరకు ఏ భాషా పాండిత్యం, ఇంగ్లీషు, తెలుగు తెలిసిన పండితులను సభ్యులుగా వేసినాను. ఈ పనికి మంత్రి వర్గం తోడ్పడినందుకు నా కృతజ్ఞత. ముఖ్య మంత్రిగారితో, విద్యా మంత్రిగారితో నేను సంప్రదించాను. ఇతర పార్టీ నాయకులైన శ్రీ సుందరయ్యగారు, రామకృష్ణారావుగారు [illegible] [illegible] ప్రోత్సాహం ఇచ్చినారు. [illegible] కూడా వస్తాయని ఇంకా [illegible] [illegible] [illegible] వచ్చినవి. వారిలో రెండు భాషలు తెలిసినవారిని [illegible] నామినేట్ చేసినాను. వారిపేర్లివి:

1. Dr. B. Gopala Reddy, Minister for Finance and President, Andhra Pradesh Sahitya Academy, Hyderabad.
2. Sri J.V. Narasinga Rao, Minister for Irrigation and Power.
3. Sri D. Sanjivayya, Minister for Social Welfare and Labour
4. Sri P.V. Narasimha Rao, M.L.A.
5. Sri R.B. Ramakrishna Raju, M.L.A. వీరు ఇదివరకు శాసన సభ్యులుగా చేసినవారు. సంగీత సాహిత్య ప్రవీణులు. కవులు, రసికులు కూడానేమో!
6. Sri Ravi Narayana Reddy, M.L.A.
7. Sri M.R. Appa Rao, M.L.A.
8. Sri P. Ramaswami Naidu, M.L.A.
9. Sri Devulapalli Ramanuja Rao, General Secretary, Andhra Pradesh Sahitya Academy, Hyderabad.
10. Sri Mansab Jung Bahadur, Begumpet, Hyderabad.
11. Sri Narla Venkateswara Rao, Editor, Andhra Prabha, Madras.
12. Sri Moturi Satyanarayana, M.P., Secretary, Dakshina Bharatha Hindi Prachara Sabha, Madras.
13. Sri Boyi Bheemanna, Government Translator, Hyderabad.
14. Dr. Gidugu Sithapathi, Telugu Encyclopedea, University Buildings, Madras.
15. Sri Kolavennu Ramakoteswara Rao, Editor, Triveni, Madras.
16. Sri N. Narothama Reddy, M.P., Hyderabad.
17. Sri Mamidipudi Venkata Rangayya, Secunderabad.
18. Sri Devulapalli Krishna Sastri, A.I.R. Hyderabad.
19. Sri Kaloji Narayana Rao, Advocate, Hyderabad.
20. Sri K. Lakshmi Ranjanam, Head of Telugu Department, Osmania University, Hyderabad.
21. Sri Bhamidipati Kameswara Rao, Rajahmundry.
22. Sri D.V. Siva Rao, Advocate, Vijayawada.
23. Sri Mallampalli Somasekhara Sarma, Lecturer, Andhra University, Waltair.
24. Sri Padma Bhushana Madapati Hanumanth Rao.

The Speaker of the Andhra Pradesh Legislative Assembly shall be the Chairman of the Committee and when he is unable to preside, shall nominate one of the members of the Committee to preside. Sri G.V. Chowdary, Secretary of the Andhra Pradesh Legislative Assembly shall be Secretary and Convenor of the Committee.

The quorum shall be seven.

The Chairman shall have the power to fill up any vacancies that may occur in the Committee by nomination.

The Chairman shall have also power to nominate some more members to the Committee not exceeding six after consulting the Committee.

The Committee shall ordinarily meet at Hyderabad.

ఇంకా అవసరమైతే ఆరుగురి వరకు కమిటిలో consult చేసి నామినేట్ చేయటానికి చేర్మన్‌కు అధికారము ఉంది.

శ్రీ జి. నరసింహామూర్తి (అమలాపురం—జనరల్):—అర్హత ఉన్నవారు ఇతరులు ఎవరైనా ఉంటే వారిని కోఆప్టు చేయటానికి అవకాశములు ఉన్నవా?

మిస్టర్ స్పీకర్: ఆరుగురిని వేయటానికి అధికారము వుంది.

ఒక గౌరవ సభ్యుడు:—లేడీ మెంబర్స్‌లేరా?

మిస్టర్ స్పీకర్:—లేడీ మెంబరును వ్రాంకివేస్తే ఏమి ప్రయోజనం. ఇంగ్లీషు బాగా వచ్చి ఉండాలి.

An hon. Member : Among lady Members, there are editors of Telugu papers, who can be nominated to the Committee.

మిస్టర్ స్పీకర్:—వారికి ఇంగ్లీషు తెలియాలి. M.A. గా ఉన్నవారికి బాగా తెలుగు రావాలి. ఈ ఎడిటర్ గారికి ఇంగ్లీషు రావాలి.

ఒక గౌరవ సభ్యురాలు:—ఇంగ్లీషు వచ్చినవారు కూడా ఉన్నారు.

Mr. Speaker : It is not a question of ladies or men or Muslims or Hindus. It is a question of proper men and women. We shall see. There is no question of communal representation or sex representation.

The Minister for Local Administration (Sri K. Brahmananda Reddi) : It would be very good, Sir, if some ladies also are included because they are competent ladies.

Mr. Speaker : Then I shall include that lady member Smt. T. Lakshmikantamma, M.A. on the Committee, if she likes.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం—జనరల్) :—నాకు తెలుగు సాహిత్యములో అనుభవము లేదండి.

మిస్టర్ స్పీకర్ :—అయితే సీతాకుమారిగారికి ఇంగ్లీషు బాగావచ్చునంటే వేస్తాను. Legal terms చెప్పాలి.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వదమలపేట) :—ఈ విషయం చేంబర్‌లో తీర్మానము చేయండి.

మిస్టర్ స్పీకర్ :—చేంబర్‌లో చూస్తాము. సభవారు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (నెల్లూరు):—వీరికి T.A. & D.A. ఉంటుందా?

మిస్టర్ స్పీకర్ :—అంతావుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—సుబ్రహ్మణ్యం కమిటీ 'ఇదంతా waste 'అని వ్రాస్తే ఇది తీసివేయవలసి ఉంటుందేమో? ఇప్పుడు ఉన్నవారు 24 గురు ఇంకా 6 గురును వేసుకొంటే ఈ 30 మంది వుంటే పని జరుగదు. కనుక ముఖ్యమైనవారు నలుగురితో పిలిచి చేస్తే బాగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు అందరికి కొత్త. నేను, గోపాలరెడ్డిగారు ఇద్దరమే చేయగలమనే నమ్మకం నాకు లేదు. అంతే చేయాలి అయినా కోరం 7 పెట్టాను. పార్లమెంటులో వాళ్ళు 38 మందికి 13 కోరం పెట్టినారు. తరువాత Speaker 5 కు తగ్గించవలసి వచ్చింది. అంతా వస్తారనే నమ్మకం లేదు. అంతా వస్తారేమోనని డబ్బు తక్కువ ఖర్చు అవుతుందని హైదరాబాదులోనే ఎక్కువగా ఉండేవారిని వేశాము.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు :—అధ్యక్షా, తమరు నన్ను రసికులు అన్నారు కనుక ఒక ప్రశ్న వేస్తున్నాను. మీ బల్లపై అందమైన పుష్ప గుచ్ఛము ఉంచబడింది. అది అలా ఉంచడానికి ప్రత్యేక కారణమేమైనా ఉన్నదా? అలాగే మా అందరకు కూడా ఏర్పాటు చేస్తారా?

Paper laid on the Table of the House.

A Critical analysis of India's Community Development Programme " by Dr. Carl C. Tayler "

The Minister for Planning and Development (Sri V.B. Raju): I beg to lay on the Table of the House the views of the Government of Andhra Pradesh on some of the major observations and recommendations contained in the report 'A critical analysis of India's Community Development Programme' by Dr. Carl C. Tayler together with the original report, as promised by me while answering a Starred Legislative Assembly Question No. 63 on 4-5-1957 in the second session of the Legislative Assembly.

Mr. Speaker : The paper is laid on the Table of the House.

First Report of the Estimates Committee on P.W.D. (Irrigation—Kurnool-Cuddapah Canal).

Mr. Speaker : Sri Gopalrao Ekbote, Chairman of the Estimates Committee will now present the first report of the Committee.

Sri Gopalrao Ekbote (High Court) : I, as the Chairman of the Estimates Committee beg to present to the House the first report of the Estimates Committee on P.W.D. (Irrigation-Kurnool-Cuddapah Canal).

Mr. Speaker : The report is presented to the House.

శ్రీ పి. నరసింహాప్పారావు (పాలకొండ) :—అధ్యక్షా, నేను ఒక అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాను. అది ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్ :—అన్నీ వస్తాయి. డిపార్టుమెంటుకు పంపించాము. ఇంకా చాలా రోజులు ఉంటాము కదా.

Announcement by the Chair Re: Panel of Chairmen.

Mr. Speaker : Under Rule 9 of the Andhra Legislative Assembly Rules, I nominate the following Members as Panel of Chairmen :—

1. Sri P.V. Narasimha Rao, M.L.A.

2. Sri S. Ranganatha Mudaliar, M.L.A.

3. Smt. T. Lakshmikanthamma, M.A., M.L.A.

4. Sri D.V. Subbarao, B.A., B.L., M.L.A.

General Discussion on Demands for Supplementary Grants for 1957-58.

శ్రీ ఎ. వెంకటరామరాజు :—అధ్యక్షా, ఇప్పుడు మనలను సాంక్షను చేయమని అడుగుతున్న రూపాయలలో ముఖ్యమైన ఐటమ్ Small Savings కు సంబంధించినది. అయితే ఈ Scheme పేరుతో డబ్బు వసూలు చేయడానికి అనుసరించే పద్ధతులు, అందుక్కు ప్రజల సహాకారం ఎట్లా ఆర్జించాలి; అనే విషయాలన్నీ ఆర్థిక శాఖా మంత్రిగారు గత బడ్జట్ మీటింగులో తెలియజేశారు. అట్లా ధనం సేకరించి మన బడ్జటులోటును తీర్చుకోడానికి మనం చేయవలసిన కృషిని గురించికూడా చెప్పారు. కాని, ఈ నాడు వసూలు చేయుట ఒక రూపం ధరించేటప్పటికి జిల్లాలలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు, వివిధ శాఖలు—అన్నీకూడా దాని మీద కేంద్రీకరించి నిర్బంధంగా వసూలు చేయడానికి పూనుకొనే ప్రయత్నాలు జరుగ్గుతున్నాయి. రెవిన్యూ బోర్డు మొదటి మెంబరుగారు అన్ని జిల్లాలలోను—మా తూర్పు గోదావరి జిల్లాలో కూడా పర్యటించారు. తూర్పుగోదావరి జిల్లానుంచి తప్పని సరిగా 30 లక్షల రూపాయలు వసూలయి తీరాలని వారు పబ్లిక్ మీటింగ్‌లో ఉపన్యసించారు. ఇంకా జిల్లాలలో ఉన్నటువంటి వివిధశాఖల ఉద్యోగులు, ఉన్నతోద్యోగులు కూడా కొన్ని నిర్బంధమైన పద్ధతుల ననుసరించి వసూళ్లకు పూనుకోవడం జరుగుతున్నది. సెప్టెంబరు నెలవరకు సాగిన కార్యక్రమం కొంత వరకూ సక్రమంగానే జరిగింది. కాని అక్టోబరు నెలలో కొత్త విధానం ప్రారంభించారు. డిపార్టుమెంట్సుకు, జిల్లా అధికారులకు, తహశీల్దారులకు, '10 రూ. కు పైన కట్టే వారందరి దగ్గర వారు ఎంత పన్ను చెల్లిస్తున్నారో అంత ధనం ఈ Small Savings కు వసూలు చేయాలని సర్క్యులర్లు పంపించి, ఆ విధంగా వసూలు చేయడానికి పూనుకోవడం జరుగుతోంది. ఈ వేళ స్థానికోద్యోగులంతా నిర్బంధంగా వసూలుకు పూనుకొనే పరిస్థితికి వచ్చారు. ఈ పరిస్థితులనన్నింటినీ మనం దృష్టిలో పెట్టుకొనవలసి వుంటుంది. ప్రజలలో ఈ విషయమై అలజడి బయలుదేరినది. ప్రజలు అనేక రకాలైన పన్నులను చెల్లిస్తున్న సందర్భంలో మరల నిర్బంధంగా దానినికూడా వసూలు చేస్తున్నారు. ప్రజలలో వచ్చే అలజడిని ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను. కాని ఈ వసూళ్లకు పూనుకోవాలా—అక్కర లేదా అనే సమస్య మనముందు లేదు. విధిగా ధనం సేకరించాలి. అందులో ఏమీ సందేహం లేదు. కాని వసూలు చేసేటప్పుడు డబ్బు యివ్వ గలిగిన పరిస్థితిలో ఎవరున్నారు, ఎవరు యివ్వ లేరు అనే విషయం పరిశీలించ వలసిన అవసరం చాలా ఉన్నదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం యిస్తున్న సలహాల వల్ల వారి డిపార్టుమెంటులన్నీ జిల్లాలలో నిర్బంధ పద్ధతిని వసూళ్ళకు పూనుకొంటున్నారని గమనించవలసియున్నది. గోపాలరెడ్డిగారు మొట్టమొదట చెప్పిన సలహాల ప్రకారమే సెప్టెంబరు నెలాఖరు వరకూ ప్రయత్నాలు జరిగాయి. కాని అక్టోబరు నెల వచ్చేటప్పటికి మాత్రం మొదట వారు చెప్పిన సలహాలకూ యిప్పుడు అనుసరిస్తున్న విధానాలకూ

[illegible] తేకుండా అయింది. ఉన్నపళ్లా ఒకసారిగా, ఇవ్వగలిగిన దానికన్నా ఎక్కువ [illegible] కాని ప్రజలను పీడించి వసూలుచేయాలనే పద్ధతి సరికాదు. ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి వెంటనే విరమించవలసినదిగా జిల్లా కలెక్టరులకు ఉత్తరవులు ఇవ్వవలసియుంటుంది. లేకపోయినట్లయితే మనం ఈ డబ్బు వసూలు చేయుటలో ప్రజలనుంచి ఆశించిన సహాకారం పొందలేము. పైగా ప్రజలకు War Fund రోజులన్నీ గుర్తుకువచ్చేటట్లు చేయడం చాలా విచారకరమైనది. కావున, ఈ పద్ధతిని విరమించుటకు వెంటనే చర్యలు తీసుకోవలసి వుంటుంది.

ఇప్పుడు మరలా fisheries కు సంబంధించి 2 లక్షల రూపాయలు శాంక్షను కోరారు. ఇదివరకు మనం కేటాయిస్తున్న ధనమే దుర్వినియోగమై పోతోంది. సక్రమమైన పద్ధతిలో కార్యక్రమం సాగుటలేదు అనేది అందరకు తెలుసు. ఈ రెండు లక్షల రూపాయల డిమాండులో 12 vehicles కొనడానికి కావలసిన మొత్తాన్నికూడా సప్లిమెంటరీ డిమాండులో చూపించారు. 1955–56వ సంవత్సరానికి 12 vehicles కావాలని అడిగినారు. కాని చేపల విత్తనాలను జాగ్రత చేయుడంలో ఏమీ శ్రద్ధ వహించడం లేదు. దానికి అనేక ఉదాహరణలున్నాయి. ఒక్కసారి అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు 1,000 చేపలను ఒకే పంచాయతీ బోర్డుకు సప్లయిచేశారు. తీరా వాటిని చెరువు దగ్గరకు తీసుకుపోయే సరికి అందులోని 600 చేపలు చచ్చిపోయాయి. 400 చేపలు మాత్రము బ్రతికడం జరిగింది. బడ్జెటులో దానిపై చాలా ధనం sanction అవుతున్నప్పటికినీ సద్వినియోగం కాకుండా దుబారా అయిపోతున్నది. డిపార్టుమెంటువారు సరైన శ్రద్ధ తీసుకోకుండా దుబారా చేస్తూ, పదే పదే డబ్బుసాంక్షను కొరకు అడగడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది. ఈ విషయం ప్రభుత్వం గమనించాలి.

ఇక మూడవ విషయం అగ్రికల్చర్ కు సంబంధించినది. పశువులకు inoculations యిచ్చే విషయానికి సంబంధించికూడా ఈ డిమాండులో కోరినారు. కేంద్ర ప్రభుత్వంవారి సహాయంతో లక్షలాది పశువులకు చాలా వేగంగా Inoculations యివ్వడం జరిగింది. inoculation యిచ్చి 6 నెలలు అయినా పశువులకు ఏమి effects యిచ్చాయో డిపార్టుమెంటువారు మళ్ళీ చూడలేదు. inoculations యిచ్చిన తరువాత చాలా పశువులకు అనేక క్రొత్త రోగాలు రావడం, ఆ రోగాలు అట్లానే continue అయి, చివరకు చనిపోవడం కూడా జరిగింది. దీనివల్ల ఈ నాడు రైతాంగంలో తీవ్రమైన ఆందోళన ఉన్నది.

ఈ విధమైన ఇనాకులేషన్ వల్ల ఫలితములు ఎలావున్నవో తెలుసుకొని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవలసియున్నది. అప్పుడే ఇనాక్యులేషన్లు చేయించిన ప్రయోజనం మనకు కనబడుతుంది. ఈ విషయంలో ఆ డిపారుమెంటువారు తగిన శ్రద్ధ తీసుకొనవలెనని మనవి చేస్తున్నాను. ఈ సప్లిమెంటరీ డిమాండ్లలో ఇనాక్యులేషన్స్ కు సంబంధించిన ఒక ఐటెమ్ ఉన్నది. దానికి కావలసిన మొత్తము సాంకన్ చేయుమని ప్రభుత్వంవారు కోరియున్నారు. అయితే ఈ మొత్తం ఏ విధంగా ఖర్చువుతుందో, ఫలితం ఏ విధంగా ఉన్నదో, ఆచరణలో ఎట్టి ప్రయోజనం కలుగుతున్నదో తెలుసుకొనమని కోరుతున్నాను. ఆ విధంగా ఫలితములను పరిశీలించినచో చాలా

వరకు ఇది విఫలమవుతున్నదనేది ప్రభుత్వానికి బోధపడుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వము దృష్టికి తీసుకొని వస్తున్నాను.

స్మాల్ సేవింగ్సు మొత్తములను ప్రజల వద్దనుంచి వసూలుచేసే విషయంలో నిర్బంధంగా వసూలుచేసే పద్ధతిని అధికారులు అనుసరించకుండా చేయించవలెనని మనవి చేస్తున్నాను. ఇవ్వగల సమర్థతగల వారివద్దనుంచే వసూలు చేయవలెనుగాని, అందరినుండీ వసూలుచేసి నందువల్ల ప్రజలు చాలా బాధలు పడవలసి వస్తుందని మనవిజేస్తున్నాను. మా తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి నంతవరకు ఒక ఉదాహరణ తెలియచేస్తాను. 1944–45 సంవత్సరంలో వార్ ఫన్డు వసూళ్లకు ఏ లిస్టులనయితే తాలూకా ఆఫీసులో తయారుచేశారో ఆ లిస్టులనే ప్రాతిపదికగా తీసుకొని ఇప్పుడు స్మాల్ సేవింగ్సు అప్పులు వసూలు చేస్తున్నారు. వెనుక బ్రిటిషువారి కాలంలో అనుస రించిన పద్ధతులనే ఇప్పుడు అనుసరించినందువల్ల హెచ్చు ప్రయోజనం ఉండదు. స్మాల్ సేవింగ్సు వసూళ్ళను ప్రేమ పూర్వకమైన ప్రోత్సాహం ద్వారా వసూలు చేయవలెనేగాని నిర్బంధ విధానంవల్ల హెచ్చు ప్రయోజనముండదని మనవి చేస్తున్నాను. ఈనాడు రైతువద్దనుంచి ఎన్నో పన్నులు వసూలు చేస్తున్నారు. ఇంకొక మూడు కొత్త పన్నులను కూడా విధించాలని చూస్తు న్నారు. వీటన్నిటికీ తోడు నిర్బంధంగా అప్పను వసూలు చేయడంవల్ల ప్రజల స్థితిగతులు ఎలా ఉంటాయో గమనించవలసి యున్నది. దీనివలన రైతాంగంలో అలజడి, ఆందోళన కలుగు తున్నదనడంలో ఎంతమాత్రం సందేహంలేదు. స్మాల్ సేవింగ్సు పద్ధతి ఎంత ఉదారమైన ఆశయ ముల మీద ఆధారపడి ఉన్నదో గమనించి, వాటిని విరుద్ధముకాని విధంగా వసూలు చేయవలెనే కాని నిర్బంధ విధానం అవలంబించి అపకీర్తి పాలుకావద్దని మంత్రిగారికి తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :—అధ్యక్షా, ఈ నాడు ఈ బడ్జెట్టును ప్రవేశ పెడుతూ మరికొంత గ్రాంటు కావలెనని మంత్రిగారు కోరుతున్నారు. దానిని నేను బలపరుస్తు న్నాను. అయితే కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలకు సంబంధించి ప్లాను మొత్తంలో ఒక కోటి రూపాయలు తగ్గించవలెనని ప్లానింగ్ కమీషన్ వారు ఆదేశమిచ్చారని చెబుతున్నారు. ఎందువల్ల ప్లానింగ్ కమీషన్ వారు ఆ విధంగా చేశారో తెలియదు. ప్లానింగ్ కమీషన్ వారు విద్యుచ్ఛక్తి పథకముల విషయంలో ఒక జనరల్ తీర్మానం చేశారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి నిమిత్తం ప్రతి రాష్ట్రంలో ఎంత ఖర్చుపెట్టారో అంతకు 25 శాతము ఎక్కువగా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఖర్చుపెట్టవలెనని వారు తీర్మానించారు. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పథక ములకుగాను 25 కోట్ల రూపాయలవరకు ఖర్చుచేశాము. ప్లానింగ్ కమీషన్ వారి తీర్మానం ప్రకారం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మనం 30 కోట్ల రూపాయలకు మించి విద్యుచ్ఛక్తి ప్రణాళికలకుగాను ఖర్చు పెట్టవలసి ఉన్నది. అయితే ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో మనకు ఈ 21 కోట్ల రూపాయలనే ఇచ్చి వున్నారు. అయితే 30 కోట్ల రూపాయలు మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఖర్చుచేసి ఉండగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 60 కోట్ల రూపాయల వరకు కేటాయించడం జరిగింది. అదేకాక కెనడానుంచి వచ్చిన ధనసహాయం 12 కోట్ల రూపాయలు అదనంగా చేర్చినారు. ఈ విధంగా మద్రాసు రాష్ట్రానికి హెచ్చు మొత్తముల

ఇప్పటికి మనకు రావలసిన మొత్తములు కూడ తక్కువగా ఇవ్వడం అందులో కూడా కోత పెట్టడం ఆశాజనకంగాలేదని మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి పథకములు గురించి మనము హెచ్చు శ్రద్ధ తీసుకొనవలసి యున్నది. కేంద్ర ప్రభుత్వం చెప్పినదికదా అని వూరుకోవడం అంత ఉపయోగకరముకాదని మనవిచేస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్ కుగాను 60 లక్షల రూపాయలు మనకు ఇవ్వబడినవి, అయితే దానిని ఖర్చు పెట్టుకునేటట్లుగానే మన మంత్రిగారు శెలవిచ్చారు. ఇది చాలా విచారకరమైన సంగతి. జమీందారీ ప్రాంతములలో చెరువులు చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. ఆ చెరువులను వెంటనే బాగుచేయించనిదే అధికాహారోత్పత్తి చేయడం చాలా కష్టం. అందువల్ల ముఖ్యంగా మనకు కేటాయించినడబ్బులో వినియోగించి మైనర్ ఇరిగేషన్ సౌకర్యములు కలుగచేయవలెనని కోరుతున్నాను.

మైనరు ఇరిగేషన్ స్కీములను మంజూరుచేసే విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. మైనరు ఇరిగేషన్ కు సంబంధించి కలెక్టర్ రూ. 7,500 లకు మించకుండా ఉండే స్కీములనే సాంక్షన్ చేయవచ్చు. జమీందారీ ప్రాంతములలో తెగిపోయిన చెరువులు చాలా ఉన్నాయి. సుమారు 10, 12 సంవత్సరములుగా అవి ఆ స్థితిలో ఉన్నాయి. వాటిని మరమ్మత్తు చేయవలె నంటే ఒక్కొక్క దానికి 10, 15 వేల రూపాయలవరకు కావలసి ఉంటుంది. అటువంటి వాటిని పి.డబ్ల్యు.డి. వారు సాంక్షన్ చేయవలసి ఉన్నది. వాటిని పి.డబ్ల్యు.డి. వారికి పంపితే అవి త్వరగా రావడంలేదు. మా జిల్లాలోని రామన్న చెరువు తెగిపోయి 10 సంవత్సరములు అయినది. దాని మరమ్మత్తులకు ఈనాటివరకు కూడా సాంక్షన్ రాలేదు. శ్రీ కళా వెంకట రావుగారు 1947 సం. లో మంత్రిగా ఉన్నప్పుడు ఆ చెరువును చూడడానికి వచ్చారు. ఇప్పుడు 10 సంవత్సరముల తరువాత ఆ చెరువు గండిని చూడడానికి వారిని ఆహ్వానించవలసి రావడం చాలా విచారకరంగా ఉన్నది. ఎల్లారెడ్డి చెరువు రైత్వారీ ప్రాంతాలలో ఉన్నది. అది తెగిపోయి 5 సంవత్సరములు అయినా దానిని బాగుచేయించుటకు ఇంతవరకు ప్రయత్నములు జరుగలేదు. రూ. 7,500 లకు మంజూరుచేసే ఏర్పాట్లు చేసినట్లయితే పనులు ఇంకా తొందరగా జరగడానికి అవకాశము ఉంటుంది. అట్టి స్కీములను పి.డబ్ల్యు.డి. వారికి పంపినందువల్ల చాలా జాప్యం జరుగుతున్నది. ఈ మైనర్ ఇరిగేషన్ స్కీములపై పి.డబ్ల్యు.డి. వారు శ్రద్ధ తీసుకోవడంలేదు వాటిపై వారికి సవతితల్లి ప్రేమ. కాబట్టి కలెక్టరుకే మైనరు ఇరిగేషన్ స్కీముల విషయంలో అన్ని అధికారాలు యివ్వాయవలసినదని మనవి చేస్తున్నాను.

జిల్లాబోర్డు రోడ్లు చాలా దుస్థితిలో ఉన్నవి. ఇంకో రెండేండ్లు పోతే క్రొత్తగా రోడ్లు వేసుకోవలసిన పరిస్థితి వస్తుందని నేను మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లా రోడ్లకు చాలా ప్రసిద్ధిగన్నది. ఐనప్పటికి ఆ జిల్లాలోని రోడ్లు చూచినట్లయితే చాలా బాధ కలుగుతుంది. రోడ్లు చాలావరకు నష్టపడ్డాయి. గోతులు పడినందువల్ల ప్రయాణీకులు కష్టాలు పడుతున్నారు. కాబట్టి జిల్లాబోర్డు రోడ్లను బాగుచేయించడం అత్యావసరం. తాత్కాలికముగా ఈ రోడ్డు అభివృద్ధికిగాను హైవేసునుంచి 10 శాతము డబ్బు తీసుకొని చేస్తూవున్నారు. ఆ విధంగా కాకుండా ఈ రోడ్ల అభివృద్ధికిగాను శాశ్వతమైన ఏర్పాట్లు కొన్ని చేయవలసి ఉన్నది. కేపిటల్

ఖర్చు జరుపుటకు వీలుగా ఈ రోడ్లపై శాశ్వత ఆదాయము వచ్చేటట్లు చూడాలి. ఈనాడు మనము ప్లాన్ చేస్తున్నామని అనుకుంటున్నాము. కాని ప్రజలు ఏమనుకుంటున్నారో మనము గమనించవలసి యున్నది. నిజముగా ప్లాన్ చేసేటట్లయితే ఇప్పుడున్నటువంటి రోడ్లను బాగు చేసుకున్న తరువాతే, లేనిచోట్ల రోడ్లు వేసుకోవాలి కాని ఉన్నరోడ్లు పూర్తిగా నాశనమై పోతుంటే, గోతులు పడుతూంటే క్రొత్త రోడ్లు నిర్మిస్తామనే ఈ ప్లాను ఏమిటి అంటున్నారు. దీని విషయం తప్పనిసరిగా ఆలోచించవలెనని నేను కోరుతున్నాను.

స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ పంచాయితీ సెక్రటరీలను వేయదలచుకున్నామని ఒక్కొక్క పంచాయితీనుంచి నెలకు దాదాపు 10 రూపాయల వంతున తీసుకుంటామని చెప్పారు. ఈ విధంగా పంచాయితీల ఆదాయాన్ని వ్యయంచేయుట మంచిదికాదని మనవి చేస్తున్నాను. సెక్రటరీలకు ఒక్కొక్క పంచాయితీనుంచి 100 రూపాయలు ఇచ్చేటట్లయితే వాటికివచ్చే ఆదాయము ఇందుకు సరిపోతుంది. పేద ప్రజలనుంచి అర్ధ, పావలా చొప్పున వసూలుచేసిన మొత్తాన్ని ఈ విధంగా సెక్రటరీల జీతములకొరకై ఖర్చు పెట్టినట్లయితే ఇక పంచాయితీలలో ఏపని చేయలేమని మనవి చేస్తున్నాను. ఈ విధంగా పంచాయితీ ఆదాయాన్ని వ్యయపరిస్తే గ్రామాలలోని ప్రజలు ఏమనుకుంటారో ఆలోచించండి.

ఆ విధంగా చేస్తే గ్రామాలలో ఎంత తిరుగుబాటు, ఎంత ఆందోళన వస్తుందో ఆలోచన చేయాలి. అందువల్ల ఈ సెక్రటరీలను మనం పెట్టకూడదు. దానికి ప్రత్యామ్నాయముగా మనం ఆలోచించుకోవాలి. ఈ సెక్రటరీలను ఎందుకు పెడుతున్నాము? ప్రెసిడెంటు లెక్కలు వ్రాసే బాధ్యత తీసుకొనుట లేదని అంటున్నారు. ఈ లెక్కలు వ్రాయడానికి ఎన్ని పుస్తకాలు పెట్టినారు? వంద రూపాయల పుస్తకాలకు అరవైఆరు పుస్తకాలా? ఒకటి రెండు పుస్తకాలైతే పద్ధతి ప్రకారం సులభముగా లెక్కలు వ్రాయుటకు వీలవుతుంది. సామాన్యంగా ప్రెసిడెంటు అలా చేయటానికి వీలున్నది. అలాంటి సౌకర్యాలు చేయాలి గాని, ఎవరినో ఉద్యోగులను తెచ్చిపెట్టి వారికి డబ్బు ఖర్చు పెట్టమంటే చాలా కష్టం. అనవసరమైన వ్యయం చేసి దానిని రైతులమీద రుద్దుతామంటే, అది చాలా విచారకరమైన విషయం. పుస్తకాలు తేవడానికి పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లను నెల్లూరుకు పంపిస్తున్నారు. వాళ్ళకు వచ్చే రూ. 40, 50 లు కూడా నెల్లూరు వెళ్ళి వచ్చేందుకు ఖర్చులకు చాలడంలేదు. అట్లాగే ట్రెజరీలకు వెళ్ళి వచ్చేందుకు డబ్బు చాలడం లేదు. ఏమీ ఆదాయం లేని పంచాయితీల డబ్బు ఈ విధంగా ఖర్చుచేసి దానికోసం మళ్ళీ పన్నులు వేయాలంటే చాలా కష్టం, అది ఎవరూ ఒప్పుకొనరు.

ఈనాడు రెవిన్యూ అకౌంటులో బ్లాక్ డెవలప్‌మెంటు పేరుతో ఉద్యోగస్థులమీద చాలా హెచ్చుగా ఖర్చు పెడుతున్నట్లు కనబడుతుంది. నేను డెవలప్‌మెంటుకు వ్యతిరేకిని కాను. కాని గ్రామాలలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాక్సులోగాని, నేషనల్ ఎక్స్‌టెన్షన్ ఏరియాలో గాని ఇంతమంది ఉద్యోగులు దండుగ అనుకుంటున్నారు. విలేజి లెవెల్ వర్కర్లును 10 మందిని పెట్టారు. వీరిమీద డబ్బు ఖర్చు ఎందుకు? ఒక బావి త్రవ్వించడానికి, లేదా రెండు బావులు మరమ్మతు చేయించడానికి, లేదా ఒక రోడ్డు వేయటానికి గాని, వీధులలో గుంటలు

త్రవ్వటానికి గాని విలేజి లెవెల్ వర్కర్లును పది గ్రామాలకు పెట్టి సంవత్సరానికి వెయ్యి రూపాయలు యిస్తూ ఇది అంతా ప్రజలు శిస్తుల మూలంగా భరించాలంటే ఎంత కష్టమో ఆలోచించ వలసి వున్నది. అభివృద్ధి కార్యక్రమాలకని ప్రత్యేకంగా విలేజి లెవెల్ వర్కర్లు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు, సోషల్ డిపార్టుమెంటు ఆఫీసర్, యింకొక ఆఫీసర్ యింతమంది ఆఫీసర్లును పెట్టి డబ్బు ఖర్చు చేస్తూ బ్రహ్మాండమైన ఉద్యమం బయలుదేరదీస్తున్నామని, అభివృద్ధిని సాధిస్తున్నామని ప్రజలకు చెప్పదలచితే, ప్రజలు దీనిని హాస్యాస్పదముగా తీసుకొని, యిది అంతా తమమీద పన్నులు వేయటానికి, చదువుకొన్నవారికి ఉద్యోగాలు యివ్వటానికి ఈ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు వచ్చిందని దీనిని సంస్కరిస్తేనే తప్ప ప్రయోజనం వుండదని అనుకొంటున్నారు. ఇది ప్రజాభిప్రాయం అని నేను చెబుతున్నాను మరొక విషయం ఏమంటే, ఈ ఉద్యోగస్తుల క్వార్టర్సును లక్షల రూపాయలు పెట్టి కట్టుతున్నారు. ఈ బ్లాక్ డెవలప్‌మెంటు స్వరూపం రేపు ఏవిధంగా వుండబోతుంది? నార్మలైజ్డ్ బ్లాక్ అయిన తరువాత మరల వీళ్ళందరూ ఏమి చేయబోతున్నారు grant యివ్వబోతున్నారా? లేదు. కాని ఈ ఉద్యోగుల జీతాలుమాత్రం శాశ్వతంగా వుండ బోతున్నాయి. వారందరినీ గ్రామాలలో పెట్టి చాలా హెచ్చు జీతాలు శాశ్వతంగా యిస్తూ వుంటే, దేశం ఎంత నష్ట పడవలసి వస్తుందో, వీరికోసం రైతాంగం కూలీజనం, సామాన్య ప్రజానీకం ఎంత దండగ పడవలసి వస్తుందో ఆలోచించాలి. ఇది కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేయాలి. దీనిని తప్పని సరిగా సంస్కరించాలి. ఈ ఉద్యోగులులేకుండా దేశం ముందుకు పోలేదా? వీరికి ఖర్చుపెట్టే 1 లక్ష 25 వేలతో రోడ్లు వేయిస్తే ఎంతో బాగుం టుంది. వారి క్వార్టర్సుకు ఖర్చుపెట్టే 25 వేలతో బావులు త్రవ్విస్తే ఎంతో సంతోష కరంగా వుంటుంది. కాబట్టి ఈ ఉద్యోగస్తులను తగ్గించి, డెవలప్‌మెంటు ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

గృహనిర్మాణ విషయంలో సాధారణంగా పట్టణాలలో గృహ నిర్మాణానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో 1 వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని అనుకొంటున్నారు. కాని ఈ డబ్బును పెద్ద పెద్ద ఉద్యోగస్తులకు, కలిగిన వారికి, అప్పులు ఇస్తున్నారు. కాని పేదవారు ఇళ్ళు కట్టుకోగల స్థితిలో ఉన్నారా? గ్రామాలలో వున్న పేదవారికి గృహనిర్మాణానికి స్కీములు వేయకపోతే వారు ఎట్లా బ్రతుకుతారు? కాబట్టి గ్రామాలలో ఉన్నవారికి కూడ గృహవసతి కల్పించుటకు ప్రయత్నం చేయాలి. పట్టణాలలో కూడ పేదవారికి అనువైన గృహ వసతికి స్కీములు వేయవలెనని కోరుతున్నాను.

కుటీర పరిశ్రమలు అభివృద్ధి కావలెనని ప్రతివారు గగ్గోలు చేస్తున్నారు. మంత్రులు, గవర్నర్లు, ప్రధాన మంత్రినుంచి అందరూ పరిశ్రమలను ప్రోత్సహించాలంటున్నారు. పెద్ద literature తయారు చేసి ఇస్తున్నారు. కాని సాధారణంగా గ్రామాలలోవుండే పేదప్రజలు రూ. 50, 100, ఖర్చుపెట్టి, దినానికి-ఒక రూపాయి ఆదాయం వచ్చేటట్లు కుటీర పరి శ్రమలమీద జీవించుటకు ఏమైనా మార్గాలు చూపించారా? స్కీములు తయారు చేశారా? అదేమీ లేకుండా కుటీర పరిశ్రమ పెడతామనీ, గ్రామాలను అభివృద్ధి చేస్తామని మాటలు చెబితే లాభం లేదు. గ్రామాలలో వున్నవారి పేదరికం గుర్తించి వారికి partial employment గాని full employment గాని కల్పించుటకు తగ్గ స్కీములు

తక్కువ capital తో ఎక్కువ remunerative గా వుండే స్కీములు వేసి గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడవలెనని కోరుతున్నాను. అటువంటి స్కీములు లేకుండా రైతుల మీద పన్నులు వేస్తూపోతే, ఇప్పటికి వారంతా పన్నుల భారంతో అలసి వున్నారు. గోపాలరెడ్డిగారి ఆరు పన్నుల వల్ల వారు చాలా కష్టాలు పడుతున్నారు. దానితోబాటు మరొక మూడు పన్నులు వేయబోతున్నారు. కలిగినటువంటి వారి మీద పన్నులు వేయుటకు ప్రభుత్వం ప్రయత్నించుట లేదు.

ఈనాడు బస్సులు జాతీయం చేయాలని అంటున్నారు

మిస్టర్ స్పీకర్ :—మీరు కాంగ్రెసు మెంబరు; ఇవన్నీ మీ పార్టీలో చెప్పకోకుండా ఇక్కడ ప్రతిపక్ష సభ్యులు లాగ చెప్పటం ఏమిటి? ఈ పన్నులు గాని, బస్సులుగాని, వీటిని గురించి వారిని మీరు అడగ వచ్చును. మీకు చాలా వీలున్నది. అక్కడ గట్టిగా చెప్పి, మీరు నలుగురు కూర్చుని ఏ పన్నులు వేయవలెనో, ఏవి వద్దో తేల్చుకుంటే సరిపోతుంది. ఇతరులకు అటువంటి అధికారం లేదు, పాపం అందువల్ల యిక్కడ ఇష్టం వచ్చినట్లు చెపుతారు. చెప్పటానికి సర్వాధికారం వున్నది. మీరు చేయగలిగిన పనిచేయాలి గాని, ఇక్కడ చెబితే బాగుంటుందా, అని మిమ్ములను ప్రశ్నిస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు :—సభ్యులకు చెప్పకునే హక్కువున్నది కదా.

మిస్టర్ స్పీకర్ :—సంపూర్ణంగా వున్నది, వారికి సలహా యివ్వడానికి నాకు కూడా అధికారం వున్నది, యిచ్చాను. తరువాత వారి వారి ఇష్టం (Interruption) మీకు సర్వాధికారం వున్నది. బసవ మానయ్యగారు బాధపడనక్కర లేదు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :—ఈనాడు బస్సులు జాతీయం చేస్తామని చెబుతున్నారు. ఏదో ఒక్క కృష్ణా జిల్లాలో చేస్తామంటున్నారు. మిగతావారు కూడా ఉన్నారు. వారిమీద సర్‌చార్జి వేయండి. ఒక పైసా చా. వేస్తే 30 లక్షల రూపాయలు ఎక్కువ వస్తుంది. మైనింగ్ మీద, సేల్సుమీద టాక్సు వేయండి; కొన్ని లక్షలు వస్తుంది. రైతులమీద కాకుండా ఎవరికైతే ఎక్కువగా చెల్లించుకొనగల సత్తా వున్నదో వారిమీద పన్నులు వేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) :—అధ్యక్షా, సప్లిమెంటరీ బడ్జెటును సమర్థిస్తూ, ముఖ్యంగా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని అనుకొంటున్నాను. ప్రజల ఇష్టమున్నటువంటి పన్నులకు వరిష్ఠోయినంతగా ప్రభుత్వం ప్రజలకు సేవ చేయలేక పోతున్నదని చెప్పటానికి విచారంగా వున్నది. పెద్దలు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ, యీనాటి వరకు మనకు స్వాతంత్ర్యం వచ్చిందనే భావం ప్రజలలో ప్రబలటం లేదు. ఉద్యోగులలో వుండే లోపాలవల్ల నైతేనేమి, నేటివరకు వున్న లంచగొండితనంవల్ల నైతేనేమి, రాజకీయాలలో ఉన్నవారు ఎంత ప్రచారం చేసినప్పటికి ప్రజలలో "మాకు స్వాతంత్ర్యం వచ్చింది" అనేటటువంటి భావం కలుగలేదని చెప్పటానికి విచారిస్తున్నాను. ఆ భావం కలగటానికి ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రజలతో

[illegible]స్థితులు సంబంధములు కలుగ జేసికొని ప్రవర్తించేందుకు ప్రభుత్వం ప్రయత్నించ వలసి [illegible] వస్తున్నది. ఈనాడు మనం అప్పుల కోసం ప్రజల దగ్గరకు పోతున్నాము. ఈ సందర్భంలో రెవిన్యూబోర్డు ఉద్యోగస్తుల ప్రవర్తన గురించి ఫైనాన్సు మినిస్టరుగారికి చెప్పదలచుకున్నాను. మేము ప్రజలను సమావేశ పరచి వారిని ఉత్సాహ పరచి, మన ప్లానులను విజయవంతం చేసుకోటానికి ప్రభుత్వానికి అప్పులు పెట్టాలని చెబుతూన్న సందర్భములో రెవిన్యూబోర్డు సభ్యులు సుబ్రహ్మణ్యంగారు "రైతాంగం సరిగా ఉత్సాహంగా పని చేయటం లేదని, రైతులు చాలా అసమర్థులుగా ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని వారు దుర్వినియోగం చేస్తున్నారని" చెప్తూ, చాలా చిన్నతనంగా మాట్లాడిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ అప్పుల విషయంలో అక్కడ స్థానికంగా వున్న కలెక్టర్, ఇతర ఉద్యోగస్థులు చాలా నిర్బంధంగా ప్రవర్తిస్తున్నారు. ఒక ప్రక్క అనావృష్టివల్ల పంటలు పోయి రైతులు బాధలు పడుతున్నారు. రెండవ ప్రక్క ఉద్యోగస్తులు వెళ్ళి, రైతులను ఉత్సాహ పరచి వారి సహకారం పొందటానికి బదులు, నిరాదరణగా, విమర్శపూర్వకంగా మాట్లాడుతూ అప్పులు సంపాదిద్దామని చూస్తున్నారు. ఉద్యోగస్తులు అవలంబిస్తున్న పద్ధతి చూస్తే, పూర్వపు వార్ ఫండు వ్యవహారము జ్ఞాపకం వస్తున్నది. అప్పుడు వార్ ఫండు నిర్బంధంగా వసూలు చేసేవారు. ఆ విధంగా రైతులనుండి అప్పులు సంపాదించటానికి ప్రయత్నం చేస్తూండటంవల్ల శాసనసభ్యులు చేస్తున్న ప్రయత్నాలు వమ్ము అవుతున్నాయని చెబుతున్నాను. ఈ విషయాన్ని మన ఫైనాన్సు మినిస్టరుగారు గుర్తించ వలసి వున్నది. ఈ రోజున మనం రైతులనుండి అప్పులు సేకరించాలనే దృష్టిలో వున్నాము. కాబట్టి వారిపైన పన్నులు వేసే విషయంలో జాగ్రత్తగా ఆలోచించ వలసి యుంటుంది. రైతుల నుండి పన్నులు వసూలు చేయడం, అప్పులు తీసుకోవడం—ఈ రెండు పనులూ ఒకే పర్యాయంగా జరగాలంటే జరగవు. కాబట్టి ఆఫీసర్సు గ్రామాలలో వున్న పరిస్థితులు గమనించి వాటి కనుగుణంగా వ్యవహరించవలసి వుంటుంది. ఇక్కడ మనం ఎంత సహృదయంతో ప్రయత్నం చేస్తున్నప్పటికి ప్రయోజనం లేదు. పంటలు పాడైపోతుంటే, రైతులకు తగిన ప్రోత్సాహం ఇవ్వక, తాము తీసుకుంటున్నటువంటి జీతాలకు తగిన సేవ చేయక, ప్రతి చిన్న పనికి కరప్షన్‌తో వ్యవహరిస్తూ ఉద్యోగస్తులు "మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఇది ప్రజా ప్రభుత్వం. మీరంతా ప్రభుత్వానికి అప్పులు ఇవ్వాలి" అని చెబుతూ ఊరికే ప్రచారం చేస్తే ప్రయోజనం వుండదు. కాబట్టి ప్రభుత్వం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించవలసి వుంటుంది.

మనకు లోటు బడ్జెటు ఉన్నది. ఈ బడ్జెటు లోటును పూర్తి చేసుకోవటానికి ప్రభుత్వం ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. మనం రెవిన్యూ లోటును పూర్తి చేసుకోటానికి మాత్రమే పన్నులు వేస్తున్నాము కాని అభివృద్ధి పనుల కొరకు కాదు. అందువల్ల వస్తున్నటువంటి సాధక బాధకాలను ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. నేను కాంగ్రెసు వాదిని. స్వాతంత్ర్య పోరాట సందర్భంలో నేను రెండుసార్లు జైలుకు వెళ్ళాను. మహాత్మాగాంధీగారు చేసిన తప్పులు దిద్దుకొనేవారు. ఉద్రేకంలో ప్రభుత్వం ప్రొహిబిషన్ అమలు పరచినప్పటినుండి, బడ్జెటులో లోటు వస్తున్నది. ఇంకా అనేకమైన అవకతవకలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఆ అవకతవకలను సవరించుకుంటే తప్ప లాభం లేదు. సిద్ధాంత రీత్యా విరుద్ధం కాని విధంగా ప్రొహిబిషన్‌ను సవరిస్తే తప్ప, యీ ప్రభుత్వానికి గత్యంతరం లేదు. మహాత్మా గాంధీగారి సిద్ధాంతాలైన సత్యము, అహింస, శాంతి మొదలగువాటిమీద ఆధార పడినటువంటి మన ప్రభుత్వము

ప్రస్తుతం జరుగుతున్న అనుభవాలను చూసి, ప్రొహిబిషన్ ఫెయిలు అయిందన్న విషయం దృష్టిలో వుంచుకొని వ్యవహరించవలసి వుంటుందని చెబుతున్నాను. పూర్వం కంట్రోల్సు రోజులలో ప్రజలపై దమననీతి ఉంటూ వచ్చింది. ఈనాడు ప్రొహిబిషన్ శాఖను రద్దుచేసి, ప్రొహిబిషన్ విషయాన్ని పోలీసువారికి అప్పజెప్పిన తరువాత పరిస్థితులు మరింత బాధాకరంగా పరిణమించినవి అన్న సంగతి ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. మనం ప్రజలకోసం ప్రొహిబిషన్ పెట్టాము. కాని ప్రొహిబిషన్ విషయంలో ప్రజలు సహకరించటం లేదని తెలుసుకొన్నాము. ఇవన్నీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, కేంద్రానికి నచ్చజెప్పి, అవసరమైతే రాజ్యాంగాన్నైనా సవరించి, యీ ప్రొహిబిషన్ విషయంలో పునర్విచారణ చేసుకోవలసిన సమయంకూడా దాటిపోతోందని చెబుతున్నాను. ఇటీవల ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారు ఇంకొక ఐదు సంవత్సరాలు పరిశీలన చేస్తామని అన్నారు. ఒక సంవత్సరం ఎక్స్‌పెరిమెంటల్ గా ప్రొహిబిషన్ వ్యవహారం పోలీసువారికి అప్పజెప్పి కట్టుదిట్టంగా అమలు చేస్తామని కర్నూలులో అప్పటి ప్రభుత్వం చెప్పింది. వారు చెప్పిన ఒక సంవత్సరం దాటిపోయింది. ఈ ఒక సంవత్సరంలో అవినీతి ఇంకా ఎక్కువగా పెరిగిపోయింది. మంత్రిగారికి వచ్చే ఆదాయానికన్నా ఎక్కువ ఆదాయాన్ని యీ రోజున సబ్–ఇనస్పెక్టరు ఒంచాలవల్ల సంపాదిస్తున్నాడు. కాబట్టి ఇప్పుడు ఆ విధానాన్ని అరికట్టే అవకాశం లేదని చెబుతున్నాను. ప్రొహిబిషన్‌ను జయప్రదం చేయాలంటే, అది సాధ్యం కాని విషయం. ప్రొహిబిషన్ అన్నది మానవ స్వభావానికే విరుద్ధంగా పరిణమించిన విషయంగా తయారైనది. ఆ శాఖలో అవినీతి మరింత రెచ్చిపోయిందని బహిరంగంగా ఒప్పుకొంటున్న యీ ప్రభుత్వం కేంద్రానికి నచ్చ చెప్పి, ప్రొహిబిషన్‌ను రద్దు చేయవలసి వుంటుంది. ఆ విధంగా బడ్జెటు లోటును పూర్తి చేసుకోవటమే కాకుండా, ప్రజలనుండి వస్తున్న విమర్శలను కూడా ఎదుర్కొన్నట్లు అవుతుంది. పరిపాలనలో ఉన్న పార్టీకి ఆ అవకాశం వుంటుంది. రాజాజీగారు ధన్యులు. ఆనాడు ఉన్న కంట్రోల్సును వారు ధైర్యంతో రద్దు చేశారు. దాంతో ప్రజలలో ఉన్న భీభత్సం విమర్శ అంతమయింది. కంట్రోల్సు పోయాక ప్రొహిబిషన్ వచ్చింది.

నేను ఇంకొక విషయం మనవి చేస్తున్నాను. ఈ విషయానికి సంబంధించిన మంత్రిగారు ఇక్కడ లేక పోయినా ఒక సంగతి తెలియజేస్తాను. ఈ ప్రొహిబిషన్ విషయంలో పోలీసువారు స్త్రీలను సహితం రాత్రిళ్ళు అంతా లాకప్‌లో ఉంచటం, ప్రొహిబిషన్ పేరిట బాధలు కలుగ జేయటం చాలా విచార కరమైన విషయము.

డాక్టరు బి. గోపాలరెడ్డి:—ఎక్కడండీ?

శ్రీ బి. అప్పారావు:—అనకాపల్లి తాలూకాలోని ఒక గ్రామంలో. ప్రజలలో వున్న కష్టాలన్నీ ఇప్పుడు ఇక్కడ వర్ణించుకుపోతే చేట భారతమంత అవుతుంది. కాబట్టి ముఖ్యమైన విషయాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వము కొత్తపన్నులు వేయటాన్ని విరమించుకోవాలి. ఇప్పటికే రైతాంగం చాలా కష్టస్థితిలో ఉన్నది. ప్రభుత్వం ధైర్యంచేసి, ప్రొహిబిషన్ సవరించుకొని, తద్వారా కొంత ఆదాయాన్ని రాబట్టుకోవాలి. తరువాత, ప్రజల నుండి నిర్బంధంగా అప్పులు వసూలు చేసే పద్ధతిని విరమించుకోవాలని ఆర్థిక మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, విరమిస్తున్నాను.

జై హింద్.

శ్రీ జి. నరసింహామూర్తి (అమలాపురం—జనరల్) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు సభవారి ఎదుటకు తీసుకువచ్చి ప్రతిపాదించిన యీ సప్లిమెంటరీ డిమాండును సమర్థిస్తూ ప్రస్తుతము ప్రభుత్వము యొక్క విధానములో ప్రజానీకానికి చాలా ఇబ్బందులకు కారణమైనటువంటివిన్నీ, అసంతృప్తికి కారణమైనటువంటివిన్నీ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ ఈ బడ్జెటును బలపరుస్తున్నాను. ముఖ్యంగా ఇప్పుడు మన దేశనాయకులు అయిన నెహ్రూగారు లగాయతు సామాన్య ప్రజాసేవకుల. దేశాభిమానులు కూడా దేశములో అన్నింటికంటె అధికాహారోత్పత్తి చాలా ప్రాధాన్యత నిచ్చి ప్రబోధిస్తున్నారు. అయినప్పటికినీ ఈ అధికాహారోత్పత్తికి ముఖ్యంగా ప్రభుత్వమునుంచి రైతులకు కలిగేటటువంటి ప్రోత్సాహము మీద, సర్వ విధములైన సహాకారము మీద ఆధారపడివున్నదనే విషయము వేరే చెప్పనక్కర లేదు. ముఖ్యంగా భారత దేశంలో అన్ని రాష్ట్రములకంటె మన ఆంధ్ర ప్రదేశ్ ఆహారధాన్యాదుల ఉత్పత్తికి "అన్నపూర్ణ" అనే విషయము అందరికీ విదితమైన విషయము. అటువంటిది మన రాష్ట్రములో కూడ అనేక ప్రాంతాలలో చౌక బియ్యపు డిపోలు ఏర్పాటు చేయవలసిన పరిస్థితిని గురించి ఈ సభలో ఆహార సమస్యపైన తీవ్రమైన చర్చ ఒకటి జరగాలనేటటువంటి ఏర్పాట్లు వున్నవి. ఎంతో మిగులు రాష్ట్రమనిపించుకొనే మన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వము ఈ అధికాహారోత్పత్తి కొరకు ఖర్చుచేస్తే చేస్తూ వుండవచ్చు కాని ఆ చేసేటటువంటి ఖర్చు సక్రమముగా రైతులకు వినియోగించబడక పోవడము వల్ల తద్వారా రైతులకు ప్రోత్సాహము లేక అధికముగ ఉత్పత్తిని సాధించ లేక పోతున్నారు. దీనికి ప్రభుత్వము యొక్క పాలసీలోగాని, లేక పోతే స్థానిక అధికార్లు అవలంబించే పద్ధతులలో గాని ఏదో ఒక లోపము తప్పక వున్నదని అంటున్నాను. దీన్ని ప్రభుత్వము గుర్తించ వలసియున్నది. ఇప్పుడు గోదావరి డెల్టా క్రింద అయితే నేమి, కృష్ణా డెల్టా క్రింద అయితే నేమి సాగు అవుతున్న లక్షల ఎకరాల భూమి ఉన్నప్పుడు దీనికి ప్రభుత్వము యొక్క సహాకారము లేని కారణము చేత మురుగు నీటి సదుపాయాలు లేనందున అక్కడ వాస్తవముగ పండవలసిన పంటలో నూటికి యాభై వంతులు పంటయినా పండడము లేదు. రైతులు చేస్తున్న కృషి అంతయు వ్యర్థమనే చెప్పక తప్పదు. దీనికి కారణము ముఖ్యంగా **P.W.D.** శాఖవారని నా అభిప్రాయము. ఆ శాఖ ద్వారా రైతులు పంట పండించటానికి అవసరమైన కాలువలకు మరమ్మతులు సరిగా చేయడములేదు. ఆ కాలువలకుగాను ప్రభుత్వము ఖర్చు చేయుచున్న సొమ్ములో రైతుకొరకు నూటికి 25 వంతుల కంటె ఎక్కువ ఖర్చు చేస్తున్నట్లు కన్పించదు. ఈ విషయమును నేను ధైర్యముగ చెబుతున్నాను. ఈ విషయము అందరికీ తెలిసినదే. ప్రభుత్వమునకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికినీ ప్రజలవద్దనుంచి అమితముగ పన్నులు వసూలు చేయడము తప్ప, వసూలు చేసిన సొమ్ము అయినను వాళ్ళకుపయోగించ బడడము లేదు. అక్కడ చేసే ఖర్చు అంతా దుబారా అగుచున్నదని గుర్తించాలి. ఈ దుబారా ఖర్చును అరికట్టటానికి ప్రభుత్వము తగు ప్రయత్నము చేసినట్లు గానీ, తగిన చర్యలు తీసుకున్నట్లుగాని కనబడదు. ప్రభుత్వములో అధినేతలు, అనుభవజ్ఞులు ఉన్నారనుకుంటే, అందులో ముఖ్యంగా మన ఆర్థికమంత్రిగారైన గోపాలరెడ్డిగారు, ఎంతో సమర్థులు, ఆర్థిక పరిపాలనలో ఎంతో అనుభవము గడించినవారు. ఇటువంటివారు వున్నప్పటికినీ, ప్రభుత్వోద్యోగులు చేసే దుబారా ఖర్చును వారు అరికట్టింప చేయటానికి ఆలోచించినట్లు లేదు. ఈ దుబారా ఖర్చును అరికట్టింప లేక పోతున్నారంటే, యిక యిది ప్రజలయొక్క దురదృష్టమనే చెప్పకోవలసి వస్తున్నది. ప్రతి ఒక్క

విషయములో కూడ ప్రభుత్వము వారు స్థానిక అధికార్లు పంపిన రిపోర్టుల మీదనే ఆధారపడి పోతున్నట్లున్నది. మాలాంటివారు మంత్రిగారి దృష్టికి తేగా, "ఇదిగో కలెక్టరు ఈ విధముగ వ్రాశారు, ఇంజనీరుగారు ఈవిధముగ రిపోర్టు వ్రాశారు," అని ఈ విధముగ స్థానిక అధికార్లు వ్రాసిన రిపోర్టులను వేదవాక్యముగా తీసుకొని అవే మేము అమలు జరుపుతాము అనే ధోరణిలో నడుస్తున్నవి.

[*Mr. Deputy Speaker in the Chair*]

ప్రభుత్వమువారు యీ విధానములో మార్పు తీసుకుని రాకపోతే, మన రాష్ట్రము అభివృద్ధి చెందదని నా నమ్మకము. కాబట్టి యిక మీదటనైనా ఆర్థిక మంత్రిగారు రాష్ట్రములో **P.W.D.** శాఖవారు చేస్తున్న దుబారా ఖర్చు అరికట్టించటానికి ఏదైనా ఒక మార్గమును ఆలోచించినట్లయితే, ప్రభుత్వానికి ఎంతో డబ్బు మిగల గలదు. ప్రజలమీద ఈ అదనపు పన్నుల కు అవసరముండదు. **P.W.D.** శాఖవారు దుబారా ఖర్చు చేయకుండా, ప్రభుత్వము ఇచ్చే సొమ్ము పూర్తిగ రైతులనుంచి పంట పండించటానికి విలుగా ఖర్చు చేస్తే అధికంగా ఆహారోత్పత్తి చేయగలుగుతారు. ఈ విధంగా చేస్తే మన రాష్ట్రములో ఆహార సమస్యయొక్క క్లిష్ట పరిస్థితి అదృశ్యమై దేశము సశ్య శ్యామలమౌతుంది. నిజానికి ప్రభుత్వము ఈనాడు ప్రజల నుంచి సంపాదించే ఆదాయము ప్రభుత్వము సక్రమంగా వినియోగించేటట్లయితే యీ ఆదాయము ప్రభుత్వానికి చాలకపోదు. దుబారా జరగడమువల్లనే, ప్రభుత్వానికి డబ్బు చాలక పోవచ్చు. అందువల్ల ఇంకను అదనపు పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వము తలపెట్టుతున్నదని నా నమ్మకము. దుబారా ఖర్చు అరికట్టించటానికి నేను ఒక సూచన ప్రభుత్వానికి చేయదలచు కున్నాను. మన రాష్ట్రములో పెద్దలు మంచి అనుభవముగలవారు ఎంతోమంది ఉన్నారు. వారిలో మంచి నిజాయితీగలవారు కూడ ఉన్నారు. అలాంటి వారిలో మంచి అనుభవజ్ఞులైనట్టి యోగ్యులైన వారిని సెలెక్టుచేసి, ప్రజలకును, ప్రభుత్వోద్యోగస్థులకు మధ్య ఒక కమిటీని ఏర్పాటుచేసి, వారికి తగినటువంటి, అవసరమైనటువంటి అవకాశములు ఆ కమిటీ ద్వారా కలుగజేసినట్లయితే అధికార్లవల్ల ప్రజలకు కలిగే నష్టములు వారు ప్రభుత్వము యొక్క దృష్టికి తేగలరు. దుబారా ఖర్చు అరికట్టుట గురించి సూచనలు చేయగలరు. ప్రజల యొక్క తెలివి తక్కువతనముచేత ఏ విధముగాను అధికార్లకు ఇబ్బందులుగాని, అధికార్లవల్ల ప్రజలకు నష్టములుగాని ఉండవు. ముఖ్యంగా దుబారా ఖర్చు కాకుండాచేస్తే, దేశము సర్వతోముఖాభివృద్ధి చెందగలదు. ఈ కమిటీ ప్రజలకును, అధికార్లకును మధ్య ఏర్పాటుచేస్తే ప్రజలకు ఉన్న ఇబ్బందులు అధికార్లుచేసే దుర్వ్యయములు ఎప్పటికప్పుడు ప్రభుత్వదృష్టికి తేగలుగుతారు. కాబట్టి ప్రభుత్వమువారు ఇలాంటి కమిటీని ఏర్పాటు చేయటానికి ఆలోచించవలెనని కోరుతున్నాను. దేశములో ముఖ్యంగా రహదార్ల విషయములో ముఖ్యంగా డెల్టా ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నవని ప్రభుత్వము గుర్తించవలసిందిగా మనవి చేస్తున్నాను.

అటు రైతు తన పొలములకు ఎరువులు వగైరా తీసుకువెళ్ళడానికిగాని ఇటు పండించిన పంటను తీసుకువచ్చి ఇతర ప్రదేశాలకు రవాణా చేయడానికిగాని గ్రామాలలో ఉన్నటువంటి రోడ్డు సౌకర్యాలు బాగావున్నప్పుడే జరుగుతుంది. ఆ సౌకర్యాలు లేకుండాచేసి పండించమంటే

పండినది మాత్రం ఎక్కడికక్కడ ఉండిపోయి ఏమిటి సౌకర్యములు లేక marketing సౌకర్యములు లేకపోతే ఇబ్బందిగా ఉంటుంది కనుక రవాణా సౌకర్యాలు కూడా ఈ పల్లపు ప్రాంతాలకు చాలా అవసరము. ముఖ్యంగా ఈ రోజున తూర్పు గోదావరి జిల్లా డెల్టా తాలూకాలలోవున్నటువంటి central delta area లోని రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. చెరుకు బస్సులు వెళ్ళే రోడ్లుగా ఉన్నప్పటికి ప్రతి రోడ్డూ కూడా పాడయిపోయింది. బస్సు సర్వీసులేదు. బళ్ళు పోవడానికిఆస్కారం లేదు. కొత్తపేటతాలూకాలో వున్నటువంటి రోడ్లను అభివృద్ధి చేయించవలసిన అవసరముందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సప్లిమెంటరీ డిమాండును బలపరుస్తూ వారికి ప్రజల సమస్యలను గురించి రెండు, మూడు సూచనలు చేయాలనుకుంటున్నాను. నేను గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకానుంచి వచ్చాను. అది హెచ్చుభాగం డెల్టా. ఈ డెల్టాలో నీటి వనరులు కల్పించడం ఎంత అవసరమో మురుగు పారుదల సౌకర్యం కూడా అంతగా కల్పించాలి. మొన్న ఆగస్టులో చాలా హెచ్చుగా వర్షాలు పడ్డాయి అక్కడ తుంగభద్ర, కొల్లిమర్ల అని రెండు మురుగు కాలువలున్నాయి. ఈ కొల్లిమర్ల తుంగభద్ర దాదాపు కర్నూలు జిల్లానుంచి వినుకొండ, సత్తెనపల్లి, పలనాడు, నరసరావుపేట గుంటూరు మీదుగా యావత్తు upland areas లో కురిసినటువంటి వర్షమును మురుగుగా తీసుకురావాలి ఇవి అప్పుడప్పుడు పొంగుతాయి. కొల్లిమర్ల, తుంగభద్ర అనేవి రెండూ సముద్రానికి 5 మైళ్ళ దూరంలో ఒకటిగా చేరిపోతున్నాయి. ఆ ప్రాంతంలో ఎప్పుడూ పైరులు మునిగిపోవడం సంభవిస్తున్నది. మూడు సంవత్సరముల క్రితం బ్రహ్మాండమైన వర్షాలు వచ్చినప్పుడు ఈ కొల్లిమర్ల తుంగభద్ర మురుగు కాలువల క్రింద దాదాపు 50, 60వేల ఎకరాలు సంపూర్ణంగా మునిగిపోవడం, రైతులు విపరీతంగా నష్టపడడం సంభవించింది. అది ప్రభుత్వానికి చెప్పాము. దానికి సంబంధించిన మరమ్మత్తు కార్యాన్ని త్వరలో నిర్వహిస్తాం అని కూడా చెప్పారు. ఇంతలో వరదనిరోధక చర్యలు తీసుకోడానికి ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంటులు ఇస్తాం అని ఒక కంట్రోలు బోర్డును ఏర్పాటు చేయడంవల్ల ఆ పథకాన్ని ఇండియా ప్రభుత్వానికి పంపించినట్లుగా ఉంది. కాని ఇంతవరకు అది మంజూరుకాలేదో, మంజూరయినదో నాకు స్పష్టంగా తెలియదు కాని మళ్ళా మొన్న వచ్చినటువంటి వరదలవల్ల దాదాపు 30 వేల ఎకరాలు పూర్తిగా ముంపు అయిపోయినాయి. మళ్ళా నారు తెచ్చి ఆ పొలాలలో నాటడం సాధ్యపడలేదు. అందువల్ల ఏదయినా ఒక విషయాన్ని చెబితే దానిని గూర్చి ప్రభుత్వం యోచిస్తున్నదా లేదా అన్న సందేహం సభ్యులకు కలుగుతున్నది. ఇటువంటి ఉన్నంతకాలం ప్రజల విశ్వాసాన్ని మనం సంపూర్ణంగా పొందడం కష్టం అన్న విషయాన్ని మాత్రం ప్రభుత్వానికి నేను గుర్తుచేస్తున్నాను. ఇప్పుడైనా త్వరపడి ఈ కొల్లిమర్ల తుంగభద్ర మురుగు కాలువలను వెడల్పు చేయడమో drain కు మరొక diversion ఏర్పాటు చేయడమో చేయాలి అది సాంకేతికంగా ఇంజనీర్లు చెప్పవలసిన విషయం అనుకుంటాను. దానికి సంబంధించిన ఏర్పాట్లన్నిచేసి వరిపొలాలకు ముంపులేకుండా చూడాలి. ఒకవైపున ఆహార ధాన్యాలు అదనంగా పండించాలంటున్నారు. ఆహార ధాన్యాలు అదనంగా పండించడానికి ఏర్పడే అవరోధాలు తొలగించకుండా, సినిమాలు [illegible] పద్యాలువచ్చి ప్రచారం చేసినా మంత్రులువచ్చి బ్రహ్మాండమైన సభలలో ఉపన్యాసములు చెప్పినా, ఉపన్యాసముల

వల్ల, ఆహార ధాన్యాలు మాత్రం ఎక్కువగా పండే అవకాశాలు లేవని, అందుకు అవసరమైనటువంటి అవకాశాలు ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పోతే ఎన్నడూ ఎరుగని విధంగా ఈ సంవత్సరం వరిపైరుకు తెగులుపట్టింది. అది ఏమిటో వ్యవసాయ శాఖావారు చెప్పాలి. ఇంతవరకు డెల్టా ప్రాంతాలలో చాలా సంవత్సరాలుగా వరిని పండిస్తున్నారు గాని ఎప్పుడూ తెగులు అనేది ఎరుగరు. ఈ సంవత్సరం విపరీతంగా తెగులుపట్టి క్రిందవున్న దుబ్బు అంతా కొట్టివేయడం ప్రారంభం చేసినది. దానికి వ్యవసాయ శాఖావారు సరియైన మందు కనిపెట్టారో లేదోగాని మొత్తంమీద ఏదో మందువేయవలసినదని రైతులకు చెప్పారు దానికి ఏదో గోచీపెట్టుకొని మాత్రమే మందు వేయాలన్నారు. గుడ్డలంతా విడిచి వేయవలసిన దన్నారు. ఆ చేతులు కాలువలో కడుగకూడదన్నారు. బావులకు దగ్గరగా కడుగకూడ దన్నారు. ఇవన్నీ చేయించిన తరువాత ఎట్లాగో మొత్తంమీద ఏదో జరిగి చివరకు పశువులు చావడం సంభవించినది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—ఆ డిపార్టుమెంటు వారందరూ గోచీ పెట్టుకున్నారా ?

శ్రీ వ్రగడ కోటయ్య :—ఆ డిపార్టుమెంటువారు ఆపని చేస్తే కదా ? డిపార్టుమెంటువారు ఎప్పుడూ demonstration చేయరు. Demonstration చేయడం డిపార్టుమెంటువారికి సాధ్యంకాదు. అదేదో అక్కడున్న ఒక్క చిక్కిన రైతులను అడ్డం పెట్టుకుని వ్యవహారం చేయవలసినదే తప్ప డిపార్టుమెంటు స్వయంగా demonstration చేయడం సాధ్యంకాదు. బహుశః వారికి చేతకాదు కూడా. ఇప్పుడు జరిగిన సంఘటన ఏమిటంటే ఆమందు ఏమిటో తెలియదు. సరిగా పరిశోధన చేశారో లేదో తెలియదు. పశువులు మాత్రం చస్తున్నాయి. గట్లమీద ఉన్నటువంటి మేత కోసుకువచ్చి రైతులు పశువులకు వేస్తుంటే మా గ్రామానికి సంబంధించినవి అయిదు పశువులు చచ్చిపోయాయి. ఇది వ్యవసాయ శాఖవారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం. మనం బ్రహ్మాండంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆహార ధాన్యాల అధికోత్పత్తికి కృషి చేస్తున్నాం అంటున్నారు. కాని అందుకు తగ్గట్టుగా వ్యవసాయ శాఖ పని చేయడములేదు. కాబట్టి తమ చేతకానితనాన్నయినా వ్యవసాయ శాఖవారు అంగీకరించాలి. చేతనయితే స్పష్టంగా చెప్పాలి. అంతేతప్ప చేతకాని ప్రక్రియలన్నీ చేసి అటు రైతులకు అపారమైన నష్టాన్ని కలిగించడం ఇటు పశువులకు విశేషమైన నష్టాన్ని కలిగించడం, ఈ చిక్కులన్నీ ఎందుకు వస్తున్నాయి? ఈ చిక్కులను పరిష్కరించడానికి ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని గూర్చి ఏమి అనుకుంటారో దాన్ని గూర్చి వేరుగా చెప్పనవసరంలేదు. Fisheries విషయం చాలా చిత్రమైనదిగా ఉంది.

Fisheries మీద ఎవరికి సంపూర్ణమయిన యాజమాన్యంవుందో మాకు అర్థం కావడంలేదు. ఎవరైనా చేపల సహకార సంఘాలు పెట్టుకోవచ్చునన్నారు. లేక బట్టలు ఉతుక్కునే చాకలివారు కూడా ఆ చెరువులో చేపలు పట్టుకోవడానికి దరఖాస్తులు పెట్టుకోవచ్చు నన్నారు. దానికి కావలసిన G.O. లున్నాయి. సహకార శాఖను యాచిస్తే వారు చివరికి అతికష్టంమీద సంఘాలను పెడుతున్నారు. పంచాయితీ బోర్డు రిజల్యూషను కావాలంటే పార్టీలు వస్తాయి. ఈ రజకులు అధికారంలో ఉన్నవారికి వోటు చేశారా లేదా? లేక అక్కడున్న పల్లెకార్లు అధికారం లోవున్న ప్రెసిడెంటుకు వోట్లు ఇచ్చారా లేదా అన్నదృష్టితో వారి దరఖాస్తులను పరిశీలించడం సంభవిస్తున్నది. వారు కూడా ప్రజలే. వారు ఏపార్టీకి వోటిచ్చినప్పటికి వారి జీవన పరిస్థితులు

చక్కచేయడం అన్నది మన ప్రభుత్వం యొక్క ధర్మం, పంచాయితీల ధర్మం. ఉపేక్షాభావం చాలా కానవడివుంది. తరువాత రెవిన్యూ శాఖవారు వాళ్ళకు lease ఇస్తున్నారు. ఖజానాలో డబ్బు కట్టుమంటారు. Lease తెచ్చుకున్న తరువాత Fisheries Department ఇనస్పెక్టరు బెజవాడనుండి ఒక సర్క్యులరు పంపిస్తాడు. "మీరు ఇందులో చేపలు పట్టడానికి వీలులేదు. జిల్లా కలెక్టరుగారు మీకు lease ఇచ్చినప్పటికీ కూడా మీరు చేపలు పట్టడానికి వీలులేదు. మేమంతా చాలా పరిశోధనలు చేస్తున్నాం" అని ఇనస్పెక్టరు తాఖీదు పంపిస్తుంటారు. మల్లావారు అమాయకులు కాబట్టి ఒకవేళ ఏవయినా చేపలు పట్టడానికి వెళ్లితే వాళ్లను పట్టి నిర్బంధం చేసేటటువంటి వ్యవహారం కూడావుంది. చీరాల బాపట్ల ప్రాంతాలలో ఫిషరీస్ శాఖవారు చేస్తున్నటువంటి వ్యవహారం చాలా ఘోరంగావుంది; చాలా అక్రమంగావుంది; చాలా అన్యాయంగా ఉంది అని చాలా స్పష్టంగా చెబుతున్నాను. దీనిని గూర్చి కలెక్టరుగారికి నేను స్వయంగా నివేదించాను. అందులో వారు ఆ G.O. ఏమిటో దానిని కూడా నేను పరిశీలించవలసివుంది, నేను అప్పుడే ఏమీ చెప్పడానికి వీలులేదు" అన్నారు. వారు ఏదో G.O. mention చేశారు. ఈ తికమక పరిస్థితి ప్రభుత్వానికి పోనంతకాలం, "మేము ఏదో అడుగున పడిపోయిన వాళ్లను అభివృద్ధి చేస్తున్నాం, G.O. లు pass చేస్తున్నాం" అని ఇక్కడ Secretariat level లో కూర్చుని చెప్పడం, అక్కడ department మధ్యగాని, అధికారుల మధ్యగాని సరైనటువంటి సమన్వయం లేకపోవడం ఆ సమన్వయం లేకపోవడంవల్ల ప్రజలకు ఇబ్బంది కలుగడం, దీనిని పరిశీలించి సవరించకుండా వార్ల పేరుతో ఎన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా బహుశః వీరి జీవన పరిస్థితులు చక్కచేయడం సాధ్యంకాదేమో అన్న విషయాన్ని మాత్రం నేను మనవి చేస్తున్నాను.

ఇలాంటి చిక్కులు ఎందుకు వస్తున్నాయి? వీటిని గురించి చెప్పేటప్పుడు కనీసం ఎంత మంది మంత్రులు యిక్కడ హాజరై వున్నారు? ఈ సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ జరుగుతున్నప్పుడు ఆర్థికమంత్రితోపాటు మిగతా మంత్రులంతా కూర్చుని వారివారి శాఖలకు సంబంధించిన వ్యవహారాలను గూర్చి సభ్యులు యేమి చెబుతున్నారో అవి ఆలోచించ తగిన విషయాలవునా కాదా—వీటిని పరిశీలించడానికి అవకాశం వుందా లేదా అనే యోచన చేయడానికి కూడా మంత్రులకు అవకాశం లేనటువంటి పరిస్థితులలో మనము ఈవ్వాళ శాసన సభలను నిర్వహించుకుంటున్నామంటే యిది చాలా విచారమైన విషయమని నేను మనవి చేస్తున్నాను. ఇదంతా ఆర్థికమంత్రిగారు మోసుకొనిపోయి బహుశః మిగతా శాఖల మంత్రులందరికీ చెప్పడం యిదంతా వారు ఎప్పుడూ పరిశీలన చేయడం సంభవించేటటువంటి విషయంకాదు. అందువల్ల దయ యుంచి సభ్యులు వారి అభిప్రాయాలను చెప్పినప్పుడు ఇది చేయడానికి సాధ్యమవుతుంది, ఇది చేయడానికి సాధ్యంకాదు, మాకున్న చిక్కులివి, యీ చిక్కులను అధిగమించడానికి యివ్వాళ వున్నటువంటి "యంత్రాంగంతో మా శక్తి అంతేన నేదీ స్పష్టంగా చెప్పిన యెడల "మా ప్రభుత్వం యిదీ చేయలేదు. మేము చేయగలిగింది యింతవరకే" అని మేము ప్రజలకు చెబుతాము. ఏదో క్షేమం లేనిపోని ఆశలన్నీ పెట్టాము. "గాంధీగారు ఏదో చెప్పారు. స్వర్గరాజ్యం సృష్టించాలి; రామరాజ్యం సృష్టించాలి" అన్నారు. "దేశంలో వున్న నలభై కోట్ల జనం మధ్య యేమీ ఆరాటము లేకుండా పోరాటము లేకుండా స్వార్థం లేకుండా ప్రశాంతంగా పరస్పర సహకారంతో బ్రతకడానికి అవకాశాలు కల్పిస్తాం" అని చెప్పారు.

"ఇదేనా మనం నేను కల్పిస్తున్నటువంటి అవకాశం ?" అనే ఎదురు ప్రశ్న శాసనసభ్యులకు వేస్తున్నప్పుడు వారు చాలా బాధ పడవలసి వస్తున్నది. వారు మామూలుగా తలవంచుకొని తిరిగి రావలసినటువంటి పరిస్థితులు వస్తున్నాయి. అందువల్ల మంత్రులు యీ విషయం గ్రహించాలి. అయితే మంత్రులు అనుకోవచ్చు, "మేము వెళ్లినప్పుడు దండలు వేస్తున్నారు. పెద్ద పెద్ద పందిళ్లు నిర్మాణం చేస్తున్నారు; ఒకటికి నాలుగు మైకులు చాలా ఏర్పాటు చేస్తున్నారు; మేము ఉపన్యాసం చేస్తున్నాం; పత్రికలలో పెద్ద అక్షరాలలో పడుతున్నాయి; మేము తిరిగి వస్తున్నాం" అని అనుకుంటే ప్రయోజనం లేదు. "వాస్తవికంగా ప్రజల దృక్పథం యేవిధంగా వున్నది?" అని వారు అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయకపోతే 1962, 1952 కావచ్చు, అందులో సందేహం లేదు. 1962 1952 కాక తప్పదని నిస్సందేహంగా చెపవచ్చు కాంగ్రెసు సంస్థ అయినా అధికారం వున్న కాంగ్రెసు మంత్రి వర్గం అయినా పరిస్థితులు యీ విధంగా కనిపిస్తున్నాయి. కాబట్టి కొంచెం వెనుకకు తిరిగి ఆలోచించవలసినటువంటి అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. Khadi & Village Industries Board యొక్క విషయములో బ్రహ్మాండమైన కార్యక్రమం వుంది. హైదరాబాదుకు ఒక Khadi and Village Industries Board వుంది. "అయ్యా, ఆంధ్రప్రాంతానికి సంబంధించినంత వరకు Khadi and Village Industries Board లేదు కాబట్టి అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు వారిచ్చే గ్రాంటులను సద్వినియోగం చేసుకొని కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అవకాశం లేకుండా వున్నదని, అందువల్ల మీరు హైదరాబాదు Khadi and Village Industries Board యొక్క area of operation ను మొత్తం ఆంధ్ర ప్రదేశ్ కు వర్తింప చేసి మొత్తం అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమ బోర్డు యిచ్చేటటువంటి గ్రాంటులను సద్వినియోగం చేసుకొనడానికి అవకాశం యివ్వవలసినది అని అడుగుతూంటే—యివ్వాళ్ల మనం నవంబరు మొదటి తేదీన వార్షికోత్సవాలను బ్రహ్మాండంగా జరుపుకోబోతున్నాము—ఎందుకు సంవత్సరకాలం పట్టవలసి వచ్చిందని నేను అడుగుతున్నాను. ఇది Industries Department యొక్క లోపమా ? లేక Law Department యొక్క లోపమా ? ఎవరిది లోపమని నేను అడుగుతున్నాను. ఈ లోపాలను ఇక్కడ మంత్రులుగాని యెప్పుడయినా పరిశీలన చేశారా ? Area of operation పెంచడం కోసమని ఎందుకు యింత ఆలస్యం జరుపవలసి వచ్చింది? ఇదేమీ పెద్ద బ్రహ్మాండమైనది కాదు ఒక సిద్ధాంతాన్ని అంగీకరించాము. దానిని అమలు పరుచటానికి ఎందుకింత జాప్యము ?

డాక్టరు బి. గోపాలరెడ్డి :—ఖాదీ బోర్డు అనేది భారత ప్రభుత్వం వారిది; ఖాదీ బోర్డు వారిది, కాని యీ ప్రభుత్వానికి సంబంధించినటువంటిది కాదు.

శ్రీ ప్రగడ కోటయ్య :—అఖిల భారత ఖాదీ గ్రామ ప్రరిశ్రమల బోర్డు యొక్క కార్యకలాపాలను సమన్వయ పరచడానికి వివిధ రాష్ట్రాలలో చట్ట సమ్మతమైనటువంటి ఖాదీ బోర్డు నిర్మాణం చేయనలసినదని ఇండియా ప్రభుత్వం చెప్పింది. కాని పూర్వపు ఆంధ్ర ప్రభుత్వం ఆపని చేయలేదు. కాని మన హైదరాబాదు ప్రభుత్వం చేసినప్పుడు ఒక చట్టాన్ని మంజూరు చేసినది. ఆ చట్టానికి లోబడి హైదరాబాదు ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు పనిచేస్తున్నది. ఆ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు యొక్క కార్య కలాపాలను మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి

విస్తృత చేయడం కోసమని దాని area of operation ను extend చేయాలి. అందుకు అవసరమైనటువంటి amendments పెట్టి యీ చట్టాన్ని pass చేసి పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలో యీ చేతి వృత్తులు గ్రామ పరిశ్రమలకు సంబంధించిన కార్యకలాపం అంతా కూడా మద్రాసు ఖాదీ బోర్డు యాజమాన్యాన జరిగేటట్టు గనుక చేస్తే యింకా అభివృద్ధికరమైనటువంటి పనులు జరపడానికి అవకాశం వుండేది. ప్రస్తుతం పైన కార్యక్రమం కాదు. ఇది ఒక రోజులో, లేక 10 రోజులలో, 15 రోజులలో చేయదగిన పని, ఎందుకు సంవత్సరం కాలం పట్టిందని అడుగుతున్నాను. దీనికి ఎన్నో సార్లు ఉత్తరాలు వ్రాయడం, ఎన్నోసార్లు సవినయంగా చెప్పుకోవడం, ఎన్నో విజ్ఞప్తులు పంపించుకోవడం జరిగింది. "ఇది Finance Department యొక్క లోపమా, Industries Department యొక్క లోపమా? లేక Director of Industries దీనికి బాధ్యులా? ఎవరు దీనికి బాధ్యులు"? అన్న విషయం ఎప్పుడయినా ఆలోచిస్తున్నారా? అని అడుగుతున్నాను. అంతేకాదు. ఇవ్వాళ్ల డబ్బు కావాలని అంటున్నారు, డబ్బు కావాలనడం కాదు అసలు డబ్బు ఎక్కడ దుర్వినియోగం అవుతోందో ఆలోచిస్తారా? ఇవ్వాళ డెల్టా areas కు సంబంధించినంత వరకు ఏ జూన్ మొదటి తేదీనో యిక నీళ్లు వదల బోతున్నారనే రోజుకు అక్కడ కాలువల మరమ్మత్తు చేయడానికి ప్రారంభం చేస్తారు, ఎంత త్రవ్వుతారో మాకు అర్థంకాదు, మొత్తం మీద పలుగు, పార మాత్రం కాలువలో వేసినట్టుగావుంటుంది. మరు నాటికి నీళ్లు వస్తాయి. ఆరోజున ఆ department అంతా ఒక గజం త్రవ్వితే పది గజాలు త్రవ్వినట్టు కట్టలు పోసినట్టు వ్రాసుకొని బిల్లులు చెల్లిస్తే డబ్బంతా ఆ విధంగా దుబారా అయిపోతుంటే దీనిని check చేయడానికి యీ దుబారాను నిలపడానికి ప్రభుత్వం యేమి చర్యలు తీసుకుంటున్నారు? ఇలాంటివి అనేకసార్లు శాసన సభలో ఫిర్యాదులు చేశాము. ఈ ఫిర్యాదులు ఎప్పుడయినా ప్రభుత్వం పరిశీలన చేయడానికి ప్రయత్నం చేసెనదా? "ఏదో శాసన సభ్యులు చెబుతున్నారు, అది పట్టించుకోకుండా మన కార్యకలాపాలను మనం నిర్వహించుకుంటున్నాం" అనేదేనా ప్రభుత్వం యొక్క ధోరణి? అని అడుగుతున్నాను. Public works కు సంబంధించిన ఒక ఉదాహరణ చెప్పాను.

ఆహార ధాన్యాల ధరల విషయం చెబితే మంత్రి వర్గానికి చాలా కష్టంగా వుంటుంది. కాని నేను ఆహార ధాన్యాల ధరలు పెరగడం వల్ల ఎంతో మంది గ్రామాలలో బాధ పడుతున్నారు. ఎంతో మంది దినపస్తులుంటున్నారు. ఈ విషయంలో అవతల కేరళ ప్రభుత్వం, మదరాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి subsidy తెచ్చుకొని చౌక ధాన్యాల డిపోలను నిర్వహిస్తున్నప్పుడు ఆంధ్ర ప్రభుత్వం ఆ పనిచేయడానికి గల అడ్డంకి యేమిటనే విషయం నాకు బోధ పడడం లేదు, అయితే వారు దీనిని surplus state అంటున్నారు. "ఇది, surplus state కాబట్టి మేము యేమీ subsidy ఇవ్వడానికి అవకాశం లేదు" అని ఇండియా ప్రభుత్వం చెప్పి వుండవచ్చు. "కాని యిది ఎంతవరకు Surplus State" అని నేను అడుగుతున్నాను. మనకు మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో 193 తాలూకాలున్నాయి. ఆ 193 తాలూకాలలో 17 తాలూకాలు మాత్రమే డెల్టా తాలూకాలు, మిగతా తాలూకాలన్నీ dry తాలూకాలే. 17 తాలూకాలు surplus అయివుండవచ్చు. కాని మిగతా 176 తాలూకాలు deficit

తాలూకాలు కూడా ఎంతో బాధపడుతున్నారు. ఎంతగానో ధరలు పెరిగి వున్నాయి ? అంతేకాకుండా గ్రామాలలో నిరుద్యోగ సమస్య క్రమ క్రమంగా రోజు రోజుకు పెరిగి పోయి పెద్ద సంఖ్యలో పెరిగి ఫలితంగా సరైనటువంటి ఆదాయము గాని జీతాలు గాని లేని ఫలితంగా గ్రామాలలో వున్నటువంటి చేతి వృత్తులవారుగాని లేక యితర పారిశ్రామిక జనులు గాని నేడు ఎంతో యిబ్బంది పడుతుంటే దీనిని కూడా ప్రక్కకు నెట్టివేస్తున్నది మంత్రివర్గం. ఇది సరైనటు వంటి విధానం మాత్రం కాదని నేను మనవి చేస్తున్నాను. మీరు ఇండియా ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టండి. లేదా మరొక మార్గాన్ని అనుసరించండి. మొత్తంమీద చాలా బీదరికంతో వీరు బాధలు అనుభవిస్తున్నందుకైనా వీరు యీ చౌక ధాన్యాన్ని అందించడానికి అవకాశం యివ్వాలి. ఇది చెబితే ఆహార ధాన్యాల ధరలు తగ్గించ వలసినదని ప్రగడ కోటయ్య చెబుతున్నాడని శాసన సభలో గాని బయట గాని చెప్పడానికి తయారు కావచ్చు. ఆహార ధాన్యాల ధరలు రైతులకు ఎంతవరకు గిట్టు బాటుగావుంటాయో అంత వరకు యివ్వండి; లేదా యింకా పది రూపాయలు అదనంగా యివ్వవలసిన అవసరం వుందని ప్రభుత్వం భావిస్తే దానికి నాఅభ్యంతరంలేదు. ఎందుకంటే, ఆహార ధాన్యాలు అదనంగా పొందాలన్నప్పుడు రైతు నిజముగాకష్టపడి సేద్యము చేస్తున్నప్పుడు, ఎండనకుండా వాననకుండా అన్నిటికి తెగించి ధాన్యాన్ని పండిస్తున్నప్పుడు గిట్టుబాటైన ధరయివ్వడం న్యాయం, ఇవ్వాళఎద్దు చస్తే మళ్లా ఎద్దును కొనుక్కొని, నాగలి విరిగితే మళ్లానాగలి తెచ్చుకొని వేసిన ఎరువులు వర్షాల వల్ల కొట్టుకొని పోతే మళ్లా ఎరువులు కొనుక్కొని వేస్తూ రైతులు కష్టపడుతున్నమాట వాస్తవమే, దీనిని కాదని చెప్పడానికి వీలు లేదు. రైతులకు గిట్టు బాటయ్యేధరయివ్వండి. కాని నేడు మిగతావారి జీవన పరిస్థితులు పెరిగి నప్పుడు, మిగతావారు దానివల్ల బాధ పడుతున్నప్పుడు వారిబాధను కొంత వరకు తగ్గించడానికి ప్రభుత్వం **concrete** గా యేమి చేసినదని నేను అడుగుతున్నాను. సంవత్సరముగా యీ సమస్య ప్రభుత్వం ముందున్నప్పుడు చేసినదేమిటి ? ప్రభుత్వం ఇందులో ఒక అంగుళం ముందుకు వెళ్లినదా ? లేకపోతే చెప్పడం వరకే జరుగుతుందా అని అడుగుతున్నాను. ఈ సమస్యను కూడా ప్రభుత్వం పరిశీలన చేసి ఏదయినా సహాయం చేయవలసివుంది. ముఖ్యంగా చేనేత పరిశ్రమ వ్యవహారం వుంది. దానిలో చాలక్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్ర మొత్తంమీద 5 లక్షల చేమగ్గాలుంటే అందులో బహుశః ఒకలక్ష మగ్గాలు కూడ నేడు పనిచేయడం లేదని చెబితే అతిశయోక్తికాదు. కావాలంటే **Co-operative Department** యాజమాన్యానగాని **Director of Industries** యాజమాన్యానగాని **statistics** తీయించండి గతమూడు మాసాలుగాచేసినటువంటి బట్టలన్నీ అమ్మకం కానందువల్ల చేనేత సహాకార సంఘాలకు కావలసి పెట్టుబడి లేకుండాపోయింది ఎప్పుడో ఏప్రిలు మొదటి తేదీని ఇండియా ప్రభుత్వంవారు చెప్పారు, "మేము **loan** యివ్వబోవడం లేదు. మీరు **Reserve Bank** నుంచి అప్పు తెచ్చుకో వలసినది" అని, మనం యిప్పుడెక్కడున్నాము ? అక్టోబరు చివరలో నున్నాం ఏడూ మాసాలు గడిచిపోయింది. ఏడు మాసముల అనంతరం **Reserve Bank of India** నేడు రాష్ట్రంలోవున్నటువంటి చేనేత సహాకార సంఘాలకు గాని కేంద్ర చేనేత సహాకార సంఘాలకు గాని ఒక కానీ అప్పు యిచ్చిందా ? అప్పు యివ్వక పోవడానికి గల కారణం యేమిటి ? రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగు తున్నాను. **Co-operative Department** యేమి చేస్తున్నదని అడుగుతున్నాను. మేము చెప్పడం లేదంటారు. ప్రభుత్వానికి రోజూ చెప్పుకుంటున్నాం. రోజూ అర్జీలు పంపించు కుంటున్నాం. **Reserve Bank** నుంచి **loans**

కావాలంటున్నారు. Reserve Bank నుంచి మాకు ఇవ్వ తెప్పించి ఇవ్వవలసినదని చెబితే [illegible] అప్పు ఇప్పించడంలేదు. ఉన్న కొద్దిపెట్టుబడులతో [illegible] చేనేత పనివారి [illegible] 45 లక్షల రూపాయలు [illegible] ఇటువంటి పరిస్థితులు నేడు హైదరాబాదు సంఘంలో కూడా వున్నాయి. మొత్తంమీద ఇవి ఎందుకు వచ్చింది? అవతల ఇండియా ప్రభుత్వం కొన్ని పొరపాట్లు చేస్తున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి భారీ వస్త్రోత్పత్తిని కుటీర పరిశ్రమల వస్త్రోత్పత్తిని విభాగం చేస్తాం అని చెప్పారు. విభాగం చేస్తాం అని చెప్పి 1952 వ సంవత్సరం [illegible] 21వ తేదీన మిల్లులు యీ మేరకు మించి ధోవతులు ఉత్పత్తిచేయడానికివీలు లేదని executive orders చేశారు. ఆ executiveorders మొన్న మొన్ననే పార్లమెంటులో రద్దు చేసి మిల్లులు మళ్లీ స్వేచ్ఛగా సారంగా మిల్లు ధోవతులు ఉత్పత్తి చేయడానికి అనుమతి యిచ్చారు. అనుమతి యివ్వడం వల్ల నేడు మిల్లు ధోవతులలో పోటీ పెరిగి పోయింది.

అంతేకాకుండా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పేరిట విదేశాలకు ఎగుమతిచేసే నిమిత్తం మిల్లులు 35 కోట్ల గజాల బట్టను అదనంగా తయారు చేసుకోవచ్చునని చెప్పారు. తయారు చేసిన తరువాత ఎగుమతి కావడంలేదు. ఈ దేశంలో అమ్ముకోవాలంటే 'గజానికి ఒక కాని ఇచ్చి అమ్ముకోవాలి' అని పార్లమెంటులో ఒక శాసనం చేశారు. ఈ విధంగా విదేశాలకు పంపటానికి తయారుచేసిన 35 కోట్ల గజాల బట్టను మన మార్కెట్టులో పెట్టడం వల్ల రాష్ట్రం మొత్తంమీద 4 లక్షల చేమగ్గాలకుపైగా, అంటే 20 లక్షల చేనేత పారిశ్రామికులకు పనిలేక బాధపడుతున్నారు. కాని ఈ పరిస్థితిని చక్కపర్చటానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసికోవటంలేదు. ఈ క్లిష్ట పరిస్థితులను తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించవలసిన అవసరంవుంది. ఈ చేనేతవారి సమస్యలను త్వరగా పరిష్కరించటానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం వారిని నిర్లక్ష్యంచేస్తే వారికిచ్చిన వాగ్దానాలు అమలు పరచేవారెవరు? పన్నులు వేయాలంటే ఒక్కరోజు చర్చ చాలటములేదు. పదిరోజులు చర్చిస్తున్నారు. కాని ఆ పన్నులవల్ల వచ్చేడబ్బును ఖర్చు చేయాలంటే ఒక గంట కూడా చర్చిస్తున్నారా? అని అడుగుతున్నాను. పన్నులు వేయాలనే బిల్లుకు ఎన్ని గంటలకాలం పెట్టిస్తున్నారో ఆ పన్నులవలన వచ్చే ఆదాయాన్ని ఖర్చుపెట్టాలని చర్చించటానికి అన్ని గంటలకాలం పెట్టించటంలేదు, ఎందుకని అడిగితే 'ఇదంతా మా examination' అంటారు. ఎగ్జిక్యూటివ్ వర్క్ అయినప్పటికీ శాసన సభ్యుల యొక్క సలహాలను తీసుకొని సక్రమమైన కార్యక్రమమును రూపొందించి ప్రజలకు సహాయం చేయటానికి ప్రభుత్వం ముందుకు రావాలని తెలియజేస్తూ, ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, బడ్జెటు present చేసిన మూడు నెలల అనంతరం మనం ఇప్పుడు సమావేశము అయినాము. ఇప్పుడు సప్లిమెంటరీ బడ్జెటును discuss చేయాలి. గవర్నరుగారి స్పీచ్ వున్నట్లయితే రాష్ట్రములోవున్న పరిస్థితి కొంత పరిశీలించటానికి వీలు వుండేది". గవర్నరుగారి స్పీచ్‌మీద ఇతర విషయాలు మాట్లాడితే బాగా వుంటుందికాని మరి ఇప్పుడు ఎందుకుమాట్లాడతారు?" అని గోపాలరెడ్డిగారు అనవచ్చు.

న్యాయంగావనాస్తే మాకు ఆ అవకాశంలేదు. కాని అన్యాయాన్ని అతిక్రమించటానికి కొంచెం భయంగావుంది.

ప్రస్తుతం దేశంలోవున్న పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నవి. ఆర్థిక విధానము సరిగా లేనందువల్ల దేశంలోని ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఒకప్పుడు అధిక వర్షాలవల్ల, ఒకసారి వర్షాలు లేకపోవటంవల్ల పంటలు దెబ్బతిన్నవి. ప్రథమ పైరు కొద్దిగా పండినందువల్ల సంతోషించి ధరలు తగ్గుతాయని ప్రజలు అనుకొన్నారు. నిజముగా ధరలు తగ్గినట్లే కనిపించాయి. ఒకటి రెండు రోజులకంటె ఎక్కువ తగ్గలేదు. వర్షాలు ఆగగానే ఎండకాలంలోని ధరలకంటె కూడా ఎక్కువగా పెరిగిపోయాయి. **Food Enquiry Committee** వచ్చినప్పుడు వారికి ఈ ప్రభుత్వం ఇచ్చిన వివరాలు చూస్తే, ప్రభుత్వానికి ఒక అభిప్రాయంలేదని శ్రీ అశోక మెహతా చెప్పారు. ఒకరు ఒకమాటచెబితే ఇంకొకరు ఇంకోమాట చెప్పారు. ఏది ప్రభుత్వం **represent** చేస్తోందో, ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఏమిటో తేలలేదు. ధరలు పెరిగి పోతున్నందువల్ల ప్రజలు మాడిపోతున్నారనేమాట నిజం. ధనిక రైతుల బలముతో, ప్రభుత్వం ధరలు పెంచాలని కోరుతున్నమాట నిజం. ప్రజల క్షేమం మరచిపోయి ప్రభుత్వం ఆలోచిస్తున్న మాట నిజం. ఈ రోజువున్న పరిస్థితిని గురించి శ్రీ జైన్ మాట్లాడితే వీరికి కష్టంగా ఉండవచ్చు గాని ప్రభుత్వం ఈ ధరల విషయం తీవ్రంగా ఆలోచించవలసిన అవసరంవుంది. గుంటూరు జిల్లాలో ఒక ప్రాంతంవారు మాకు ఒక **Fair price shop** పెట్టమని అడిగారు మీది **surplus** జిల్లా. కాబట్టి ఇక్కడ పెట్టటానికి వీలులేదని" వారు సమాధానం ఇచ్చారు. జిల్లా **surplus** అయితే తాలూకా **surplus** కాదు. కిందటి సంవత్సరము పంట చాలా తక్కువ పండింది. ఈ సంవత్సరం అసలు పండలేదు. కాబట్టి ధరలు పెరగకుండా ప్రభుత్వం చూడాలి.

ఈ నాడు **unemployment** చాలా తీవ్రంగా ఉందని ప్రభుత్వం గుర్తు ఉంచుకోవాలి. దాని నివారణోపాయం ప్రభుత్వం ఆలోచించటంలేదు. ఉద్యోగముల కొరకు దరఖాస్తులు పెట్టుకోమని **Public Service Commission** ప్రకటించింది. అది చూచి దాదాపు 50, 60 వేల మంది యువకులు 10–0–0 కట్టి దరఖాస్తు ఫారములు పంపుకొన్నారు. ఇప్పుడు ఎకానమి కమిటీవారు 'మేము చెప్పేవరకు మీరు ఎవరిని రిక్రూట్ చేయటానికి వీలులేదు. అంతవరకు మానేయండి' అని **Public Service Commission** లో చెప్పినట్లు విన్నాను. ఇది చాలా అన్యాయమైన విషయము కష్టపడి ఎట్లాగో డబ్బుకట్టిన వారిని గౌరవించక అలా అట్టిపెట్టటం మంచిదికాదు. అనవసరమైన ప్రకటనలు చేయకుండా ఖచ్చితమైన ఒక సిద్ధాంతమును ప్రభుత్వం రూపొందించుకోవాలి. ఉద్యోగాలు ఇస్తాము, రమ్మని' పిలిచి మరల ఇప్పుడు మానుకోమని చెప్పటం అన్యాయం. ఇది అబద్ధమని చెబితే చాలా సంతోషిస్తాను.

[Srimathi Lakshmikanthamma in the Chair]

ఈ మంత్రివర్గపు హయాంలోను, వారితో వారికిగల లుకలుకలతోను ప్రజావికం నశిస్తున్నారు.' అది మా విషయం మీకెందుకు అని వారు అనవచ్చు. అదే గృహచ్ఛిద్రము

ఒక్క గ్రామంతోపోతే బాధలేదు. కాని జిల్లాకు, గ్రామాంకు కూడా ఆవరిస్తుందేమోనని భయం వేస్తున్నది. day to day administration లో 'మనవాడై వస్తేనే ఈ పనిచేయి. మనవాడు రాకపోతేవద్దు' అని ప్రతి జిల్లాకు, ప్రతి తాలూకాకు తమ మనిషిని approve చేసి, అతనికి complete instructions ఇచ్చారు. అటువంటివిప్పుంటే ప్రభుత్వం సక్రమంగా నడవదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—అలాంటి instructions ఇచ్చినట్లు వారికి తెలిసిన విషయాలు ఉన్నాయా? లేక కల్పనా శక్తా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కల్పనకాదు written మాత్రంలేదు. ఒక ఆఫీసరు వద్దకువెళ్ళితే "మీ జిల్లాలో ఏ పని జరగాలన్నా 'ఫలానా' వారి ద్వారా కావాలి, కనుక నన్ను క్షమించండి. I am helpless" అని చెప్పారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—ఎవరు ఆ officer ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ ఆఫీసరు పేరు నేను చెప్పదలచుకోలేదు మీరు ఆంధ్రా స్టేటులో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఉద్యోగస్తుడు తనకు ఉద్యోగం పోయిందని మీవద్దకు వచ్చాడు.

శ్రీ డి. సంజీవయ్య :—'వారు' అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండలేదే?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు అవుతారనే నా ఆశ మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక స్త్రీ ముఖ్యమంత్రిణి అయితే బాగుంటుందనే ఆశతో చెబుతున్నాను.

(నవ్వు)

ఆంధ్రా స్టేటులో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'మీరు individual cases తీసుకువస్తే వారి బ్రతుకుసంగతి మేము చూస్తాము' అని అన్నారు అందువల్ల వారికి మేము protection ఇవ్వవలసిన అవసరముండుంది మాకు protection ఉంది. కాని వారికి protection లేదు. అతనిని ఉద్యోగమునుండి తీసివేయవచ్చు. ఉద్యోగులపై ప్రభుత్వం బండ్లకొలది సానుభూతి చూపిస్తుంటే నేను తాకిలకొలది సానుభూతిని చూపిస్తున్నాను అతని పేరు మాత్రం చెప్పటానికి వీలులేదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—అయితే మేము దాని గురించి దర్యాప్తు చేయటానికి వీలులేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ పరిస్థితులలోనే ఈ ప్రభుత్వము నడుస్తోంది written constitution and unwritten constitution లలో ప్రభుత్వము నడపాలి. అదీ గమనిస్తే మన ప్రభుత్వం Written Lawగా నడుస్తోంది. Written Law క్రింద వ్యవహారము జరపాలని చెబుతూ Unwritten Law క్రింద ఈ ప్రభుత్వ వ్యవహారములు నడుపుతున్నదని చెప్పక తప్పటములేదు.

ఇక లేబర్ పాలసీ తీసుకుందాము. Workers "మాకు ఉద్యోగాలు పోతున్నాయి, మీరు నీళ్లేరు తీసుకోలేకున్నారు, మమ్ములను ఉద్యోగాలలో వుంచండి" అని [illegible]

టున్నారు. [illegible] వారేలాగా మాటా మాట్లాడకోండి" ప్రై తాకీలను తీసుకువచ్చి 'ఈ లారీ ఎక్కు, లేకపోతే తన్నుతాను' అని బెదరించి ఒక్కొక్కరిని లారీ ఎక్కించి వారి జీతాలకు సంతకాలు చేయించుకొంటున్నారు. ఈ విధంగా విజయనగరంలోనూ, విశాఖ పట్నంలోనూ, డింపారు. మీ తిప్పలు మీరు పడండని వారిని వదలేస్తున్నారు. ఇదే ప్రభుత్వ విధానమా? అని అడుగుతున్నాను. Workers గతి ఏమిటి? మనది Democratic Welfare State అయినట్లయితే ఏ worker అయినా ఉద్యోగం పోతున్నదని చెప్పుకున్నప్పుడు ఆ సమస్య ప్రబల మవుతుందనే భయంతో వారిపై దెబ్బకొట్టే దృష్టితో పోలీసు బలంతో వెళ్ళగొట్టుతున్నది. ఇది ప్రభుత్వం చేసే దురన్యాయం.

నాగార్జున సాగర్ ప్రాజెక్టులోని కంట్రాక్టరులకు ఇంతవరకూ డబ్బు ఇవ్వలేదు. ఇంకొంచకాయిలు వున్నాయి. ఆ కంట్రాక్టరులు కూలీలకు డబ్బు యివ్వలేదు. కూలీలు పని మానేస్తున్నారు. పని ఆగిపోతున్నది. ఈ విషయం ఆలోచించే వారెవరైనా ఉన్నారా? ఈ మధ్య ఒక రోజున నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 15 వేల మంది కార్మికులు strike చేశారు. మళ్ళీ ఎట్లాగో లట్టుకొని నిలబడ్డారు. మా అందరికీ యింత పెద్ద national project అయిన దాంట్లో పని ఆగి పోతున్నదే అని తాపత్రయం ఎక్కువ అయింది. ఒకసారి అక్కడకు వెళ్ళి వాము. ఈ conciliations అన్నీ ఏమి చేస్తున్నారో తెలియదు. దీనిని బట్టి మన ప్రభుత్వం యొక్క లేబర్ పాలసీ చాలా అధ్వాన్నంగా ఉన్నది.

ఇక ఎడ్యుకేషనల్ పాలసీ విషయం ఆలోచిద్దాము. దీని విషయమై ఈవేళ మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ తప్పు అంతా విద్యార్థులదే అన్నారు. తప్పంతా ప్రభుత్వానిది అనే సంగతి వారికి జ్ఞాపకంలేదు. ప్రధానంగా జిల్లాబోర్డు స్కూళ్ళలోనే యిట్లా జరుగుతున్నదని వారు గుర్తించారు. జిల్లాబోర్డు స్కూళ్ళలో పుస్తకాలు ఏవో, ఎప్పుడు decide చేస్తారో ఎవ్వరికీ తెలియదు. S.S.L.C. Books ప్రభుత్వమే అచ్చు వేయిస్తుంది. మాకు ఏమీ సంబంధం లేదంటారు. ఇప్పుడు అక్టోబరు నెల గడచి పోతున్నది. ఇప్పటికింకా పుస్తకాలు రాలేదంటే విద్యార్థులు పరీక్షలకు ఎట్లా వెళ్ళగలరు? Teachers ఎవరుంటారో తెలియదు building కట్టండి అని అడుగు తున్నారు. Teacher లేదు అంటే యిది administration affair కాబట్టి మేము interfere కాలేము అంటారు. అందువల్ల teachers లేకపోవటమే perfect policy అని తేలుతోంది. Teachers కు transfer అయితే, వారు శెలవుపెట్టి పోతున్నారు. ఒక్క school కు 8 మంది teachers ఉండాలంటే ఇద్దరు మాత్రమే work చేస్తున్నారు. Attendance వేయక పోతే విద్యార్థులు నష్టపోతారని భయంతో ఆ యిద్దరూ పని చేస్తున్నారు. ఇది ఏక ఛత్రాధిపత్యపు పాలన (law) Special Officers ఉన్నారు, వారి క్రింద Personal Assistants ఉన్నారు. వీరిద్దరిలో ఎవరు Special Officer అనేది తెలియదు. జిల్లా కలెక్టరులకు పని చాలా భారంగా వున్నది. పని చేయలేకుండా వున్నారని ఈ Personal Assistants ను

వేశారు. వారు వారి యిష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. వారు **political policy** తో, తమ గ్రూపుకు తమ పార్టీకు చెందిన వారిని **Special Officers** గానో, వారి **P.A.** గానో మార్చేసి మాట వినేటట్లుగా చేస్తున్నారని చెబుతున్నారు. ఇది నా అనుభవంలో వున్న విషయం. జిల్లాబోర్డులు విద్యా విధానంలో చాలా దెబ్బ తింటున్నాయి **Elementary education** ఎలా జరుగుతున్నదో యిది విచారించేవారెవ్వరూ లేరు. **Basic education** గురించి ఏమి కావాలో చూచుటలేదు. ఈనాడు మన విద్యావిధానం చాలా దారుణమైన పరిస్థితిలో వున్నది. ఈ విధంగానే జరిగితే యిక ముందు అన్ని విషయాలలో ప్రభుత్వం ఎట్లానడవాలి? ఇప్పుడు **Supplementary Budget** ఇచ్చారు. ఇది అంగీకరించడానికి దాదాపు వీలైనదే కావచ్చు. ఇప్పుడు గవర్నరు గారికి ఎకౌంటులో తేడా వచ్చేనదట, అదే అసలు వచ్చిన శోభ. అవి **contingencies** లో వేయాలా వారి దగ్గర వున్న హవాల్దారుగారు వసూలు చేయవలెనా, **hospitality account** క్రింద చేయవలెనా అనేది ప్రత్యేకంగా ఒక బడ్జెట్ ఇప్పుడు **Economy Committee** ఏర్పడింది. అది ఏమి చేసినదో ఇంతవరకూ తెలడం లేదు. దానికి కొందరు కొన్ని సూచనలు పంపించారు, ఇంకా రిపోర్టు ఏమీ రాలేదు. అది ఒక భయంకర స్వరూపంతో తాండవిస్తున్నది. చాలామంది ఉద్యోగులను **retrench** చేస్తున్నారు. **State** లో ఉన్న ఉద్యోగులను రెండు భాగాలుగా చేశారు. (1) తెలంగాణాలోని ఉద్యోగులు(2) ఆంధ్రనుంచి వచ్చిన ఉద్యోగులు. వీరిని 2 : 1 నిష్పత్తిలో వేసుకొంటే కొంతవరకు బాగుండేది అది కాకుండా రెండు సెక్షనుల నుంచి **bulk** గా ఎక్కడ వున్నారో వారిని అడుగు నుంచి తీసివేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగులు చాలా భయపడుతున్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతోంది. కొత్త **students** వచ్చేందుకు వీలులేక పోతోంది. **Education** విషయంలో అభివృద్ధికరంగా లేదు. **Labour policy** అంతకంటే బాగా లేదు. **food policy** చూస్తే **minus food** కనిపిస్తోంది.

Land reforms వస్తున్నాయన్నారు. చాలా సంతోషించాము. మేమంతా నిజమే అనుకున్నాము. తీరాచూస్తే **Ordinance** వచ్చింది అది వచ్చేటప్పటికి ప్రతివాడు గాబరాపడి మా దగ్గరకు పరుగెత్తుకు వచ్చారు. తీరా చూస్తే ప్రమాదమేమీ లేదు. ఇప్పుడు కళా వెంకటరావుగారికి ఒక విషయం చెప్పవలసిన అవసరం ఉన్నది. కొన్ని కుటుంబాలు దీపారాధన చేసుకునే పరిస్థితి ఈనాడు వెంకటరావుగారు ఏర్పర చారు. వారు కళావెంకటరావుగారి పేరు చెప్పుకొని సుఖిస్తారు. కొంతమంది పినాసిగాట్లులు ఎన్నాళ్ళనుంచో తమ ఆస్తిని ఎవ్వరికీయకుండా, తాము చచ్చేవరకూ తలక్రింద పెట్టుకొన చూస్తూ ఆ ఆస్తి ఎట్లాగో పోతుంది కనుక "ఆలికిపోయే కేలాల పిండి కృష్ణార్పణం" అన్నట్లుగా కొడుకుల పేర, మనుమల పేర **register** చేయించి పెద్ద దాన ధర్మాలు చేసినట్లు సంతోషిస్తున్నారు. అటువంటి కుటుంబాలు మాత్రం శ్రీ కళా వెంకటరావుగారికి వెయ్యోత్తి నమస్కారం చేస్తాయనుకొంటున్నాను. ఎవరికి ఇవ్వాలంటే వారికి యిచ్చుకునే అవకాశం కలుగ జేశారు. రేపు లెక్కలలోకి వచ్చేటప్పటికి ఇంకేమీ వుండదు.

డెమోక్రసీ కోసము నేను విషయం చెబుతున్నాను. ప్రభుత్వం వారు చెప్పేదేదో ఖచ్చితంగా అమలు చేయండి. మెజారిటీని ఆమోదించడానికి ప్రయత్నించక ఈరోజున ఒక ఆర్డినెన్సు పాస్ చేశారు. ఇది భూమి లెక్కల కోసం మాత్రమే. ఇంతలోనే ఒకరు "ఇది central subject, State కు ఏమి సంబంధం లేదని" వ్యాఖ్యానం చేశారు. అది ఏమౌతుందో చెప్పలేము.

మిస్టర్ ఛైర్మన్ :—మాట్లాడే సభ్యులు చాలామంది వున్నారు. కాబట్టి రెండు నిమిషాలలో మీ ఉపన్యాసం ముగించండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Land Reforms ఎప్పుడు చేయబోతున్నారో ఖచ్చితంగా చెప్పండి. June వరకూ postpone చేసేటట్లయితే దిగులు పడాలి. జిల్లాబోర్డుల పరిపాలన అధ్వాన్నంగా వున్నది. వాటిని ఉంచాలో ఏమి చేయాలో, తీసివేయాలో (To be or not to be) ఏమీ తెలియడం లేదు. గెలిస్తే ఏమవుతామో, ఓడితే ఏమవుతామో అలాగే జిల్లాబోర్డులు ఉంటే ఏమౌతుందో లేక పోతే ఏమవుతుందో తెలియడం లేదు.

ఇంతలో శ్రీ బల్వంతరాయ్ మెహతాగారు దొరికారు hand-made గా బల్వంతరాయ్ మెహతాగారు స్వతంత్రంగా నిర్ణయించిందేమీ లేదు. జిల్లాబోర్డులను తీసి వేయాలని మద్రాసు ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. మనం మద్రాసులో వుండగా కుట్టికృష్ణన్ నాయర్ కమిటీ అడగగా Block Development Committee లయినా వేయండి, జిల్లాబోర్డులను ఎత్తేయండి అని Secretariat చెప్పింది. సర్వాధికారాలు వారికే కావాలని కోరారు. de-centralisation అనే పేరుతో ఈ కమిటీలకు సర్వాధికారాలు యిచ్చి Local Boards Inspector-General గారి చేతులో సర్వాధికారాలు పెట్టుతున్నారు. కాని సర్వాధికారాలు ఒక్కరికే యివ్వడం అవుతోంది. కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఒక organic constitution గా నిలబెట్టడం కాకుండా జిల్లా గ్రామ లెవెల్‌లో స్థానిక సంస్థలను ఏర్పాటు చేయాలి. గ్రామ స్థాయిలో పంచాయితీలు తీసుకు వస్తున్నందుకు సంతోషమే. జిల్లా లెవెల్‌లో డిస్ట్రిక్టుబోర్డు సర్వాధికారాలతో ఉండాలని ప్లానింగు కమిటీ టాక్సేషను కమిటీ చెప్పినా అలా చేయడానికి డబ్బులేదని మన ప్రభుత్వం చెబు తోంది. Centre కూ State కూ Part I, Part II, Part III, అని ఏవిధంగా concurrent lists యిచ్చారో అట్లాగే జిల్లా బోర్డుకు సంబంధించి ఖచ్చితంగా వారసులను నిర్ణయించేసి ఒక schedule ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆ విధంగా చేసే బదులు జిల్లా బోర్డులే తీసేస్తామంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద జరుగ నున్న పనులలో ప్రభుత్వమన్నా, శాసనసభ్యులన్నా గౌరవం లేదు. ఇతరులన్నా గౌరవం లేదు ఎవరో వస్తుంటారు, పోతుంటారు. మంత్రులు వచ్చేది తెలియదు. ఎవరైనా చెబితే వినిపించు కునేవారు లేరు. ఎవరి గొడవ వారే పడుతున్నారు. ప్రజల సంగతి మంత్రులు పట్టించుకోవడం లేదు, మంత్రుల సంగతి ప్రజలు పట్టించుకోడం లేదు. ఈ పరిస్థితులలో ఉన్న ప్రభుత్వం డెమోక్రసీ

గా నడుస్తున్నదని ఎట్లా చెప్పగలం? మన ప్రభుత్వంవారు దీనిని గూర్చి తీవ్రంగా ఆలోచించి ప్రజాస్వామిక విధానాన్ని సరిగా అమలు జరిపేటట్లు చేయాలి. లేకపోతే ప్రజలే జవాబు చెబుతారేమో ఆలోచించుకోవాలి. అధ్యక్షులవారికి అభివందనములర్పిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్:—ఇంకా 12 మంది సభ్యులు మాట్లాడాలి. 12 గం. నుంచి 12–30 గంటలవరకు ప్రతిపక్ష పార్టీనాయకుడు మాట్లాడుతారు. 12–30 నుంచి 1 వరకు **Finance Minister** గారు మాట్లాడుతారు. కాబట్టి ఒక్కొక్కరు 5 నిమిషములు మాత్రమే మాట్లాడవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ షేక్‌మౌలాసాహెబ్:—అధ్యక్షా, ఈనాడు ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ బడ్జెటులోని డిమాండ్లను బలపరుస్తున్నాను. వర్తమానంలో భవిష్యత్తులో మనప్రభుత్వం ప్రజాజీవితంలో ఆర్థిక సమానత్వాన్ని కలిగినటువంటి సామ్యవాద సమాజాన్ని ఏర్పరచే అవకాశాన్ని గుర్తించి ఈనాడు వారు ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈనాడు మన ఆదాయం తక్కువగా వున్నది. ఖర్చులకు తగినట్లుగా ఆదాయంలేదు. కాబట్టి కొన్ని పన్నులువేయడం సమర్థనీయమే. సమస్త ప్రజానీకం యీనాడు పన్నులు ఇస్తున్నారు. ఆ విధంగా ఇవ్వడం కూడా అవసరమేనని అంటున్నాను. మనము బ్రహ్మాండమైన ప్రణాళికను అమలు పరచ దలచుకున్నాము. మన రాష్ట్రములో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దాదాపు 130 కోట్ల రూపాయలు ఖర్చుపెట్ట దలచుకున్నాము. ఐతే కొందరు ఒక వంక అభివృద్ధి కావాలనిచెబుతూ ఇంకొక వంక ప్రభుత్వము ఆదాయము పెంపొందించుకొను ప్రయత్నాలకు అడ్డంకులు చెబుతున్నారు అది సబబు కాదు. ప్రభుత్వంయొక్క ఆదాయం అభివృద్ధి కావడం ఎంతయినా అవసరం. అయితే ప్రభుత్వమువారు కూడా కొన్ని ముఖ్యమైన విషయాలు దృష్టిలో వుంచుకోవాలి. ప్రభుత్వానికి డబ్బు కావలసి వచ్చినప్పుడు, ఓట్లు కావలసి వచ్చినప్పుడు మారుమూల గ్రామాలలోని పల్లెటూళ్ళ వాళ్ళు కావలసి వస్తున్నారు. కాని అభివృద్ధి ప్రణాళికలు అమలు జరిపేటప్పుడు మాత్రము ఆ మారుమూల పల్లెటూళ్ళలోని ప్రజలు కనపడడంలేదు. యీ అభివృద్ధి కార్యక్రమాలన్నీ టెక్నికల్ ఆఫీసర్లుయొక్క దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వుండవలసివస్తోంది. బడ్జెటులో ఇంక్లూడ్ చేసిన పన్నులు కూడా ఏవో కారణాలు చెప్పి వారు అమలు జరుపడంలేదు. ఆదాయం వచ్చే [illegible] లు వస్తున్నా వాటిని వారు అమలు పర్చడం లేదు. అటువంటి పరిస్థితులలో డబ్బు కావలసి వచ్చినప్పుడు మాత్రము యీ అధికారులు ఎక్కడా కనపడరు. ప్రభుత్వానికి బంగారం, వెండి తెచ్చి వాళ్ళివ్వరు. డబ్బు కావలసి వచ్చినప్పుడల్లా యీ శాసనసభ్యులే దానికి బాధ్యత వహించ వలసి యున్నది. ఇందుకు శాసనసభ శాసనసభ్యులు బాధ్యులా? ఇతరులెవరికీ యీ బాధ్యత లేదా? అని అడుగుతున్నాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దాదాపు 130 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చుపెట్ట తలచామని చెబుతున్నారు. అయితే ఒక్కొక్క నియోజక వర్గములో దాదాపు 50 లక్షల రూపాయలు యీ మూడున్నర సంవత్సరాలలో ఖర్చుపెట్టినట్లయితే ఆ నియోజక వర్గములో దారిద్ర్యంగాని నిరుద్యోగంగాని ఉండదని మనవి చేస్తున్నాను. దీని విషయమై ఇదివరకు ఎన్నోసార్లు చెప్పివున్నాము. కాని అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఆజ్ఞలను అమలు జరిపినప్పుడే ఇది ప్రజా ప్రభుత్వం అవుతుంది.

ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను తాలూకావారీగా అలాటుమెంటు నిర్ణయించి అమలు జరిపినప్పుడే ఇది జయప్రదమవుతుందని మనవి చేస్తున్నాను. ఆ రకంగా చేసినప్పుడు యీ డబ్బు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను న్యాయంగా అభివృద్ధికి ఖర్చుపెట్టబడినట్లవుతుంది.

జమీందారీ ప్రాంతాలలో అడవుల విషయంలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. రిజర్వు ఫారెస్టు ఉన్న ప్రాంతాలలోని ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో శ్రీ గోపాలరెడ్డి గారికి తెలుసు. వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు మా ప్రాంతములలో పర్యటన జరిపినప్పుడు కూడా యీ విషయం వారికి మనవి చేసుకున్నాను. ఇన్ని సంవత్సరాలుగా యీ చిన్న సమస్యను పరిష్కారం చేసుకోడానికి ఫారెస్టు డిపార్టుమెంటుపై ఆధారపడి వుండడమా, వాళ్ళు పేద ప్రజలను దోచుకుంటుంటే ఊరుకోవడమా అని అడుగుతున్నాను. వారు పేద ప్రజలను బాధ పెడుతున్నారు. గ్రేజ్‌లైసెన్సును నిర్ణయిస్తూ ప్రభుత్వం ఒక పద్ధతి విధానం ఆర్డరు జారీ చేసినట్లయితే దానిని ఉద్యోగులు తప్పక అమలు పరచాలి. కాబట్టి ఆ విధంగా చేయుమని కోరుతున్నాను.

మన రాష్ట్రములో స్కేర్సిటీ ఏరియాలు అనేవి కొన్ని వున్నాయి. స్కేర్సిటీ ఏరియాలంటే నీటివనరులు, జలాధారములు, లేని ప్రాంతములని మాత్రం గమనించ వలసి యున్నది. ప్రతి మనుష్యునకు త్రాగటానికి నీరు కావాలి. ఆ విధంగా నీరు లభ్యంకాని ప్రాంతాలను స్కేర్సిటీ ఏరియాలుగా గుర్తించాలి. ఆ ప్రాంతాలలో నీటి వసతులు కల్పించటానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఐతే పి. డబ్ల్యు. డి. అధికారులు యీ విషయంలో శ్రద్ధ చూపించడంలేదు. కాలువలు వున్న డెల్టా ప్రాంతములలోకన్నా హెచ్చు ఆదాయము రాగల స్కీములు మెట్ట ప్రాంతాలలో ఉన్నప్పటికీ వాటిని పి. డబ్ల్యు. డి. అధికారులు అమలు పర్చడం లేదు. బహుశః యీ ప్రాంతములలోని శాసనసభ్యులకు పేరుబలం చాలకనో లేక వారు పేర్లు మార్చుకోవలెనో, లేక ఇతర కారణములేమయిన ఉన్నాయా అని సందేహాముగా ఉన్నది. ఈ ఉద్యోగులు చేసే సలహాలు జాగ్రత్తగా పాటించ వలెనని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వారు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చేటట్లు చేయువలెనని కోరుతున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత అంతకు ముందు బ్రిటిషువారు ఉన్నప్పటికన్నా లంచగొండితనం పెరిగి పోయింది. మనము దానిని నిర్మూలించవలసి యున్నది. అంతే కాకుండా మన ప్రభుత్వము, యీ డిపార్టుమెంటులలో వున్నవారు ఎవరి ఏజంట్లుగానైనా పని చేస్తున్నారేమో తెలుసుకోవాలని కూడా మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం బ్రహ్మాండమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మా నెల్లూరు జిల్లాలో డెల్టా తాలూకాలలో, క్రొవ్వూరు, నెల్లూరు ప్రాంతములలో కూడా యీ సంవత్సరం నీరులేక ప్రజలు బాధపడుతున్నారు. మొత్తము మీద ఈ సంవత్సరం వర్షాలు కురవడం లేదు. పైరులు లేని సమయంలో కొన్ని వర్షాలు కురిశాయి. కాని వాటివల్ల ఏమీ లాభం కలుగలేదు. మెట్ట పైరులు పూర్తిగా పోయాయి. సజ్జ ఏదో కొద్దిగా పండింది. రాగిపైరు ఇంకముందు కురిసే వర్షాలపైన ఆధారపడి వుంటుంది. ఇటువంటి పరిస్థితులలో రెండు సంవత్సరములుగా వుండిన బకాయిలను వెంటనే చెల్లించమని అనడంవల్ల రైతులు ఇబ్బందుల పాలవుతారు. కరువు

[illegible] తెచ్చి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కావని మనవి చేస్తున్నాను. ఈ [illegible] కాని, [illegible] [illegible] చేయుటని నేను చెప్పడం లేదు. [illegible] కొంత కాలం వాయిదా [illegible] కోరుతున్నాము. అంతే కాకుండా ఈ ప్రాంతాలతో [illegible] చేయించాలి. [illegible] ఉద్దేశించిన [illegible] ఇప్పుడు ఆ ప్రాంతాలలో [illegible] [illegible] [illegible] సౌకర్యము కల్గుతుంది. పేద ప్రజానీకం కూలి చేసుకొని [illegible] [illegible] విధంగా రైతులకు కూడా కొంత [illegible] [illegible] ప్రభుత్వానికి కొంతవరకు పన్నులు చెల్లించే స్థితిలో కూడా ఉంటారు. కాబట్టి ఈ విషయాన్ని ఫైనాన్సు మంత్రిగారైన శ్రీ గోపాలరెడ్డిగారు పరిశీలించవలసినదని కోరుతున్నాను. మా జిల్లాలోని మెట్ట తాలూకాల పరిస్థితి శ్రీ గోపాలరెడ్డిగారికి ఇతర శాసన సభ్యులకు తెలుసు. కాబట్టి ఆ ప్రాంతములలో ప్రజాక్షేమ కార్యక్రమములను [illegible] అమలు [illegible]పరచవలసినదని కోరుతున్నాను. నాకు ఈ అవకాశ మిచ్చినందుకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞతాపూర్వక వందనములను సమర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

**Sri V. K. Naik*. Madam Chairman, while supporting the supplementary demands for grants that have been placed for our consideration, I have certain observations to make. I shall try to restrict as far as possible to the demands placed before us.

Before I go further, I would request the hon. Finance Minister to elucidate me on one point: Under several heads of demands for grants there are items like repayment to the Contingency Fund of advances taken but not recouped in the previous year. Such items are appearing almost under all heads of the demands. I would like to know whether they are actuals that have been spent in 1956-57 or they are budgetted heads which have been copied out. If a clarification is made on this point, I could give my observations thereon.

Dr. B. Gopal Reddy: They are only estimated figures. They are not actuals.

Sri V.K. Naik: Then I have my observations to make. About ten lakhs of rupees have been put in a demand of 22 lakhs. Accounts for 1956-57 must have already come to the department, and I presume that from a Contingency Fund of 60 lakhs, Government must have drawn not more than 4 or 5 lakhs. So as it is, the Government could concede their demand by reducing to the actuals which they have spent. As a matter of fact, Governor sanctions these heads, when the Government put their demands and plead that they have no funds to spend and legislative sanctions are required; they are then authorised to draw from the Contingency Fund.

Our Contingency Fund, as it is, is limited to 60 lakhs. It was originally 40 lakhs, but now it has been enhanced to 60 lakhs. Compared to other States, our Contingency Fund is much less. In U.P. and in Bombay, it is roughly 5 or 4 crores of rupees. My observation therefore in this regard is that we should reduce the demand by at least half of it—Rs. 10 lakhs have been put in a demand of 22 lakhs—on actuals being taken out, and there should be no difficulty in doing that as accounts for 1956-57 have already come. I submit that only the actuals could have been sent to the House and the House asked to sanction only the actuals that have been spent.

A second observation that I would like to make is this: Under the head 'Grant XLI-Capital Outlay on Multi-Purpose River Schemes', for item (8) 'Rightside canal Tunneling Work', an amount of Rs. 100 only has been shown as the estimate amount of further expenditure for 1957-58. Similarly, under item (13), 'Heavy Machinery for tunnel works', an amount of Rs. 100 only has been shown. But on page 14 of the statement, we find that an amount of Rs. 113.92 lakhs has been sanctioned for the excavation of a single tunnel on the rightside canal under item (8), and under item (13), we find that for the purchase of heavy machinery for tunnel works the Government have sanctioned an amount of Rs. 15 lakhs. When thus crores and lakhs have been sanctioned by the Government under the respective items, we have been asked for a token sanction of Rs. 100 under each item, as explained by me, and I fail to understand how it could be constitutional and how the audit department could approve this expenditure by drawal from the Contingency Fund, when only they have asked for a token grant of Rs. 100 under each of the items (8) and (13).

Dr. B. Gopal Reddy: We are only getting the scheme sanctioned by the Legislature, but we are trying to get the monies from the already allotted amounts. Perhaps the hon. Member thinks that there is already a fund that has been passed in the March session of this Legislature. Out of the money so available, the Department expects to incur this expenditure, but since this is a new item, approval for that is being obtained. As far as the money is concerned we shall try to obtain it from the allotment already made.

Sri V. K. Naik: I know. That is what I also understand, but I think within the six months of this period much of the work must have been covered. Out of the amount of

Rs. 60 lakhs that exists, much money must have been spent. The actuals which are required or which have been spent for these schemes could have gone under the particular heads of Industries or under the particular heads of schemes. This is one point. The Budget of the Government of India shows that within the last 7 years they have not drawn a single pie from the Contingency Fund except for Railways and Defence. Similarly, we should also try to establish the convention or practice not to touch the Contingency Fund and should try to apportion our expenditure to the budget heads sanctioned by the Legislature.

Having said this much over these two items, I wish to make certain observations about certain details which could have been placed before the House on the same lines as those given in the original budget estimates which were submitted to the House in the month of March. For example, under 'Education' we hear that there is going to be a Mining Institute at Kothagudem. There is an expenditure of Rs. 29.000 which has been asked for this. We do not know as to what the grades or the scales of the staff for this Institute are, or as to how many professors or lecturers the Institute is going to have. We do not even have a summary of the scheme before us. As is done in regard to other budget figures, these details could have been given by Government.

I would conclude my speech with only one general observation. The House is aware the hon. Minister for Finance had stated on the floor of the House during the last session that he would constitute Sales Tax Advisory Boards. The business people are looking forward to the announcement of the Government regarding the constitution of the Sales Tax Advisory Boards. There are a number of difficulties which we had officially represented to the Finance Minister. They have yet to be discussed and certain amendments are also to be discussed. I request the Government to take up this issue and try to solve this problem of the public at large and the industrialists in particular.

Thanking you.

శ్రీ యస్. డి. కె. ప్రసాద్ (చెన్నూరు) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్సులో కొన్ని పాత స్కీములకు సంబంధించినవి (1956–57), కొన్ని కొత్త స్కీములకు సంబంధించినవి (1957–58), చూపించారు. కొత్త స్కీములకు వాటా భాగము అదే రకపు స్కీములకు సంబంధించి ఇదివరకు బడ్జెటులో చేసినటువంటి మొత్తములనుంచి వచ్చిన **savings**

లోనుంచే ఖర్చు పెట్టుతామని అన్నారు. అందువల్ల ఎక్కువ మొత్తాలు ఈ బడ్జెటు ఎస్టిమేట్సులో చూపించలేదు. అసలు ఇదివరకు ఇచ్చిన స్కీములు సక్రమంగా అమలు జరుగుటలేదని తెలుస్తోంది. పత్రికలలో కూడ వార్తలు వస్తున్నాయి. ఆంధ్ర దేశంలో ప్రభుత్వ ప్రణాళికలకు బడ్జెటులో తీసుకొన్న మొత్తములో చాలా తక్కువే ఖర్చుఅయినదని, తెలంగాణాలో ఇంకా తక్కువ ఖర్చు అయినదని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఇదివరకే sanction తీసుకొన్న స్కీములు అమలు జరవకపోవడం, కొన్ని కొన్ని స్కీముల విషయంలో క్రింది డిపార్టుమెంట్సు అయితేనేమి, పైన రాష్ట్ర స్థాయిలో డిపార్టుమెంటు హెడ్సు అయితేనేమి, వారు కోరినటువంటి వాటిలో ఎక్కువ ఖర్చు పెట్టడం, కొన్ని ముందుకు నెట్టడం, కొన్ని అసలు అమలు జరపక పోవడం, ఈ విధంగా వచ్చిన సేవింగ్సుతో మరల కొన్ని కొత్త స్కీముల పేరిట ఖర్చుపెట్టడం జరుగుతున్నదని దీనినిబట్టి అర్థం చేసుకోవలసి వస్తోంది. ముఖ్యమైన స్కీములు చాలా ఉన్నవి. ఆహార ఉత్పత్తి స్కీములు, ప్రభుత్వం శాంక్షన్ చేసిన స్కీములు చాలా ఉన్నవి. వాటిని సంవత్సరాలకొలదీ అమలు జరపకుండా అదే విధంగావుంచి, ఆ డబ్బు, సేవింగ్సు పేరిట కొత్త స్కీమ్సుకు ఖర్చుపెట్టడం జరుగుతోంది. ఉదాహరణకు వరంగలు జిల్లాలో లఖవరము చెరువు ఉన్నది; నిండా నీరు ఉన్నది; కాని కాలువలు సరిగాలేవు. మరమ్మతులకు దాదాపు మూడు సంవత్సరములనుంచి ప్రతి సంవత్సరం allotments ఇస్తున్నారు. 1956 మధ్యనే పూర్తి కావలసిన రంగాపూర్ కాలువ, ఇంతవరకు మరమ్మతుకాలేదు. నిరుడు పంటలు చెడిపోయినాయి. ఈఏడు వర్షాలులేక, నీరు సక్రమంగారాక కొన్ని వందల ఎకరాలలో పంట నష్టమయినది.

హరిజనుల ఇండ్ల స్థలాల విషయం ఉన్నది. దానికి allot చేసిన amount సక్రమంగా అమలు జరుగుటలేదు. Land acquisition వగైరా సక్రమంగా చేయకపోవటం వలన, అందులో కొద్ది మొత్తం కూడ ఖర్చుకావటంలేదు.

రామగుండం థర్మల్ స్టేషన్ ఉన్నది. అది వరంగల్ నగరానికి ముఖ్యమైనది. వరంగల్‌లో రాత్రి 12 గంటల తరువాత దీపములు ఉండవు. పరిశ్రమలకు electricity లేదు. ఇంతకాలంగా రామగుండం థర్మల్ స్కీము అమలు జరపకుండా ఎందుకు ఆలశ్యం జరుగుతోంది? ప్రతి సంవత్సరం బడ్జెటులో provide చేస్తున్నారు. ఈ బడ్జెటులో కూడ provide చేశారు. ఇదైనా సక్రమంగా అమలు జరుగుతుందని ఆశలేదు. ఇక్కడ హైదరాబాదు తర్వాత వరంగల్ పెద్దనగరం. Electricity కి చాలా ఇబ్బందిగా యున్నది. ఇది ప్రధాన సమస్యగా ఆలోచించాలని కోరుతున్నాను.

కొన్ని స్కీమ్సు ఇంతకుముందే investigate చేయబడి, డిపార్టుమెంట్సు ఫైల్సులోనే ఉన్నాయి. పాకాల్ చెరువు క్రింద 12 వేల ఎకరాలు సాగుభూమి ఉన్నది. రెండు సంవత్సరాల క్రిందట జాలబండ కాలువకు investigation పూర్తి అయినది, కాని financial sanction రాలేదు. ఇలాగే వరంగల్ జిల్లాలో చలివాగు ప్రాజెక్టు ఉన్నది. దానికి ఎస్టిమేట్సు తయారయినవి. దీనికి financial sanction, technical sanction రాలేదు. ఇంకా ముఖ్యమైన స్కీములున్నవి.

వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజీ పెడతామన్నారు. ఆ విషయం పత్రికలలో వచ్చింది. మంత్రిగారు వచ్చి చూశారు. అక్కడ బిల్డింగులు ఉన్నాయన్నారు. ఇటువంటి ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. ఇదివరకు, నీటిపారుదలు బాగా ఉన్న ప్రదేశాలలో కూడ, కొన్ని స్కీములు తీసుకు వచ్చారు. అక్కడ వద్దనికాదు. తక్కువ నీటిపారుదల సౌకర్యాలు ఉన్న ప్రదేశాలలో స్కీములు తీసుకోవలసియున్నది. ఇక్కడ ఉన్నటువంటి నీటిపారుదల సౌకర్యాలను బాగు చేసినట్లయితే, అధికాహారోత్పత్తి జరుగటానికి వీలు ఉన్నది. అధికాహారోత్పత్తి చేయుటానికి వీలున్నటువంటి స్కీములు కూడ, ప్రభుత్వం తీసుకోకుండా వదలిపెట్టిన సంగతి మంత్రిగారి దృష్టికి తెస్తూ ఇంతటితో నేను ముగిస్తున్నాను.

శ్రీ పి. వెంకట సుబ్బయ్యా (రాజంపేట—రిజర్వుడు) :—అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్స్‌ను నేను బలపరుస్తున్నాను. సాహిత్య ఎకాడమీకి 10,300 రూపాయలు కోరినట్లుగా ఎక్సెస్ డిమాండులో సూచించ బడింది. సాహిత్యఎకాడమిని ప్రభుత్వంవారు ఏర్పాటుచేయటం, దాని నిర్వహణకుగాను కొంత డబ్బు ఖర్చు పెట్టటం చాలా సంతోష దాయకమైనటువంటి విషయము. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే ప్రభుత్వమువారిచేత యేర్పాటు చేయుబడినటువంటి యీసాహిత్యఎకాడమి అనేక వాదోపవాదాలకు గురిఅయినది. అనధికార రూపకంగా ఏర్పడిన సాహిత్యపరిషత్ ఒకటి ఉండనే ఉన్నది. ఇది ఉండగా, మరియొకటి ప్రభుత్వంవారు ఏర్పాటు చేసేటప్పుడు, ముందు ఆ సాహిత్యఎకాడమీలో ఆలోచనచేసి ఉండవలసినది. లేదా ప్రతిజిల్లాకు ప్రాతినిధ్యం ఉండేరీతిగా, ప్రతిజిల్లాలోను ముందు ఒక సాహిత్యఎకాడమీని ఏర్పాటుచేసి, వాటి రిప్రజెంటేటివ్స్‌ద్వారా స్టేటులెవల్‌లో ఒక సాహిత్య ఎకాడమీని ఏర్పాటుచేసి ఉంటే, యీ విషయం, వివాదగ్రస్తం ఎటుకాకపోయేది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన యీ సాహిత్య ఎకాడమీ అందరికి సంతోషదాయకమైనటువంటి విషయంగా ఉండేది కాని ఆ విధంగా జరగలేదు. కొన్ని అభిప్రాయాలు కలిగిన వారినే యీ సాహిత్య ఎకాడమీలో సభ్యులుగా చేర్చుకోవటం జరిగింది అసలు, కాలాన్ని బట్టి సాహిత్యం ఉంటుంది. కాలం మారుతుంటే సాహిత్యం కూడా మారుతుంది. ప్రజాభిప్రాయంబట్టి, వారియొక్కపోకడలను బట్టి, సాహిత్యంమారుతూ వుంటుంది. కాని యీ సాహిత్యఎకాడమీలో, అధునాతనమైనటువంటి భావాలు కలిగిన పెద్దలు కొందరిని చేర్చకుండా పోవటం సంభవించింది. అనేక సాహిత్యవిశారదులు, పండితులు, కవులు మొదలైనవారికి అందులో ప్రవేశం లేకుండా పోవటం జరిగింది. కొన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం లభించకుండా పోయింది. అసలు యీ సాహిత్య ఎకాడమీని ఏర్పాటుచేసేటప్పుడు, దానిని ఎవరు ఏర్పాటు చేయాలన్న విషయం ప్రభుత్వం గుర్తించి ఉండాల్సింది. పోనీ, సాహిత్య నిష్ణాతులైనటువంటివారిలో, మన ఆస్థాన పండితుల అధ్యక్షత క్రింద ఒక కమిటీని, ఏర్పాటుచేసి సమాలోచనలు జరిపిన తర్వాత, యీ సాహిత్య ఎకాడమీని ఏర్పాటు చేసిఉంటే, ఇంత వివాదం లేకుండా పోయేది. ఆవిధంగా కాకుండా, మన మంత్రి వర్గంలో విద్యాశాఖమంత్రిగా ఉన్నటువంటివారు దీనిని ఏర్పాటు చేయటంవల్ల కొంతవరకు కొరతలు ఏర్పడినవని నేను తలచుచున్నాను. ఎందుకంటే, వారికి యీ సాహిత్యంతో ప్రవేశంలేకుండా ఉండటం ఒక ముఖ్యమైన కారణము. ప్రభుత్వ పరిపాలనా విషయాలలో ఉన్నవారికి సాహిత్యంతో ప్రవేశం ఉండాలంటే, అది సాధ్యమైన విషయం కాదు. అట్లా ఉన్నటువంటివారు లేరని కాదు.

ఆ విధంగా మన డాక్టర్ ఓ. గోపాలరెడ్డిగారు ఉన్నారు. వారు సాహిత్య ఎకాడమీకి అధ్యక్షులుగా ఉండటం చాలా ముదావహమైన విషయము. వారు సాహిత్య ఎకాడమీని సరిగా నిర్వహిస్తారనే భావం నాకు ఉన్నది. ఎకాడమీలో సభ్యులను వేసేటప్పుడు, ఆ వేసే వ్యక్తికి సాహిత్యంలో ఎంతమాత్రం ప్రవేశం ఉన్నది, అనేటటువంటి విషయం మనం గమనించవలసియున్నది. వారు విద్వాంసులు కాదు. వారు రచయితలుకాదు. వారు మహా కవులు కాదు. అటువంటి అర్హతలేనప్పుడు, ఆయన కొంతమంది పెద్దలతో సంప్రతించి సాహిత్య ఎకాడమీలో సభ్యులను వేసివుంటే బాగుండేది. అట్లా చేసి ఉంటే, వివాదాలేమి లేకుండాపోయి ఉండును. ఆ విధంగా జరుగకుండా, ఆయన స్వయంగా సభ్యులను వేసిన కారణంచేత, అనధికార సాహిత్య పరిషత్‌లో ఉన్న కొంతమంది పెద్దలు దీనిని చాలా విమర్శిస్తున్నారు. వారు ఏమని విమర్శిస్తున్నారు? "తమకు కావలసిన వారిని, రాజకీయ విషయాలలో తమకు తోడ్పడుతున్నవారిని అందులో వేస్తున్నారు; ప్రాతినిధ్యం సరిగాలేదు" అని విమర్శకు సాహిత్య ఎకాడమి గురికావలసి వచ్చినది. కాబట్టి ఉత్తరోత్తరా లైనా దీనిని పునః స్థాపించే టప్పుడు ఆవిధంగా జరగడం బాగుంటుంది. ప్రజాస్వామ్యసిద్ధాంతాలపైన ఏర్పాటుకావలసిన సాహిత్య ఎకాడమీ ఇది. ఇప్పుడు ఎవరో నామినేట్ చేయుటంవల్ల యీ చిక్కు వచ్చింది. ఉత్తరోత్తరా, జిల్లాలలో సాహిత్య ఎకాడమీలు ఏర్పాటు చేసి, వారి ప్రతినిధులద్వారా, ఇక్కడ స్టేట్ లెవెల్‌లో సాహిత్య ఎకాడమీని ఏర్పాటుచేస్తే బాగుంటుందని సలహా ఇస్తూ, యీ పద్దును సమర్థిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోలు) :—పూజనీయ అధ్యక్షా, ఇంతకుముందు ఒక బడ్జెట్ సెషన్ జరిగింది. అప్పుడు ఈ సంవత్సరానికి సంబంధించిన బడ్జెటును పాస్ చేశారు. కాని తిరిగి డబ్బు కొరత ఏర్పడింది; డబ్బు కావాలని కోరుతూ యీ సప్లిమెంటరీ డిమాండ్లను సభముందు పెట్టారు. దీనిని గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. స్వాతంత్ర్యం రాక పూర్వం మనకు ఏ ఆశయాలు, భావాలు ఉండెనో, అవి ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చాక ఏమైనవని మనం గ్రహించాలి. ఇప్పుడు కొత్తగా వచ్చిన వారు ఆ భావాలు కలిగిన వారు కాక పోతే పరవాలేదు. స్వాతంత్ర్యం రాక పూర్వం వారికి భావాలు లేవు. కాని ఇప్పుడు పదవిలో ఉన్న వారందరూ స్వాతంత్రం రాకపూర్వం ప్రజలకు మేలు చేయాలనే భావాలు కలిగి ఉన్నవారే అందులో కొత్తవారు ఎవరూ లేరు. మలమల మాడుతున్న బీదప్రజల పరిస్థితులను ఏవిధంగా బాగు చేయాలని స్వాతంత్ర్యం రాకముందు అనుకొన్నవారు అధికంగా మంత్రి వర్గంలో ఉన్నారు. కాని ఇప్పుడు వారు బీద ప్రజలకు మేలుచేయడానికి ఏమిచేస్తున్నారు? ఇప్పుడు ఎవరికి సహాయం కావాలి? ఎందు కొరకు పన్నులు వేయాలి? ఎందుకొరకు యీ అప్పులు కావాలి? ఎవరికొరకు కావాలో పేరుచెప్పటం లేదు. పేరు ఒకరిది, పెంపు ఒకరిది. స్వల్ప పొదుపు ఉద్యమం కొరకు అప్పు కావాలని, డబ్బు కావాలని అంటున్నారు. డబ్బు ఎవరిదగ్గర నుండి వసూలు చేసేది? డబ్బు వసూలు చేసేది ఉన్నవారి దగ్గరనుంచా? లేనివారి దగ్గరనుంచా? లేనివారి దగ్గరనుంచి వసూలు చేయాలి, డబ్బుగల షావుకార్లకు ఎట్లా లాభం కావాలన్నది ముఖ్యమైన దృష్టిగా ఉన్నది. ఇప్పుడు గ్రామాలలో చూస్తున్నాము. బీదప్రజలు తిండి లేక మల మల మాడుతున్నారు. అవసరం లేనప్పుడు అధికంగా వర్షాలు కురిసినవి. కావాలన్నప్పుడు వర్షాలు లేవు. ప్రతి ఇంటిలోను ఇటువంటి పరిస్థితులే ఉన్నవి. పల్లెటూరు పీనుగ వెళ్ళిన ఇల్లు. పొదుపు ఉద్యమం లగ్న పత్రిక. ఒక ఇంటిలో పీనుగ వెళ్ళగానే, ఆ ఇంటిలో వారికి లగ్న పత్రిక ఇచ్చినట్లు, మల మల మాడే గ్రామీణ ప్రజలకు పొదుపు ఉద్యమం అని ఒకటి చెబుతున్నారు. అసలే గ్రామంలో

ప్రజలు బాధలు పడుతుంటే, వీరు వెళ్ళి "మాకు కష్టపరిస్థితులు ఉన్నవి, మాకు అప్పు ఇవ్వమని" అడగటం, పీనుగు వెళ్ళిన తర్వాత లగ్న పత్రిక ఇచ్చినట్లుగా ఉన్నది. అసలే చచ్చిపోయినారని దుఃఖముతో ఉన్నారు. పైగా లగ్న పత్రిక కూడా ఇస్తే, వారి దుఃఖము ఎక్కువ అవుతుంది. అదే విధముగా ఇప్పుడు ఉన్నది. విత్తనాల కొరకు రైతుల దగ్గర డబ్బులేదు. అసలు రైతుల దగ్గర విత్తనాలు లేవు. వాళ్ళకు వ్యవసాయం చేసుకోటానికి డబ్బులేక తినటానికి తిండిలేక, తమకు తక్కావి కావాలని, అప్పులుకావాలని ప్రజలు కోరుతుంటే వారి విషయం చూడకుండా "సద్దిమాకివ్వండి మీకు ఆకలికాని మంత్రం చెబుతాను" అన్నట్లుగా "మాకు కరువు ఉన్నది, మాకు కొంత సహాయం చేస్తే, మీకు కూడ సహాయం దొరుకుతుంది" అని ప్రభుత్వం చెప్పటం ఆశ్చర్యంగా ఉన్నది. "మీకు తక్కావి అప్పులు ఇస్తాము, మీకు అప్పులు ఇస్తాము" అని ప్రభుత్వం చెప్పే పరిస్థితుల కనుపించటం లేదు. అప్పులు ఇవ్వటమా? అప్పులు చేయటమా?—అన్నసమస్య ఉన్నది. గ్రామాలలో బలవంతంగా అప్పులు వసూలు చేస్తున్నారు. పది రూపాయలకన్నా ఎక్కువ ఉన్న ప్రతివారినుండీ బలవంతంగా డబ్బు వసూలు చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా బలవంతంగా అప్పులు తీసుకోవటంవల్ల లాభం లేదు.

మత్స్యశాఖకు సంబంధించిన రకరకముల చేపల విత్తనములను విదేశాలనుంచి తెప్పించాలని ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు. అయితే మన దేశములో చేపలు లేకనా? విదేశాలలో పెరుగుతున్న చేపలు రుచికరముగ ఉంటాయని, వాటిని తెప్పించి మన దేశములో వృద్ధి పొందించాలనే ఆలోచన విచిత్రముగ ఉన్నది. బహుశః బ్రిటిషువారి హయాములో వారు విదేశాలవారు గనుకను, వారు అక్కడ చేపలు తినేవారు గనుకను, వాళ్ళు వాటియొక్క రుచికి అలవాటుపడినవాళ్ళు గనుకను, వాళ్ళు తెప్పించుకుని తింటూవచ్చారేమోనని నా అభిప్రాయము. ప్రకృతి లక్షణము ఏమిటంటే ఏప్రదేశము యొక్క ప్రకృతినిబట్టి ఆ ప్రదేశములో అవి పెరుగుతూ ఉంటాయి. మనదేశ ప్రకృతినిబట్టి ఇక్కడ ఇవి పెరుగుతుంటాయి గనుక, విదేశముల చేపలు మరొక దేశములో వృద్ధి చెందుతాయని అంటే, నాకు అనుమానముగ ఉన్నది. ఇది ప్రకృతి స్వభావమునకు వ్యతిరేకము అని నమ్మాలి. ఇవి ఈ దేశములో గూడ వృద్ధిచెందుతాయని నమ్మకము ప్రభుత్వానికి ఉంటే, ఇప్పుడు మన దేశములోవున్న మనుష్యులు కురూపిగా ఉన్నారని ఉద్దేశ్యముతో విదేశములలో ఉన్న మనుష్య విత్తనాలు కూడ తెప్పించాలనే ఉద్దేశము బహుశః ప్రభుత్వము వారికి కలుగుతుందేమో ననుకుంటాను. అందుకనే కాబోలు విదేశ పశువులను తెప్పించి మన దేశములో ఇంపుగా పెంపుజేయాలని అంటున్నారు. ఇదిగాక కోళ్ళు మన దేశములో బాగుగలేవని విదేశపు కోళ్ళు పెద్దవని, మంచిజాతి కోళ్ళుఅని, అవి తెప్పించాలని ఆలోచిస్తున్నారు. అయితే మనదేశములో బాదామి చెట్లు విదేశములనుంచి తెప్పించి నాటించినారు. అవి వృద్ధి చెందటము కన్పించటము కన్పించలేదు. ఇదేమాదిరిగా కొబ్బరి చెట్లు తెప్పించి సముద్ర తీరమున నాటించి పెంచుతున్నారు. అయితే ఆ చెట్లనుంచి వచ్చిన కొబ్బరి కాయలు విదేశాలలో ఉండే కొబ్బరికాయల పైవిధంగా ఉన్నవా?, కాబట్టి ప్రకృతి లక్షణమునుబట్టి ఏదేశములో పెరిగే జంతువులు, చెట్లు వగైరాలు ఆ దేశములో పెరిగి వృద్ధిచెందుతాయేగాని, అవి అంత బాగుగ మరొక దేశములో పెరగవు. ఇది మన దేశములో నిదర్శనముగ చూస్తున్నప్పుడు, వీటి మీద ప్రభుత్వము వ్యయము చేయదలచిన డబ్బు వృధాయేనని నా భావము. విదేశములలో ఉన్న వీటి స్వభావమునుబట్టి అవి పెరుగుతాయేగాని ఒక ప్రదేశపు నీటికి మరొక ప్రదేశపు నీటికి ఏలాంటి సంబంధము ఉండదు. కాబట్టి ఈ ప్రయ

త్నము ఏ విధముగాను తావపాటి ప్రయోజనకరము కానేరదు. ప్రభుత్వము ఈ ప్రయత్నము విరమిస్తే బాగుంటుంది. మన దేశములో పల్లెలలో మంచినీటి బావులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారని ప్రభుత్వమునకు దెలియకపోలేదు. ఆ విధముగ ఖర్చు చేయదలచిన సొమ్మును బావులమీద ఎందుకు ఖర్చుచేయ కూడదు? అదిచేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగము కదా! కాబట్టి ఇలాంటి ప్రయత్నములుచేసి డబ్బు వృధాచేసే బదులు మరొక విధముగ ఉపయోగ కరమైన పనులు చేయిస్తే మంచిది.

మరొక విషయము. ఈనాడు ప్రభుత్వోద్యోగస్థుల ద్వారా ప్రభుత్వము పొదుపు ఉద్యమము సాగించి డబ్బు అప్పులుగ వసూలు చేస్తున్నారు. ఈ డబ్బు వసూలు బాగా ముందుకు వచ్చిన ప్రాంతాలలో వసూలు చేయడము ఉత్తమము. మా తాలూకా కరువు ప్రాంతము అని ప్రభుత్వానికి తెలియకపోలేదు. ఇదివరకు ప్రజలు ప్రభుత్వానికి ఇవ్వవలసిన పాత అప్పులే. సుమారు రెండు లక్షలువుంటే,' అది అక్కడ తహశ్శీలుదార్లు వసూలు చేయలేక పోతున్నారు. ఇదే వసూలు చేయలేక, ప్రజలు ఇవ్వలేని స్థితిలో ఉండేటప్పుడు, ఇప్పుడు పొదుపు ఉద్యమము గురించి సేకరించటానికి వీలు అవుతుందా, తగునా అని ప్రభుత్వము యోచించవలసి యున్నది.

అధ్యక్షులవారు నాకు టైము కావచ్చినదని అంటున్నారు. నేను కోత తీర్మానము ఈ డిమాండ్లమీద ప్రతిపాదించాను. ఇంకను ఎన్నో విషయములు ప్రభుత్వం దృష్టికి తేవలసి ఉన్నవి. అవి అన్నీ కోత తీర్మానమును గురించి మాట్లాడేటప్పుడు సమయము చూచుకుని మాట్లాడ సుద్దేశించు చున్నాను. గనుక, ఇప్పటికి నా ఉపన్యాసమును ముగిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం—రిజర్వుడు) :—అధ్యక్షా, ప్రస్తుతము ఈ సప్లిమెంటరీ బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వముయొక్క దృష్టికి తేదలచి మాట్లాడు తున్నాను. ఈ రోజులలో ప్రభుత్వము పొదుపు ఉద్యమము సాగించి మా శ్రీకాకుళం జిల్లాలో తహశ్శీలుదార్లు, గ్రామ మునసబు కరణముల ద్వారా వసూలుచేయ నారంభించినారు. ఈ సొమ్ము కూడా ఒక రూపాయనుంచి పది రూపాయలు శిస్తు కట్టేవారు యింత యివ్వాలని వసూలు చేస్తున్నారు. పది రూపాయల శిస్తు చెల్లించేవారు చాలా పేదవారుగ ఉంటున్నారు. పది రూపాయల శిస్తు కట్టేవారికి భూమి ఎంతో వుండదు. దీనిమీద ఆదాయము కూడ చాలా కొద్దీ, ఆదాయము వాళ్ళకు పొట్ట జీవనమునకే చాలదు. ఇలాంటి సందర్భములలో ఈ పొదుపు ఉద్యమము వారిమీద ప్రయోగిస్తే, వాళ్ళు చాలా బాధపడుతున్నారు. దీనివల్ల ఆ ప్రాంతాలలో వ్యతిరేకమైన agitation ఉంటున్నది. కాబట్టి యీ సొమ్ము చిన్న చిన్న రైతులనుంచి వసూలు చేయడము ఆపించమని అంటున్నాను. పెద్ద భూస్వాములు వ్యాపారస్తులు డబ్బుగల సాహుకార్లు, ధనవంతులు ఉంటున్నప్పుడు, వారివద్దనుంచి వసూలు చేస్తే ఎక్కువ సులువుగాను, త్వరలోను ఎంతో సొమ్ము రాగలదు. నూరుమంది చిన్న రైతులనుంచి వసూలు చేసే సొమ్ము ఒకరిద్దరినుంచి వసూలు అయ్యే అవకాశము వుంటుంది గనుక, యీ సూచన ప్రభుత్వమువారు ఆలోచించమని అంటున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో చాలాభాగము కరువు కాటకాలకు గురిఅవుతూ వుంటుంది. అప్పుడప్పుడు వర్షాలు లేని కారణమువల్ల ఒక్కొక్క ప్పుడు సగము పంటకూడ చేతికిరాని పరిస్థితులు ఉంటున్నవి. ఈ సంవత్సరం కూడ అదే మాదిరి

ఉన్నది. సగము పంట అయినా వస్తుందో రాదోనని భయపడుతున్నారు. అటువంటి పరిస్థితులలో వారివద్దనుంచి పాదుపు అప్పులు వసూలు చేయకుండా ఆదేశిస్తారని ఆశిస్తున్నాను. ఈ విషయము ఇప్పటికి ఏ పదిసార్లో ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడమైనది కాని ఫలితము కన్పించలేదు. ఇక మీదటనైనా ప్రభుత్వమువారు యీ విషయమును గుర్తించి త్వరలో క్రింది ఉద్యోగస్థులకు ఆదేశములు పంపవలసిందిగ కోరుతున్నాను. మా జిల్లాలో వంశధార వగైరా నదులు ఎన్నో ఉన్నాయి. పేరుకు మాత్రము చాలా వున్నవి. కాని ఒక దానికి ఒడ్డుకట్టలు లేవు. నీరు నిలిచి, ప్రజలు పండించుకునే ఆశలు కన్పించడము లేదు. వంశధార నదిమీద గట్లు కట్టక పోవడము వల్ల నీరు అంతా పోయినందున దాని క్రింద సాగుఅయ్యే సుమారు నాలుగు వందల ఎకరాలలో పంటలు పండలేదు. దీనికి ప్రభుత్వము వారు remissions యిస్తున్నారు. నదిలో కట్టలు కట్టించి నీరు నిలిచేటట్లు చేయక పోవడమువల్ల నీరు అంతా పోతున్నది. పంటలు పండించటానికి నీరు దొరకదు. ప్రభుత్వమువారు దీనిని కట్టించడానికి contracts యిచ్చారేగాని, యీ పని రెండుసంవత్సరాలుగా నిలిచిపోయి యున్నది. ఈ పని త్వరలో చేయించి వానికి ఇంజనీర్లు వగైరా ఉద్యోగస్థులకు తగిన తాకీదులకు వెంటనే పంపించి, యీ పని పూర్తిచేసే ఏర్పాటు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక విషయము. శ్రీకాకుళం జిల్లాలో గోగునార jute పంట పెరుగుతుంది. ఒక్కొక్క రైతుకు నాలుగు పుట్లు, పదిపుట్లు పండుతుంది. ఈ సరకు అమ్ముకోటానికి తగిన రవాణా సౌకర్యాలకు వ్యాగను సప్లయి లేదు. అందువల్ల యీ jute అంతా ఎవరివద్ద పడితే వారివద్ద నిలిచి పోయింది. వ్యాపారస్తులు కొనడము లేదు. దీనివల్ల పుట్టి రూ. 150 లు ఉండేది ఇప్పుడు 90 రూపాయలకు దిగింది. ప్రభుత్వము శ్రద్ధ వహించి కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించి వ్యాగను సప్లయి చేయించినట్లయితే, సరకుకు గిరాకి వచ్చి రైతులు అమ్ముకొని బాగు పడుతారు ఇది అమ్ముడు పోనందువల్ల రైతులు డబ్బు కొరకు కటకటలాడుతున్నారు. ప్రభుత్వము వెంటనే వ్యాగనులు సప్లయికి ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఇది గాక యిప్పుడు అమలులో పెట్టిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద మా జిల్లాలో నదులమీద ఆనకట్టలు కట్టించడానికి పదివేల రూపాయలు అయినను ఎలాట్‌మెంటు చేయించినట్లు లేదు. మా జిల్లాలోని నదుల విషయము శ్రీ గోపాలరెడ్డిగారికి తెలియక పోలేదు. వారు ఇప్పటికి అయిదు సంవత్సరములుగా ప్రభుత్వము నడిపించి యున్నారు. ఇప్పుడు ఆర్థిక మంత్రిగా కూడ వున్నారు గనుక మా జిల్లాయందు శీతకన్ను వేయకుండా యీ నదులలోని నీరు ఉపయోగించుకోటానికి సదుపాయము కలుగ జేస్తారని ఆశిస్తున్నాను. మా పార్వతీపురము తాలూకాలో జంఝావతి, ఒట్టిగడ్డ, ఒత్తిలిగడ్డ మొదలైన నదులు ఉన్నవి. ఈ నదులమీద డాములు కట్టించినట్లయితే సుమారు రెండువేల ఎకరాల వరకు సాగు అయ్యే అవకాశములు ఉన్నవి. అక్కడ ప్రజలు కరువు కాటకాలకు గురి కాకుండా ఉండగలరు. ప్రభుత్వము యీ విషయములో కొంత సామర్థ్యాన్ని చూపించాలని అంటున్నాను. ఈ సంవత్సరము కాకపోయినను వచ్చే సంవత్సరములోనైనా కొంత డబ్బు కేటాయించి యీ నదులపైన డాములు కట్టించే ఏర్పాటు చేయించ వలసిందిగ కోరుతున్నాను.

ఇదిగాక శ్రీకాకుళం జిల్లాలో హరిజనుల విషయము మనవి చేయదలచాను. వీరికి [illegible] స్థలములు, బంజర్లు, colonization scheme క్రింద [illegible]

కొని యిప్పించ లేదు. అవసరమైన డబ్బు కూడ యివ్వలేదు. ఇళ్ళు లేక వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్థలములు కొని యివ్వడము ప్రభుత్వము యొక్క బాధ్యత అని తలంచి త్వరలో స్థలములు యిచ్చే ఏర్పాటు చేయమంటున్నాను. అధ్యక్షులవారు నాకు యీ అవకాశము ఇచ్చి నందులకు వారికి వందనములు అర్పిస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను. పాతపట్నం తాలూకా రోడ్లు మరమ్మతుచేయుట, గొట్టిసరిగెడ్డ డాం, ఒత్తిని గెడ్డడాం పనులను వెంటనే ప్రభుత్వం చేయిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బసవ మానయ్య :—గౌరవనీయ అధ్యక్షుణీ, మా ఉపన్యాసములకు ప్రధమమునుంచి 15 నిమిషములు అవకాశము ఇస్తూ వచ్చారు. ఇప్పుడు అది మూడు నిమిషములకు వచ్చింది.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— Madam Chairman అంత తక్కువ అవకాశము ఇస్తే, మెంబర్లు తమ యొక్క అభిప్రాయములు, సూచనలు చేయటానికి టైము చాలదు. లవి అన్నీ వెల్లడించుకోటానికి సాధ్యముకాదు. సభ్యులకు పూర్తిగా చర్చకు ఇవ్వాలనే అభిప్రాయము అధ్యక్షులవారికి ఉండేటట్లైతే, కనీసము ఒక్కొక్కరికి పది నిముషములైనా ఇస్తేమంచిది. అసలు ఆ టైములో ఉపన్యాసము ఆరంభించేటప్పటికే కొంత టైము అయ్యే పోతుంది. ఇంకా తక్కువ మందికి అవకాశము ఇచ్చే ఏర్పాట్లుచేస్తే చేయవచ్చుగాని, ఎక్కువగ అభిప్రాయములు తెలియజేయాలని అనుకునే వారికి అంత స్వల్ప వ్యవధి ఇస్తామంటే అర్థ రహితము. కనీసము కొద్దిమంది అయినను, అవకాశము ఇవ్వదలచినప్పుడు కనీసము పది నిమిషములు అయినా ఇవ్వాలని అంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ :—సుందరయ్యగారి అభిప్రాయమును నేను ఒప్పుకుంటున్నాను. నిజమే కాని, రెండు, మూడు నిమిషాలే మాట్లాడేవారు ఉంటారు గనుక వారికి కూడ అవకాశము కలుగజేయాలనే ఉద్దేశ్యముతో ఆవిధంగా అన్నాను. మరొకటికాదు.

శ్రీ బసవ మానయ్య :—అసలు నాకు ఎంత టైము ఇచ్చారండి?

మిస్టర్ ఛైర్మన్ :—అయిదు నిమిషములు.

శ్రీ బసవ మానయ్య :—అంటే, ఇప్పుడు ఇస్తామన్న మూడు నిమిషములుగాక ఇంకా అయిదు నిమిషములు ఎక్కువ చేశామనా?

మిస్టర్ ఛైర్మన్ :—కాదు. మీ ఉపన్యాసము అయిదు నిమిషములలోనే ముగించమనే ఆయిదు నిమిషములు అని అన్నాను.

శ్రీ బసవ మానయ్య :—Madam Chairman, నేడు మన ఆర్థిక మంత్రి గారు, లోటు హెచ్చుగా పెరిగిపోయిందని చెప్పారు. దీనిని అరికట్టించటానికి ప్రయత్నము చేయలేదు. ఇలాంటి పరిస్థితులు ఉండే ప్రభుత్వ విధానము జరిగేటప్పుడు ఈ పక్షీ మెంటరీ బడ్జెటుకు ఒప్పుకోకుండా ఉందామన్నా, ఏపార్టీ ప్రభుత్వము వచ్చినను ఇది అవసరమే గనుక, దీనికి ఆమోదించటానికి తప్పింది కాదని అనుకోవలసి వస్తున్నది.

ఒకటి ఈ విధానాన్ని ఖండిస్తున్నారు. ఇక్కడ ఈయబడే పుస్తకాలు ప్రతి department కు సంబంధించినటువంటివి. de jure పైకి బాగా ఉంటాయి. బాగా తయారు చేస్తారు. అచ్చు బాగుంటుంది. పరాయి భాషలో ఉంటాయి. కాని de facto పల్లెలోకిపోయి చూస్తే అక్కడ 'Nil'. అందరూ పల్లెటూర్లు ముందుకు రావాలని అనడమే కాని practical గా అక్కడ ఏమి జరుగుతుందని చూస్తే శూన్యం అనవచ్చు. ఈ పరిస్థితిని గ్రామసేవ చేయడానికి వేసిన పంచవర్ష ప్రణాళికలలో దుబారా హెచ్చుగా ఉన్నవి. మన ప్రాచీనులు ఈ ప్రణాళికలను గూర్చి ఒక పద్యంలో చెప్పారు.

> అప్పిచ్చువాడు, వైద్యుడు,
> ఎప్పుడు నెడతెగకపారు నేరును, ద్విజుడున్
> జొప్పడిన యూరనుండుము
> చొప్పడ కున్నట్టియూరం జొరకుము, "మంత్రీ".

"సుమతీ" కి బదులు "మంత్రీ" అని మార్చబడినది. అపిచ్చువాడు అంటే bank ఉండాలి. వైద్యుడు అంటె డిస్పెన్సరీ, ఏరు, అంటే నీటిపారుదల irrigation ఉండాలి. ఆ విధంగా ఉన్నటువంటి గ్రామానికే పోవాలి మంత్రి అని ప్రార్థన. అయితే ఇటువంటి వ్యవస్థలు కల్పించామా? మా నియోజక వర్గానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి ప్రార్థించు కుందామనుకున్నాను. అక్కడికి ఏమంత్రిగారు వచ్చినా, అక్కడి M.L.A. కలిస్తేనే విషయం తెలుస్తుందిగాని వారి పార్టీ వాండ్లనే కార్లలో ఎక్కించుకుని పోతుంటే విషయాలు ఏమి తెలుస్తాయి? ఏదీకూడా బోధపడదు, మంత్రి హోదాలో వచ్చినవారు ప్రతి వారిని అడిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటే చాలా బాగుంటుంది. వ్యవసాయ శాఖ విషయంలో ప్రభుత్వం ఇచ్చే సంచులలో అమ్మోనియా బస్తాకు 30 సేర్లు తక్కువగా ఉండడం, విద్యా విషయం ముతో 20 వేల రూపాయలకు స్కూలు కట్టిస్తే ప్రభుత్వం ఏమీ సహాయం చేయకపోవడం 30 వేల రూపాయలిచ్చి దవాఖానా కట్టించి పెడితే రెండు సంవత్సరాలనుంచి midwife ను పంపక పోవడం, శ్రీ మెహిదీనవాజ్ జంగ్ గారు వాగ్దానంచేసినా చర్య ఇంకా తీసుకోకపోవడం శ్రీ అబ్దుల్ ఖాదరు కలెక్టరుగారు అందోల్ నియోజక వర్గానికి N.E.S. Block కావాలని వ్రాస్తే ఇంతవరకు ఏవిధమైన వ్యవస్థ లేకపోవడం విచారకరమైన విషయం. అక్కడ మునిసిపాలిటీ పక్షంనుంచి ఖచరావేసే కుండీలు, furniture, drainage, ఇరిగేషను వ్యవస్థ ఇవన్నీ కావాలని సంవత్సరాల తరబడి వ్రాసినా, ఇక్కడికివచ్చి Secretariat లో చూస్తే file లో లేదంటారు. అక్కడి అవస్థ ఆవిధంగా ఉంది. అప్పులు విషయంలో మా నియోజక వర్గంలో 20 వేలు, 30 వేలు రూపాయలు మళ్ళీ 20 వేలు 30 వేల రూపాయలు ఇవ్వబడింది. కాని అవసరాలకు మాత్రం ఏవిధమైన చర్యతీసుకోవడంలేదు. పల్లెటూర్లకు పోయి రైతులను పిలిచి, "ఎట్లావుంది ఈ వ్యవస్థ" అంటే, "ఒకటికి నాలుగులింతా లయిపోయినాయి. తహసీలుకు పోయినా, కలెక్టరాఫీసుకు పోయినా చాలా కష్టంగావుంది" అంటారు. వాళ్ళు పల్లెటూరి భాషలో "ఇది అంధేరా ప్రదేశ్" అనుకుంటువ్నారేమో ఆహారం విషయంలో మా మెదక్ జిల్లా చాలా ప్రాముఖ్యత కలిగినటువంటిది. బియ్యం ఎక్కువ పండుతాయండి. రెండు సంవత్సరముల క్రితం పల్లా 30 రూపాయలుండేది ఇప్పుడు 56 రూపాయల వరకూ అమ్మబడు తున్నది. ఈ ధరల విషయంలో ఆహార ధాన్యాల విషయంలో ఒక

మంత్రిగారు ఒక ప్రకటన, ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన, కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన ఒక దానికి ఒకటి సంబంధంలేకుండా ఉన్నాయి. ప్రస్తుతంవుండే పరిస్థితులు వేరు చెప్పేదివేరు, జరిగేదివేరు. ఇది full season పంటలు మార్కెట్టుకు వచ్చేసమయంలో బస్తా 56 రూపాయలుండంటె ముందు పరిస్థితి ఎలావుంటుందో ఆలోచించ వలసివుంది. రహదారుల విషయం చవుటకూరు అనే బసనాకు 6, 7 సంవత్సరాలనుంచి నీరు ఎక్కువై అక్కడ బస్సులు ఆగిపోతుంటే దానిగురించి వ్రాసినప్పటికీ చర్య తీసుకోలేదు. ఇక పోలీసు వ్యవస్థ ఎలాగున్న దంటే, వారకం శివరావు అనే ముసలాపురం కోఆపరేటివు సొసైటీ ప్రెసిడెంటు ఇంట్లో జొరబడి కొడితే action తీసుకోలేదు. జోగిపేట యల్లయ్యగారనే కోఆపరేటివు ప్రెసిడెంటు ఇంట్లో 12–10–57వ తేదీనాడు దసరా తరువాత 50 మంది ఆ విధంగా ఇంట్లో చొరబడితే ఏ విధమైన action లేదు. పట్టపగలు ఈ విధంగా జొరబడడం, లంచాలు తీసుకున్నారని చెబితే కూడా దానిమీద ఏవిధమైన action లేదు. అధ్యక్షిణిగారి సలహా ప్రకారం ముగించుకునే ముందు ప్రభుత్వం de jure జరిగే విషయాలను de facto గా ఆలోచించినట్లయితే చాలా బాగుంటుందని ప్రార్థిస్తూ సవినయంగా విరమిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్:—ఇప్పుడు 12–5 అయినది. 12–35 వరకు Leader of the Opposition మాట్లాడవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ఈ సప్లమెంటరీ డిమాండ్ల మీద చాలమంది మాట్లాడారు. ప్రజలకు కలిగే అనేక ఇబ్బందులను గూర్చి మాట్లాడారు. కరువు కాటకాలను గూర్చి మాట్లాడారు. తరువాత అనేక స్కీములు ఏరకంగా అమలు జరుగడంలేదో చెప్పారు. నేను ఆ వివరాలలోకి అన్నిటికీ పోవడానికి సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చలో సాధ్యంకాదు. వర్షాభావంవల్ల పంటలు చెడిపోయాయనీ, ఆహార సమస్యగురించి ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించ బడివుంది కాబట్టి ఆ రోజు ఆ విషయం తీసుకుంటాను. కాని నేను సప్లమెంటరీ గ్రాంట్ల విషయంలో మంత్రిగారి దృష్టికి ఒక విషయం తే దలచాను. దాదాపు అన్ని పద్దులలో గత సంవత్సరమే తీసుకుని రావలసిన సప్లమెంటరీ గ్రాంట్సుకు ఒక సంవత్సరము అయిపోయిన తరువాత Contingency Fund లో నుంచి new scheme కోసము గత సంవత్సరము మేము ఖర్చు పెట్టాము. గత సంవత్సరము grant క్రింద తీసుకుని రాలేదు. కాబట్టి దానిని మీరు sanction చేయాలి" అని సభ ముందుకు రావడం అనేది సరైన accounting పద్ధతికాదు. శాసనసభ ముందు sanction తీసుకోక పోయినా Contingency Fund లోనుంచి ఖర్చు పెట్టడానికి వీలున్నా ఆ సంవత్సరానికి సంబంధించిన సప్లిమెంటరీ గ్రాంట్లు ఆ సంవత్సరంలోనే శాసన సభముందుకు తీసుకునివచ్చి ఆమోదింప చేయడమనేది సరైన accounting పద్ధతి, శాసన సభ పద్ధతి. ఇప్పుడు నాకు తెలిసినంతవరకు Agriculture కు 2 లక్షల రూపాయలు Industry, కొరకు 1,48,400 రూపాయలు Civil Works కు 4,00,000 రూపాయలు, Capital Outlay నిమిత్తం 1,50,000 రూపాయలు, విశాఖపట్నం Polytechnics కోసము ఖర్చు పెట్టినది లక్ష రూపాయలు, మొత్తం 10,68,600 రూపాయలు అప్పటికప్పుడే వేసిన పద్దులు. ఇవన్నీ గత సంవత్సరమే సప్లిమెంటరీ గ్రాంట్ల క్రింద తీసుకు రావలసిన పద్దులు. గత సంవత్సరం

అటువంటి సప్లిమెంటరీ గ్రాంట్లు శాసనసభ ఆమోదం కోసం పెట్టలేక పోయాము. కాబట్టి ఇప్పుడు పెడుతున్నాం అనేది జరిగిపోయిన తరువాత బడ్జెట్టు ఖర్చు పెట్టిన తరువాత నామ మాత్రంగా, "మీకు మెజారిటీవుంది కాబట్టి ముద్రవేయమని" సభకుందుకు రావడం సరైన పద్ధతికాదు. అటువంటివి జరుగకుండా చూస్తారని కోరుతున్నాను. అంతేకాదు new services క్రింద 100 రూపాయలు కేటాయించడం జరిగింది. దాని క్రింద వ్రాసే వివరాలు ఏమిటి? ఒక new scheme కొన్నిలక్షలు కావచ్చు, లేక కొన్ని కోట్లతో వుండే scheme లు ఉన్నాయి. వాటికి sanction కావాలి. ఇదివరకు కొన్ని బడ్జెటులో general గా sanction చేయక పోయినా ఇప్పుడు చేస్తున్నారు. New scheme అన్నప్పుడు మిగిలిన 6 నెలలలో మార్చి నెలాఖరులోపల మన financial year అయిపోయేలోపల ఎంతఖర్చు పెట్టడానికి, ప్రభుత్వం అంచనా వేస్తుంది? సీలేరు Hydro Project క్రింద దారాకొండ దగ్గరనుండి సీలేరువరకు ఒక రోడ్డు వేయాలంటే 17,30,000 రూపాయలు అంచనా. ఇది new schemes క్రింద కోరింది 100 రూపాయలు కోరారు, token గా ఇంతఖర్చు పెట్టదలచుకున్నారు అనే వివరాలులేవు. సుమారు వేయి రూపాయలు అటో ఇటో పదివేల రూపాయలు అటో ఇటో ప్రభుత్వం సంవత్సరానికింత ఖర్చుపెట్ట బోతున్నాం, దానికి sanction కావాలనివస్తే ఉపయోగకరంగా ఉంటుంది. Blank Cheque మీద సంతకం చేయనున్నట్లు, "తెల్లకాగితం మీద సంతకం పెట్టండి అవతల మేము పూర్తిచేసుకుంటాం" అనేరీతిగా "100 రూపాయలు పెడతాం, మా ఇష్టంవచ్చిన రీతిగా ఖర్చుపెట్టడానికి అవకాశం ఇమ్మ"నే పద్ధతి బడ్జెటును అంతా నామ మాత్రం చేసి, "శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, బడ్జెటును sanction చేస్తారంటారు, వారి ఆమోదంపొంది చేస్తున్నాం" అనేది మాటకు మాత్రం ఉపయోగపడుతుంది తప్పితే ఇవ్వాళచేసిన ఏనిర్ణయాలూ కూడా లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తమ ఇష్టంవచ్చినట్టు డబ్బుఖర్చు పెట్టడానికే అవకాశం తీసుకుంటున్నదనే చెప్పవలసి ఉంటుంది.

ఇప్పుడు బడ్జెటులో శాంక్షను అయినటువంటి మొత్తంలో ఎంత మిగులుతుందో మేము అంచనా వేయలేదు. ఆ మిగిలిన డబ్బును యీ కొత్త స్కీములకు ఖర్చు పెట్టి, చాలని వాటికి ఇంకా అదనంగా ఖర్చు పెట్టడం కోసం మాకు అవకాశము వుండాలి. ఎంత మిగులుతుందో మేము ఈ రోజు అంచనా వేయలేము. కాబట్టి ఆ స్కీమును sanction చేయండి token గా వంద రూపాయలు sanction చేయండి దాంట్లో ఎంత మిగులితే దాంట్లో అంత ఖర్చు పెడతాం, చాలకపోతే ఇంకా అదనంగా ఖర్చు పెడతాం అనేది సరైన బడ్జెటు పద్ధతి అని నేను ప్రకటిస్తున్నాను. అసలు బడ్జెటు 600 పేజీలు 700 పేజీలతో పాటు భారతం లాగు వచ్చిన బడ్జెట్ ఇది. వివిధ accounts క్రింద, వివిధ items క్రింద ఆఖరుకి ఒక లాలాకాలో ఏ కాలవ్, ఏ విద్యాచ్ఛక్తో, లేక ఏ రోడ్డో ఇన్ని వివరాలతో దానికి ఇంత ఖర్చయింది, ఈ సంవత్సరం ఇంతఖర్చు పెడతాం అని అక్కడ బడ్జెట్‌లో sanction చేశాము, కాని దాంట్లో ఏమి మిగులుతుంది?

బడ్జెట్‌లో వివరాలన్నీ కూడా 700 పేజీలలో అచ్చువేసి దబ్బు తీదంటూనే sanction కోసం మా దగ్గరకు తీనివి తీసుకుని వచ్చిన తరువాత, ఇంటువంటి వివరాలు అన్నీ సమగ్రంగా

చదివి దాదాపు 1000 Cut Motions రూపంగా అదికాదు, - దీకాదని చెప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చిన తరువాత sanction అయినటువంటి బడ్జెట్ మనదీ, దాన్ని అమలు జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మా ముందు పెడుతోంది, లేక పోతే ప్రజలకు మీకు ఈ సంవత్సరానికి యీ కాలువ వేస్తాం, యీ రోడ్డు వేస్తాం, ఈ బిల్డింగు కడతాం, యీ స్కూలుపెడతాం అని చెప్పి బడ్జెట్ లెక్కలలో చూపిస్తున్నారు. కాని అవేమీ జరగకుండా వాటిలో కొన్ని తీసుకోవడం, కొన్ని మానెయ్యడం, 10,000 రూపాయలు sanction అయినదానికి 1,000 రూపాయలు ఖర్చు పెట్టడం, మిగిలిన డబ్బు ఖర్చు పెట్టకుండా కొత్త స్కీములు ప్రారంభించి వాటికి ఖర్చు పెట్టడం అనే పద్ధతిలో ఈ బడ్జెట్‌ను అంతా పేళాకోళం క్రింద చేయడం తప్పితే, శాసన సభవారు చేసిన తీర్మానానికి ఏమీ విలువ లేకుండా చేయడం తప్పితే ఈ 700 పేజీల బడ్జెటుకు అర్థం ఏమి లేదనే పరిస్థితి మాత్రం మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. బడ్జెట్‌లో చూపించిన రకంగా వివిధ items కోసం, వివిధ డిమాండ్స్ క్రింద, వివిధ గ్రామాల్లో, వివిధ తాలూకాల్లో ఇంతఖర్చు పెడతామని చెప్పితే, అదేరకంగా ఖర్చు పెట్టాలని sanction చేశాం. అట్లు ఖర్చు పెడితే మరల ఈ కొత్త స్కీములకు డబ్బు ఎక్కడ నుంచి మిగులుతుంది? ఏదైనా ప్రత్యేక కారణం చేత ఖర్చు పెట్టక పోతే ఇదుగో ఫలానా items కు ఖర్చుపెట్టలేక పోయాం, యీ కారణాలచేత ఖర్చుపెట్టలేక పోయాం ఆ డబ్బు మిగిలింది, అని next year Budget లో చెప్పకోవలసి వుంటుంది గాని, దాంట్లో మిగులుతుంది కాబట్టి దాంట్లో ఖర్చు పెడతాం అనే పద్ధతి చూస్తే ప్రతి దాంట్లో కూడా మిగిల్చి కొత్త స్కీములు మంత్రివర్గానికి ఎపుడు ఇష్టమైతే అప్పుడు ఖర్చు పెట్టే పద్ధతిచూస్తే యీబడ్జెటునంతా కేవలం మాటల వరసకు ఏదో pass చేశాం అని పెద్ద ప్రజా ప్రతినిధులమని చెప్పకోడానికేగాని లేకుంటే నిరుపయోగం అవుతుంది. అన్ని రాష్ట్రాలలో యిదే సాంప్రదాయం వున్నదని మంత్రిగారు సమాధానం చెబుతారేమో తెలియదు. అన్ని రాష్ట్రాల్లో ఇదే సాంప్రదాయం అయినట్లయితే ఇది చాల చెడ్డ సాంప్రదాయం, బడ్జెట్‌కు విలువ లేకుండా చేస్తున్న సాంప్రదాయం. ప్రజలకు ఒక రకంగా మనం అబద్దాలు చెప్పే స్థితికి వస్తున్నామన్నమాట. బడ్జెట్‌లో ఫలానా గ్రామంలో ఫలానాపని యీ సంవత్సరం జరుగుతుంది దానికింత డబ్బు కేటాయించబడింది అని మాత్రం ఇక్కడ వివరాలున్నాయి. మేము శాసనసభా ప్రతినిధులుగా బడ్జెట్‌లో యీ సంవత్సరం ప్రభుత్వం ఇంత sanction చేసింది కొంతవరకైనా పని జరుగుతుంది అని అక్కడ ప్రజలకు చెబుతాము. ఆ పని అక్కడ ఎత్తుకోలే ఇప్పుడు శ్రీ యన్. వి. కె. ప్రసాదుగారు మాట్లాడుతూ లక్కారం చెరువు కోసం మూడేళ్ళనుంచి డబ్బు sanction చేస్తున్నారు, పనేమీ జరగడం లేదన్నారు. అదంతా Irrigation Department లో మిగిలి వుంటుందా? ఇంకేదో స్కీమును ఖర్చు పెడుతున్నారు. అందుచేత మొట్టమొదట బడ్జెట్ తయారు చేసేటప్పుడే మనకున్న staff ను బట్టి అక్కడున్న ప్రజల అవసరాలను బట్టి ఈ స్కీమును మేము ఈ సంవత్సరం పూర్తిచేస్తాం పూర్తిచేయడానికి ప్రయత్నిస్తాం. ఇంతవరకు పనిచేస్తాం, దానికింత డబ్బు కేటాయించాం అని దాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నించాలి గాని ఏదో మా యిష్టం వచ్చిన కొత్తస్కీములు తీసుకుంటామంటే మాత్రం అది నిరుపయోగ మవుతుంది. అందుచేత యీ new surveys కొన్ని ప్రత్యేక అవసరాలు కల్గినపుడు ప్రారంభించవలసి వుంటుంది. దానికి కావలసిన [illegible]

డబ్బు కోసం ఎక్కువ పన్నులు వేస్తారా? పన్నుల బిల్లులు ప్రతి నెలా వస్తూనే ఉన్నాయను కోండి లేక పెద్ద ఉద్యోగస్తుల జీతాలు తగ్గించి ఆ డబ్బు దానికి ఖర్చు పెడతారా? లేక ఇది వరకు చేసిన ప్రతిపాదననుంచి ఫలానా వాటికి మేము ఖర్చుం పెట్టం—ఖర్చు పెట్టడానికి సాధ్యం కాదు, అనేటటువంటి ప్రతిపాదన రావాలి గాని, ఏదో Constitution లో రాసి వున్నారు కాబట్టి Supplementary Grants కు ఏదో ఆమోదం పొందాలి. కాబట్టి యీ సప్లిమెంటరీ గ్రాంట్సు అసలు ఈ Budget Grants ఆ రీతిగా చేసే ప్రజాతంత్ర పరిపాలనసేది నామ మాత్రంగా చేయడం క్రిందనే అవుతుంది గాని వేరు కాదు. అసలు దేనికైనా అర్థం మూలం అనుకుందాం దానిమీద control ప్రజా ప్రతినిధులకు ఉన్న దనుకుందాం, ప్రజా ప్రతినిధుల ఆమోదం లేనిదే కొత్త పన్నులు కాని, కొత్త ఖర్చుగాని పెట్టకూడదనే ప్రజాతంత్ర సూత్రం అయినపుడు వారు చేసిన నిర్ణయాలను బట్టి దాఖలు చేసి వేరే కొత్త స్కీములు పెట్టి ఆమోదించమని అడగడం (మెజారిటీ వుంది కాబట్టి చేయవచ్చును) సరైన ప్రజాతంత్రం కాదు. బడ్జెట్ మీద, ప్రభుత్వ ధనం మీద ప్రజా ప్రతినిధుల కంట్రోలు లేకుండా చేసే పద్ధతి తప్ప వేరేమీ కాదు. ఈ విషయాన్ని మంత్రిగారు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను.

ఈ సందర్భంలోనే కొన్ని వివరాలు మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే దాని కొరకు లేదా కొండనుంచి సీలేరు దాక 17 లక్షల 30 వేల రూపాయలు ఖర్చు పెట్టి ఒక రోడ్డు వేయాల్సి ఉందని దానికి ఈ సంవత్సరం ఒక 100 రూపాయలు కాబోలు new surveys క్రింద ఖర్చు చేయ మన్నారు. నిన్ననే ప్రశ్నోత్తరాల సందర్భంలో మొత్తం మనకు విద్యుచ్ఛక్తి ఈ సంవత్సరం 6 కోట్ల చిల్లర కేటాయించడం జరిగినట్లు దానిలో ఒక కోటి రూపాయలు తగ్గించుకోమని కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చినట్లు, దానిని గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్లు చెప్పారు. మొత్తం పంచవర్ష ప్రణాళికలో కొన్ని స్కీములు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం అంటోంది. అన్నిటిలోనూ, యీ సీలేరు ప్రాజెక్టుకు విదేశాలనుంచి యంత్ర సామగ్రి రావలసిన అవసరం వుంది. కనుక ఆ స్కీమును అయిదు ఏళ్ళలో తీసుకునే దానికి అవకాశం ఉన్నప్పుడే తీసుకోవాలి, లేకపోతే ఈ preliminary works క్రింద 5 సంవత్సరములు కాక పోయినా, 6 సంవత్సరములో, 7 సంవత్సరములో ఏదో ఒక ఆరు నెలలు అటో ఇటో లేకపోతే సంవత్సరం అటో ఇటో ఒక ప్లాన్ వుండాలి. అదేమీ లేకుండా 17 లేక 17½ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రోడ్డు వేసి తరువాత 5 సంవత్సరములకు గాని అక్కడ పని ప్రారంభించకుండా ఉన్నట్లయితే ఈ రోడ్డు ఒకరకమైన un-productive ఖర్చు క్రింద అవుతుంది గాని వేరే కాదు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అనేక కాలువలు వస్తాయంటున్నారు. వాటిని ఎలాగైనా వరి ముందు పూర్తి చేస్తే ఉత్పత్తి పెరిగే లాభం వుంటుంది. అంతేకాని, ఇడపుడంలోనుంచి ఒక రోడ్డు వేస్తే దానివల్ల వచ్చే ప్రయోజనం ఏమిటో అర్థం కాదు. అవసరం వస్తే కట్టాలని ప్రభుత్వం అంటూవుంటుంది. అటువంటప్పుడు ఈ రోడ్డు వేస్తాం అని కొత్త స్కీము క్రింద దబ్బు sanction చేసుకోవడం ఏరీతిగా [illegible] అవుతుందో మంత్రిగారిని అడిగెందుకు కోరుతున్నాను. [illegible]

కాలేదు. అసలు ప్రారంభం అవుతుందో లేదో తెలియదు. రెండవ ప్రక్క కె. సి. కెనాలు ఒకటుంది, కృష్ణాబ్యారేజి ఒకటుంది. దాదాపు స్కీము పని పూర్తిచేశాం కాని అదనంగా వచ్చేనీటిని ఉపయోగించుటకు కావలసిన పంట కాలవలు కోసం డబ్బు ఖర్చు పెట్టడానికి తయారౌతున్నాం.

ఆ స్కీమ్సుకు కొన్ని కొన్ని sanction అయినవాటికికూడా డబ్బు ఖర్చు పెట్టడంలేదు. ఇపుడు కృష్ణాబ్యారేజి క్రింద 2, 3 పద్దులు మాత్రం చెప్పారు. అక్కడున్న ఇంజనీర్లు చెప్పేది కానీ, ఇదివరకు ప్రభుత్వం sanction చేసిన స్కీములు కాని, మొత్తం 125 schemes పూర్తిచేస్తే అదనంగా వచ్చే నీరు లక్ష ఎకరాల భూమి సాగుకు ఉపయోగించగలం. ఈ కృష్ణా బ్యారేజీకోసం 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసినాము. కె. సి. కెనాలు క్రింద 4 కోట్ల రూపాయలు కేటాయించి పూర్తిచేద్దామనుకున్నాము, కాని యీ సంవత్సరం వర్షాల తక్కువవల్ల నీరు మాత్రం చాలడం లేదు. ఇదివరకటి ప్రాంతం అంతా ఎండి పోతోందని అనేక వార్తలు, మహజర్లు, టెలిగ్రాములు వస్తున్నాయి. దానికి కారణం ఇర్రిగేషను మంత్రిగారు విచారిస్తారనుకోండి. ముఖ్యమంత్రిగారుకూడా వెళ్ళివిచారించాలి. నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన నీరు సప్లయి కాకపోవడం విచారకరం. ఈ రోజు Estimates Committee Report లో ఉన్న విషయం మీ దృష్టికి తీసుకు రావలసివుంది. నాలుగు కోట్లు ఖర్చుపెట్టి ముందు సిమెంటు చేసి నీరు వదలడం మంచిదే కాని దానికి కావలసిన నీరు కొద్దో, గొప్పో వెంటనే పారుదల అయ్యే దానికోసం శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది. ఈరోజున కూడా కృష్ణా కెనాలు, K. C. Canal లలో గత సంవత్సరం కంటె నీరు తక్కువ వస్తున్నది. పంటలు పాడయే దానికి నీరు ఎట్ల కారణమవుతోంది. వర్షాలు లేక పోవడం కూడా ఒక కారణమే. దాని క్రింద ఉన్న పంట కాలవలకు సరైన మరమ్మత్తులు లేవు. తవ్వవలసిన క్రొత్త కాలవలు త్రవ్వ లేదు. కాబట్టి పంటలన్నీ పాడైపోతున్నాయి. వాటికేమన్నా డబ్బు చేశారా అంటేలేదు. ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు పెడుతోంది. కాని సవ్యంగా ఖర్చు పెట్టడం లేదు. కాగితాలమీద మాత్రం క్రొత్త స్కీములు వేస్తున్నామని చూపిస్తున్నారు. కాని పని మాత్రం జరగడం లేదు. డబ్బు ఆ విధంగా దుర్వినియోగం అవుతుందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

రూ. 10,300 తో కేంద్ర ప్రభుత్వం అఖిలభారత సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసింది. దానికి అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ఏర్పాటైంది. దానిలో గల లోటుల విషయంలోకి నేను పోదలచు కోలేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 10,300 రూ. ఆ కేంద్ర ప్రభుత్వమే ఎందుకు భరించకూడదు? అఖిల భారత సాహిత్య అకాడమీ ఉద్దేశ్యం ప్రకారం భారత దేశంలో వివిధ భాషలు అభివృద్ధి చేయవలసి వున్నది. భారతదేశ పరిపాలన భాషగా హిందీని చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతున్నదో, దానిలో కొంత అయినా రాష్ట్రములలో ఆ రాష్ట్ర భాషను పరిపాలన భాషగా చేయటానికి ఖర్చు పెట్టడము లేదు. సాహిత్య ఎకాడమీ అనేది భాషను అభివృద్ధి చేయటానికి క్రొత్త క్రొత్త పుస్తకాలను ప్రచురించటానికి ప్రోత్సాహము ఇవ్వాలి. తెలుగు భాషకు గాని ఉర్దూ భాషకు గానీ కేంద్ర ప్రభుత్వం హిందీకి ఇచ్చే ప్రోత్సాహము ఇవ్వటము లేదు. బాధకరమైన పన్నులు కేంద్ర ప్రభుత్వం వారి చేతులలో వుంచుకొని మన భాషను మనమే అభివృద్ధి చేసుకోవాలంటే అది మనకు సాధ్యమయ్యేది కాదు

ఈ ఖర్చు మీారే న్యాయంగా పెట్టుకోవాలని మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి నచ్చ చెప్పాలి. ఆ విధంగా నచ్చచెప్పి, దేశ శ్రేయస్సుకు, దేశాభివృద్ధికి ఏ రాష్ట్రములో ఆ రాష్ట్ర భాషను ప్రోత్సహించాలని ఈ ప్రభుత్వం కేంద్రానికి చెప్పిందా అని నేను మంత్రి వర్గాన్ని అడుగు తున్నాను.

ఎర్రగడ్డ హాస్పిటల్ కు క్రొత్త కప్పులు వేయటానికి 2 లక్షల 56 వేలు కేటాయించారు. అక్కడ వానకాలములో వర్షం కురిసి, ఎండా కాలములో ఎండ వస్తూ రోగులు వుండటానికి వీలు లేకుండా వుంది. అందుచేత పాత కప్పులు తీసి క్రొత్త కప్పులు వేయటానికి 2,56,000 రూ. కేటాయించారు. ఆ డబ్బు దానికి సరిపోదని తెలుస్తుంది. అయినా ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టబోతున్నారని ప్రశ్నిస్తే వెయ్యిరూపాయలని చెప్పారు. అత్యవసర పనులను త్వరగా చేయవలసి వుంటుంది. కాని అలా చేయకుండాఆ వచ్చే ఆరు నెలలకు వేయిరూపాయల ఖర్చు చేస్తామని చెప్పటం సమంజసముగా లేదు. ఎప్పుడు, ఎక్కడ, ఏది అవసరమో అది వెంటనే చేయటానికి ప్రభుత్వము పూను కోవటములేదు. మొత్తము బడ్జెటులో ఎన్ని స్కీములు బుట్టదాఖలు అయినవో డిమాండ్లు వచ్చినప్పుడు తెలుస్తాయి. అప్పుడు వాటి గురించి ప్రతి శాసన సభ్యుడు ప్రశ్నించగలడు. ఎర్రగడ్డ హాస్పిటల్ కు 2,56,000 లు శాంక్షను చేసి వేయి రూపాయలు ఖర్చు పెడుతున్నారంటే ప్రభుత్వం శాక్షన్ చేసేదానికి ఖర్చు పెట్టేదానికి ఏమీా సంబంధంలేదు. ఏది ముందుగా అవసరమో ఆలోచించటంలేదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—సంవత్సరమునకు వేయి రూపాయలే ఖర్చు పెట్టాలని ఉద్దేశ్యం కాదు. Contingency Fund నుండి 1,000 రూపాయలు advance ను వారు కోరారు. మొదట ప్రతి హాస్పిటల్ కు, ఉస్మానియాకు, K.E.M. హాస్పిటల్ కు కూడా గ్రాంటు చేశాము. ఈ ఎర్రగడ్డ హాస్పిటల్ కు ఖర్చుచేసేది 1,000 రూపాయలు కాదు. ఇంకా ఎక్కువ ఖర్చు పెడతారు. ముందు Contingency Fund నుంచి 1,000 రూ. లు advance ఇవ్వమని కోరారు.

శ్రీ పి. సుందరయ్య :—ఎక్కువ ఖర్చుపెడితే చాలా సంతోషము. ఇది "New service" అన్నారు. దీనికి 2 లక్షల 56 వేలు శాంక్షన్ చేసినా, ఇప్పుడు ఖర్చుచేయటానికి Contingency Fund నుంచి 1,000 రూపాయలు ఇచ్చామంటున్నారు. Token money అయితే 100 అడగాలికదా. ఈ 6 నెలలలో వేయి రూపాయలకంటె ఎక్కువ ఖర్చు చేయ లేమని మంత్రులు అనుకొంటున్నారా? New service క్రింద వేయి రూపాయలు, సప్లి మెంటరీ గ్రాంటు క్రింద 1958 మార్చి ఆఖరుకు సరిపోతుందనే దీనిని పాస్ చేస్తున్నారా? అని అడుగుతున్నాను. ఏ క్రొత్త సర్వీసులో అయినా "6 నెలలలో ఇంత ఖర్చుపెట్టబోతున్నాము దాని అవసరం ఇది కనుక అదనంగా ఇంత ఖర్చు పెట్టబోతున్నాము", అనే వివరాలు చెప్పలేదు.

Small savings కు లక్ష రూపాయలు ప్రభుత్వం కోరుతోంది. నేను దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. పంచవర్ష ప్రణాళికను జయప్రదముగా నడిపించటానికి, అభివృద్ధి కార్యక్రమములకు డబ్బు కావలసిన అవసరంవుంది. [illegible] ఇష్టపూర్తిగా [illegible] రూపంలో ప్రజలు [illegible] వచ్చును. కాని ఇది small savings అని చేస్తున్నారు కాని ఇది small savings క్రింద [illegible] Compulsory savings

క్రింద కనబడుతోంది. తక్కువ ఆదాయం వచ్చే వారినుండి కూడా వారి ఖర్చులుపోను మిగిలినది, దేశాభివృద్ధి కొరకు అనిచెప్పి ఈ రకమైన 'పన్ను' వసూలు చేయటానికి ఈ ప్రభుత్వం పూను కొంటున్నది. ఈ విధంగా వసూలు చేస్తున్నారని అనేక తాలూకాలనుండి, జిల్లాలనుండి రిపోర్టులు వస్తున్నవి. పేదలమీద దౌర్జన్యాలు జరుగుతున్నాయి. తమ తమ నియోజక వర్గములలో జరుగుతున్న గొడవలు, ఏ విధముగా నిర్బంధముగా వసూలు చేస్తున్నది ప్రతి శాసన సభ్యుడు వివరంగా తెలియ చేయగలడు. ఈ విధముగా నిర్బంధముగా వసూలు చేయటం ఆపు చేయాలని మంత్రిగారికి చెబుతున్నాను.

రూపాయి శిస్తు కడుతుంటే 0–12–0 కట్టమని కొన్ని స్థలములలో, ఎంతశిస్తు కడుతుంటే అంతసొమ్ము కట్టమని మరికొన్ని స్థలములలో అడుగుతున్నారు. ఈ తాలూకాలో 4,00,000 రూపాయలు Land Revenue కడుతున్నారు కాబట్టి అంతడబ్బు మీరు కట్టాలని నిర్బంధం చేస్తున్నారు. కోఆపరేటివ్ ఆఫీసుకు వెళ్ళినా, ఏడిపార్టుమెంటుకు వెళ్ళినా ఈ small savings కు ఎంత ఇస్తారు? ఇవ్వకపోతే పనిజరగదు, అని చెప్పటము జరుగుతోంది. ఇవ్వగలిగిన వారినుండి, డబ్బువున్న ధనికులనుండి నిర్బంధముగా వసూలు చేయవచ్చును. దానికి నా అభ్యంతరములేదు. "మీరు నెలకు వేయి రూపాయలకంటే ఎక్కువ ఖర్చు పెట్టకూడదు. మిగిలినది మేము స్వాధీనము చేసుకొంటున్నాము" అని లక్షలు, కోట్ల డబ్బుగల వారికి ఈ ప్రభుత్వంచెప్పి, దానికి అవసరమైన చట్టం చేయమని నేను అడుగుతున్నాను.

ఒక ప్రక్కన వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్నాయి. రైతుల దగ్గర నుంచి పన్నుల్ని వసూలు చెయడమే కాకుండా నిర్బంధపు వసూలు కూడా ఆరంభించినట్లైతే ప్రణాళిక జయప్రదంకాదు. ప్రభుత్వోద్యోగుల సహాయంతో ధనం వసూలుచెసుకో వచ్చును, నిర్బంధంగా వసూలు చెయాలని ప్రభుత్వం పూను కొంటే కొన్ని లక్షల రూపాయలు వసూలు చేయడం ఏమంత పెద్ద కష్టమైన పనికాదు. కాని ఆరకంగా వసూలు చేసిన డబ్బుతో ప్రజలసహాకారం లేకుండా ప్రణాళికలన్నీ జయప్రదంగా సాగుతాయనుకోవడం చాలా పొరపాటువుతుంది. ఈ Savings Certificates విషయం వచ్చే టప్పటికి రైతులు ప్రభుత్వోద్యోగుల ఒత్తిడికి తట్టుకో లేక ఏ భూస్వామి దగ్గరనో, షావుకారు దగ్గరనో ఎక్కువ వడ్డీకి అప్పుతీసుకువచ్చి ప్రభుత్వానికి చెల్లించి వారిచ్చేసర్టిఫికేట్లను తీసుకపోయి తాము కట్టిన డబ్బుకంటె 10,20 రూపాయలుగా తగ్గించి అమ్ముకోవడం జరుగుతున్నది.

డా॥ బి. గోపాల రెడ్డి :— Certificates అమ్మడానికి లేదా?

శ్రీ డి. సుందరయ్య :—ఇదివరకు జరిగింది ఇప్పుడు కూడా జరుగుతూ ఉంటుంది. ఆ 0 8 0 కంటె ఎక్కువ వడ్డీ తీసుకో కూడదని మనకు చట్టం వున్నది. అయితే, ప్రజలంతా అ. 0 8 0 వడ్డీకే తీసుకొంటున్నారా? తీసుకో కూడదని మనం చెప్పడంలేదు. అలాగే సర్టిఫికేట్లను అమ్మడానికి వీలు లేదని ఆ ప్రభుత్వం వారు చెప్పవచ్చు. కాని నిర్బంధంవల్ల ప్రభుత్వానికి డబ్బు కట్టిన ప్రజలు మార్వాడీ దగ్గరో అప్పులు ఇచ్చిన షావుకారిదగ్గరకుపోయి [illegible] ప్రభుత్వానికి రూ. 100 లు కట్టాము. 3, 4 ఎండ్లలో వస్తుంది. ఆ వడ్డీ అంతా [illegible] [illegible] మాత్రం 60, 70 రూపాయలు యిమ్ము. అవి తీసుకోడానికి ఏచట్ట [illegible]

ఆక్షేపిస్తుందా? 100 రూపాయలు నిర్బంధం వల్ల ఎక్కడో అప్పు తెచ్చి కట్టినాడు. ఇంకా ఇతర ఖర్చులకు కావలసి వుంటుంది కాబట్టి ప్రభుత్వంవారిచ్చిన note తీసుకువెళ్ళి 60, 70 రూపాలు యివ్వండి అనితీసుకొనే దురవస్థ చాలా మందికి కల్గుతున్నది. అందువల్ల ఈ నిర్బంధ వసూళ్ళు ఆగిపోవాలి. దాని వల్ల ప్రణాళిక జయప్రదంకాదు. ప్రణాళికను జయప్రదం చేయడానికి ఎక్కువ డబ్బున్న వారిమీద పన్నులు వేసినట్లయితే మేమంతా బలపరుస్తాము.

గత బడ్జెటు సమావేశంలో మేము ఈ విషయాలను చెప్పినప్పుడు "మీ దృక్పథం మీది, మా దృక్పథం మాది, అధికారంలో వున్న పార్టీమాది, ప్రతి పక్షంలో వున్నపార్టీ మీది, అందుచేత మీధోరణి మీరు, మాధోరణి మేరు, మనమిరువురం కలసి చర్చించి ప్రణాళికకు కావలసిన డబ్బుసేకరించుటలో ఏకాభి ప్రాయంరాదు." అని ఆర్థిక శాఖా మంత్రిగారు అన్నారు. పైగా "కమిటీలు వేయటం అనవసరం; మేము చేసే పనులు మేము చేస్తుంటాము; మీరు చేసుకొనేది చేసుకోండి" అని స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్షంవారు పెద్ద వాళ్ళనుంచి వసూల చేయమని ఎప్పుడు చెబుతారు అని వేళాకోళన చేస్తున్నారు. పెద్ద వాళ్ళంటే లావు—పొడుగు అని కాదు మాదృష్టిలో, బాగా ఆదాయం వచ్చేవారు. వారిమీద పన్నులు వేయాలంటే "బాగా ఆదాయం వచ్చేవారు ఎంతోమందిలేరు. వారి మీద ఎంత వేసినాఅక్కే ఆదాయంరాదు. అందు. చేత చిన్నవారందరిమీద తలోకాస్త వడ్డిస్తాము, అప్పుడే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది అంటున్నారు. 100 రూపాయల లోపు ఆదాయం వచ్చేవారిపై అదనంగా పన్నులు వేయకండి, ఇప్పుడు వేసినపన్నులచే వారు చాలా బాధలు పడుతున్నారు. ఇంకావేసినట్లయితే మూలిగే నక్కమీద తాటిపండు పడిన విధంగా వుంటుంది. వారిమీద యింకా అదనపు పన్నులు, నిర్బంధ పన్నులు వేస్తేన్యాయంగా ఉంటుంది. ఉపయోగంకూడా ఉండదు. ప్రజల సహాకారం ఏ మాత్రం లభించదు. సామాన్య ప్రజలందరిపై పన్నులు పడే ప్రణాళిక అయితే మాకు అసలా ప్రణాళికతో వద్దు" అని ప్రజలు అనడానికి సందేహించని ప్రతివస్తుంది. అందువల్ల కేవలం డబ్బు వున్నవారిమీద, భరించ గలవారిమీద మాత్రము అదనపు పన్నులు వేసి ప్రణాళికను జయప్రదంగా చేసుకోడానికి పూనుకోవలసి వుంటుంది. ఇవి "నిర్బంధ వసూళ్ళు" అని ప్రభుత్వం అనుటలేదు కాని ఆచరణలో మాత్రం అవినిర్బంధ వసూళ్ళే, రెవిన్యూ బోర్డు మెంబరు దగ్గరనుంచి—గ్రామ మున్సబువరకూ రెవిన్యూ బోర్డు మెంబరుగారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారు తహశీల్దారుకూ, ఆ తహశీల్దారు గ్రామ మున్సబుకూ హుకుం జారీచేస్తారు. డబ్బు గలవారు, పలుకు బడి గలవారు ఈ అధిక పన్నులనుండి ఎట్లాగో తప్పించుకొంటూ వేస్తుంటారు ఆఖరికి పేదప్రజల దగ్గరనే వసూలు చేస్తున్నారు. వారు మల మల మాడిపోయే స్థితి ఏర్పడు తున్నది. అందువల్ల ఈ నిర్బంధవసూళ్ళను వెంటనే మాన్పించుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ, నేను ముగిస్తున్నాను.

*డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అధ్యక్షుడా, ఈ సప్లిమెంటరీ డిమాండు అసలు విషయాన్ని ఎవరూ కూడా అక్కే వ్యతిరేకించలేదు. మొత్తం మీద [illegible] యున్నది. "గవర్నరుగారి ఉపన్యాసం ఉన్నట్లయితే మేము మా స్థానిక విషయాలను [illegible] అవకాశం ఉండేది, ఆ ఏర్పాటు లేకపోయింది, [illegible] తాము, అది న్యాయమో, అన్యాయమో [illegible] శ్రీ [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] వస్తే. ఇంతకుముందు, [illegible] [illegible] [illegible] [illegible] కి శివరాత్రిలో [illegible] ప్రస్తావించడం ఆ విషయాలు [illegible] చర్చ జరిగేవి. ఇప్పుడు అట్లాకాకుండా, బడ్జెట్‌లో చెప్పిన విషయాన్ని—ఏపనులు చేశారో, [illegible] చేస్తారో, [illegible], శాఖలు, వస్తువులు మొదలైన విషయాలన్నీ చర్చిస్తున్నారు. [illegible] baby moon అంటున్నాము. అట్లాకాకుండా baby budget [illegible] [illegible] అన్ని విషయాలూ ఇక్కడ చర్చించుకోవడం అంత సరైన పద్ధతి కాదనుకుంటున్నాను. [illegible] విషయాలమీద చెప్పవచ్చు. సుందరయ్యగారు 'సాగిలేరు' విషయం చెప్పారు. [illegible] [illegible] [illegible] విషయం. ఈనాడు జరిగిన చర్చలనుబట్టి అసలు విషయాలను ఎవ్వరూ వ్యతిరేకించలేదు. ఏమీ ఆక్షేపణ చెప్పలేదు. నిర్బంధంగా వసూలు చేస్తున్నారని, ఇంకా prohibition విషయాలపై చర్చలు జరిగాయి. దీనివల్ల మరేమీ ఫరవాలేదు. ఏదో సభ్యులు చెబుతున్నారు. దానికి సంబంధించినంతవరకూ సమాధానం చెబుతాను. ఇంక general విషయాలపైన సమాధానం చెప్పడానికి వీలుంటే చెబుతాను. కాని ఇది న్యాయంగా లేదని [illegible]. ఈనాడు ఈ సప్లిమెంటరీ డిమాండుపై జరిగిన ప్రస్తావనకు సంబంధించి ఇంతవరకూ ఏలాంటి వ్యతిరేకతాలేదు. అందరూ కూడా ఆమోదించారు. ఇంక [illegible] జనరల్ విషయాలకు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

ఈనాడు ఈ సేవింగ్సు విషయంలో నిర్బంధంగా వసూళ్లు జరుగుతున్నాయని వెంకట [illegible] రాజుగారు, సుందరయ్యగారు కూడా చెప్పారు. నిర్బంధంగా వసూలు చేయాలనేది ప్రభుత్వోద్దేశంకాదు. కాని మనకు 9 కోట్ల రూపాయలకు పైగా కావలసి యున్నది. ఇందులో 5 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకుందామని గత బడ్జెట్ సమావేశంలో అనుకున్నాము. National Savings ఇంచుమించు 6 కోట్ల రూపాయలు వస్తుందనుకున్నాము. ఈనాడు 9 కోట్ల రూపాయలు వసూలు చేస్తేనే కాని 6 కోట్ల రూపాయలురావు. కాబట్టి 9కోట్ల రూపాయలు ఇప్పుడు వసూలుకావాలి. ఇందులో ఎవ్వరికీ ఏలాంటి బేదాభిప్రాయంలేదు. అందరూ ఆమోదిస్తారనే ఆశిస్తున్నాను. మరి ఈ 9 కోట్లు వసూలు చేయడం ఎట్లా?

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:—వాలంటరీ (voluntary) గానా, ఎట్లాగైనా వసూలు కావాలంటారా?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—9 కోట్ల రూపాయలు కావాలి మనకు. ఎట్లా వసూలు చేయాలనేది చెప్పవలసి ఉంది.

శ్రీ పి. సుందరయ్య:—నిర్బంధంగా అయితే ఈ 9 కోట్ల రూపాయలు వసూలు చేయడానికి మేము వ్యతిరేకులం.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—నిర్బంధంకాదు. ఇంతకుముందు బడ్జెట్ సెషనులో కూడా నేను అందరు శాసన సభ్యులకు ఈ విషయాన్ని గురించి చెప్పాను. ఈ విషయంలో సహాకారం చేయవలెనని కూడా కోరినాను. మీ మీ జిల్లాలలో మీ స్థానిక నియోజకవర్గములలో పని చేస్తేనేగాని 9 కోట్ల [illegible] పాయలు వసూలుచేయడం కష్టమని చెప్పాను. మన ప్రజలకు

ఇంకా పొదుపు చేసుకోవడం, పొదుపుచేసి గవర్నమెంటుకు ఇవ్వడం అనే అలవాటులేదని, కాబట్టి ప్రొహిబిషను కూడా సహాకారం చేయవలెనని నేను ఒక విజ్ఞప్తిచేసి ఉన్నాను. ఆ విజ్ఞప్తి ఏమి అయినదో నాకు తెలియదు. కాని ఈనాడు ఆ విజ్ఞప్తిని నాకు మరల జ్ఞాపక చేస్తానేమో. ఏ ఉద్దేశ్యంతో ముందుగానే ప్రతివాళ్ళూ కూడా నిర్బంధం అయిపోతున్నది, ఈ నిర్బంధ విధానం మీరు రద్దుపరిస్తేనేగాని అసలు ఏమి జరగదు, అసలు ఈ 9 కోట్ల రూపాయలకి మేము వ్యతిరేకిస్తామనే మాటగా చెబుతున్నారు. ఈ మొత్తం మనకు కావాలి. నిర్బంధంగా వసూలు చేయవలెననే ఉద్దేశం మనకులేదు. నిర్బంధం లేకుండా ఈ 9 కోట్ల రూపాయలు, వచ్చే 3, 4 మాసములలో ఎలా వసూలు చేయగలము అనే విషయాన్ని ఆలోచించుకోవలసి ఉన్నది. ఈ విషయమై ఏమైనా చెబుతారేమోనని అంటే శ్రీ శంకరయ్యగారు మామూలు పాతపాటే చెప్పినారు. ఎవరో కలవాళ్ళు స్వర్గలోకములో నున్నారు. వాళ్ళందరి దగ్గరనుంచి వసూలు చేయండి, అప్పుడు మేము ఆమోదిస్తాము, మేము సపోర్టు చేస్తాము, లేనివాళ్ళ దగ్గరనుంచి వసూలు చేయకూడదు అనేమాట వారు చెప్పినారు. ఉన్నవాళ్ళమీద ఈనాడు సెక్స్‌టాక్స్, ఎక్స్‌పెండిచర్ టాక్సు, ఇన్‌కం–టాక్సు వేస్తున్నారు. ఇండియా గవర్నమెంటువారు పన్నుల మూలకంగా వాళ్ళదగ్గరనుంచి వసూలు చేస్తున్నారు. కాబట్టి ఈనాడు ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు అనేటటువంటి మాటకాకుండా ప్రజలందరు అనేక విషయములు కోరుతున్నారు. కాబట్టి మనము ప్లానులోని పథకములు జయప్రదముగా నిర్వహించుకోవాలనే దీక్ష వహించాము. కాబట్టి ఈ డబ్బు వసూలు చేసుకోవాలి. మనకు రెవిన్యూ డెఫిసిట్ కూడా చాలా ఉన్నది. అందులో ప్లాను నిమిత్తం బ్రహ్మాండమైనంత ఖర్చు మనము పెట్టుకుంటున్నాము. డ్రాఫ్ట్ లేకుండా దీనిని సాధిస్తామనే మాటలేదు. 35 కోట్ల రూపాయల ఖర్చుకాగాను భారత ప్రభుత్వ వారు 16 కోట్ల రూపాయలకు పైబడి ఇస్తామని చెబుతున్నారు. తక్కినది మనం కూడా మన రెవిన్యూలనుంచి, మన స్మాల్ సేవింగ్సులోనుంచి మనము సంపాదించిన ద్రవ్యాన్నిబట్టి ప్లాన్ జయప్రదము కావలసి ఉంటుంది. అటువంటి పరిస్థితులలో పన్నులు వేయవద్దని చెప్పడం సమంజసం కాదు. పోనీ, స్మాల్ సేవింగ్సు వసూలు చేసుకొందామని అంటే మీ తహసీల్దారులు అందరూ కూడా మా ప్రజలను హింసిస్తున్నారు బాధిస్తున్నారు అని చెబుతున్నారు. మళ్ళీ ప్లాను జయప్రదము కాలేదు, ఈ పని కాలేదు, ఆ పని కాలేదు, ఫెయిర్‌ప్రైస్ షాపులు కావాలి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కావాలి అని చెబుతూ, పన్నులు వేయవద్దని, స్మాల్ సేవింగ్సు వసూలు చేయవద్దని అంటే ఒక రకమైనటువంటి స్తంభన ఏర్పడుతుంది. ప్రభుత్వానికి కాని, ప్రజలకుకాని ఇది క్షేమకరముకాదు. ఈ డబ్బు ఏదో వార్ ఫండు కలక్షన్స్ వలెగాని, లేక ఆరకాన్ ఫ్రంట్‌కు కావలెనని గాని వసూలు చేయడంలేదు. చిన్నచిన్న రైతులు కూడా పొదుపు చేసుకోడానికి అవకాశం ఉన్నది. ఎన్ని చెప్పినప్పటికి ఈనాడు నాకు వచ్చేటటువంటి సినిమా లెఖ్ఖలనుగాని బస్‌లలో ప్రయాణంచేసే వాళ్ళ సంఖ్యను బట్టిగాని, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు వెళ్ళేవారి వాళ్ళ ఖర్చులను కొంత పొదుపుగా చేసుకుంటే లాభదాయకంగా ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య :—అన్నం తినేవాళ్ళ లెక్కలు కూడా తీసుకుంటే బాగుంటుంది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—అన్నం తినని వాళ్ళదగ్గరనుంచి ఎవరూ స్మాల్ సేవింగ్సు అడగడంలేదు. ఉన్నవాళ్ళదగ్గరనుంచి, స్వామలు దగ్గరనుంచి వాళ్ళు చిన్నచిన్న ఖర్చులు కావచ్చు

ద్రవ్యాన్ని వాళ్ళు వృధాగా ఖర్చు పెట్టకుండా, మీరు టౌన్సుకు పోకండి, సినిమాలకు వెళ్ళకండి, వృధాగా బస్సులలో తిరగబోకండి, మీరు పొదుపు చేసుకొని కొంతమాకు ఇవ్వండి అదంతా కూడా మీకోసం ఖర్చు చేస్తామని చెబుతున్నామేగాని ఇంకొకటికాదు. ఎవరికోసం ఇస్తున్నారు ఈ అప్పులు ? ప్రభుత్వం యొక్క భవనముల కోసం ఇవ్వడంలేదు. మనకు అందునటువంటి ప్రణాళిక పెట్టుకొన్నాం. జయప్రదముగా సాధించవలెనసే దీక్షలో మనము పనిచేసుకుంటున్నాము. కాని ద్రవ్యములేకుంటే మాత్రం జరుగదు. అవసరమైతే పన్నులు వేసుకోవాలి. అవసరమైతే స్మాల్ సేవింగ్సు చేసుకోవాలి. అవసరమైతే ఖర్చులు తగ్గించుకోవాలని చెప్పాలి. మీరు పొదుపు తీసుకొని ప్రభుత్వమునకు కొంత అప్పు ఇవ్వండి అనేమాటగా మా తహసీల్దార్లు చెబుతుంటే దానికి కూడా ఆక్షేపణచేస్తూవుంటే ప్రభుత్వం ఎట్లా నడువవలెన్నో చెప్పవలెనని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ సుందరయ్యగారిని ఒక విషయం అడుగుతున్నాను. కలవాళ్ళు కానివ్వండి, లేనివారు కానివ్వండి "మీరు మాకు స్మాల్ సేవింగ్సు ఇవ్వాలి" అని అడిగితే ఇస్తారా? 10 మార్లు వెళ్ళి వాళ్ళను అడగవలసి ఉంటుంది. వాళ్ళ ఇండ్లకేవెళ్ళి మా తహసీల్దార్లు అడుగుతున్నారు అది మోరల్ పర్స్యుయేషన్ అని అంటున్నాను. ఓట్లు ఇవ్వడానికిగాను మనం కాంప్సు చేసుకొని పదే పదే వాళ్ళ ఇండ్లకు తిరుగుతున్నామే, డబ్బు ఖర్చు లేనటువంటి వోటు ఇవ్వమని పోలింగు స్టేషన్‌కు రమ్మని చెప్పడానికి పదేపదే పోతున్నామే, అటువంటి అప్పుడు మీరు పొదుపు చేసుకొని ఒక వంద రూపాయలు ఇవ్వండి, రూ. 1,000 లు ఇవ్వండి అని చెప్పడానికి తహసీల్దారు వాళ్ళ ఇండ్లకు వెళ్ళితే అది నిర్బంధము అంటే ఎలా 9 కోట్ల రూపాయలు కావలసి ఉన్నది. సెప్టెంబరు ఆఖరుకు మనకు 80 లక్షల రూపాయలు మాత్రమే వసూలు అయినది. జిల్లాల వారీగా లెక్కలు తెప్పించాను. సెప్టెంబరు ఆఖరు వరకు 20 జిల్లాలమీద, హైదరాబాద్ నగరంలో కూడా కలసి 80 లక్షల రూపాయలు మాత్రం వసూలు అవుతుంది. ఇంక అక్టోబరు, నవంబరు, డిసంబరు 3 మాసాలలో మనము 8 కోట్ల రూపాయలకుపైగా వసూలు చేసుకోవలసి ఉన్నది. ఇది వసూలు చేసుకోవడమా, లేదాఅనేది చెప్పాలి. లేకుంటే ఖచ్చితంగా "ఈ ప్లాను మాకు అవసరంలేదు, ఈవాడు మేము చేసుకోలేము, మా దగ్గర ద్రవ్యంలేదు" అని చెప్పండి ప్లానింగు కమీషన్‌కు వ్రాద్దాము అని చెప్పండి. ఎన్నో పనులు కావలెనని కోరుతున్నాము. ఎక్కువ పనులు చేయాలని కోరుతున్నాము.

చెరువులకుమరమ్మతులు చేయాలని అంటున్నారు. మా చెరువులు పదేండ్లనాడు తెగిపోయినవి, ఇంతవరకు మరమ్మతులు కాలేదు అని ఆక్షేపిస్తున్నారు. అయితే యీ పనులు చేయటానికి ద్రవ్యం వసూలు చేసుకోవాలి. "మీరు అప్పుచేస్తే ప్రయోజనంలేదు, మా షెడ్యూల్డ్ బ్యాంక్సువారు ఎవరూ మీకు సహాయం చేయరు. ఆ విధంగా వాళ్ళకు తాకీదులిచ్చాము, వాళ్ళు వాళ్ళ కెపాసిటీకి మించి అప్పు ఇస్తున్నారు కాబట్టి ఆ విధంగా చేయవద్దని అన్నాము" అని రిజర్వు బ్యాంకువారు అప్పుచేయవద్దని వ్రాస్తున్నారు. ఇక స్మాల్ సేవింగ్సు అయినా చేసుకుందాము అని అంటే దానికి కూడా ప్రతి పక్ష సభ్యులు ఆక్షేపణ తెలియ చేస్తున్నారు. పన్నులు వేసుకుందామన్నాకూడా ఆక్షేపణ చేస్తున్నారు. యీ పరిస్థితులలో ఏ ప్రభుత్వమైనా ఎట్లా నడుస్తుందో మనము కొంచెం ఆలోచించుకోవలసింది. ఏదో చెబుతున్నాను అనే విషయం కాదిది. కొంచెం

దీర్ఘంగా ఆలోచించుకోవలసిన విషయమిది. అందరం కలసి ఆలోచించుకోవాలి. ఇది కేవలం పాక్షికమయిన విషయం కాదు.

సీలేరు ప్రాజెక్టు విషయం సుందరయ్యగారు చెప్పినారు. "ఎప్పుడో రాబోతున్నది, అది వస్తుందో రాదో మాకు తెలియదు, దానికి ఈనాడు పది లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు వేయించ బోతున్నారు, ఇప్పుడు కృష్ణాబ్యారేజీ క్రింద కె. సి. కెనాలు క్రింద జరుగ వలసిన పనులు జరుగుట లేదు" అని వారన్నారు. జరుగవలసిన పనులంటే మనము వాటిని జరిపించుకో వచ్చు. మనకు వున్న ద్రవ్యాన్ని ఖర్చు పెట్టుకోవడానికి తగిన విధంగా పనులు చేసుకోవచ్చు. ఈనాడు సీలేరు ప్రాజెక్టు గురించి ఇన్‌వెస్టిగేషను చేసుకోవాలి. ఆ ప్రాజెక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కాకపోయినా తృతీయ పంచవర్ష ప్రణాళికలో నైనా చేర్చవలెనంటే ఇప్పటినుంచి ఇన్‌వెస్టిగేషన్ చేస్తేనే అది సాధ్యమవుతుంది. లేకపోతే తృతీయ పంచవర్ష ప్రణాళికలో కూడా అది చేర్చుకోబడకపోవచ్చు. కాబట్టి సీలేరు ప్రాజెక్టుకు సంబంధించిన ఇన్‌వెస్టిగేషను పనులు చేసుకోవలసియున్నది. ఆ ప్రాంతమంతా అరణ్యములతో నిండి యున్నది. అక్కడకు రోడ్లు వేస్తేనేగాని పనులు తొందరగా చేసుకోడానికి వీలులేదు. ఆఫీసర్లకోసం ఇళ్ళు కట్టుకోవాలి. ఇవన్నీ చేస్తున్నప్పుడు, "సీలేరు పని తరువాత చేసుకోవచ్చు, అది వస్తుందో రాదో మనకు తెలియదు. కాబట్టి దానిమీద పది లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం న్యాయం కాదని చెప్పడం సబబు కాదు. ఇన్‌వెస్టిగేషను లేకుండా ఆ పని చేసుకోడానికి వీలు లేదు. కృష్ణా బారేజీ క్రింది, కె. సి. కెనాలు క్రింద ఏమి చేయాలో దానిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. యీనాడు ఎలక్ట్రిసిటీకన్నా ఇరిగేషను మీద మనము ఎక్కువ ఖర్చు పెట్టుకుంటున్నాము. మన ఆంధ్ర దేశంలో ఇరిగేషన్ సదుపాయములు పూర్తిగా కలుగజేయవలెనంటే మూడువందల కోట్ల రూపాయలుంటేనే కాని అవన్నీ చేయలేమని ఒక మారు ప్లానింగు కమిషను సమావేశములో శ్రీ కృష్ణమాచారిగారు చెప్పినారు. కృష్ణాబ్యారేజీ, కె. సి. కెనాలు మొదలయినవన్నీ సాధించుకోవాలి. కాని ఒక పని సాగుతున్నది కాబట్టి ఇంకొకటి మానేద్దామని ఒకదానితో ఇంకొక దానికి పోటీ పెట్టి నందువల్ల ప్రయోజనం లేదు.

సుందరయ్యగారు ఎక్కువ వివరాలు కావాలని అన్నారు. ఆ వివరాలు యివ్వడం న్యాయమే. ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెడుతున్నారు అన్నది అంచానాగానైనా మెంబర్లకు యివ్వడం న్యాయమే. టోకెన్ గ్రాంటుగా వంద రూపాయలో వేయి రూపాయలు అడిగినప్పటికీ కూడా యీ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టగలము నేదీ చెప్పడము న్యాయమైన విషయం. ఆ విషయా లన్నింటినీ డిపార్టుమెంటువారు ఆలోచించి, ఎంతవరకు వివరాలు యివ్వడానికి వీలవుతుందో అంతవరకు సమాచారము ఇవ్వడానికి యత్నం చేస్తాము. పోయిన సంవత్సరం సప్లిమెంటరీ డిమాండ్సును తీసుకునిరావలసి వున్నా ఇప్పుడు తీసుకుని వచ్చారు. అవి కూడా సుందరయ్యగారు చెప్పినారు. పోయిన సంవత్సరం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, సాధారణ ఎన్నికలు మొదలై నటువంటి విషయాలు జరిగాయి. బడ్జెట్టు కూడా పాస్ చేసుకోడానికి వీలు లేకుండా vote on account మాత్రమే తీసుకున్నాము. అటువంటి పరిస్థితులలో పోయిన సంవత్సరం శాంక్షను [illegible]వంటి వాటికి సప్లిమెంటరీ డిమాండ్సు చేయలేక పోయినాము. ఇవి అన్నీ అయిపోయినవి

మాత్రమే. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] న్యాయమైనదని [illegible] న్యాయమైన మాట. కాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేయడానికి [illegible] లేకుండా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రతివాదించాను [illegible] [illegible] ఏదో ఏదో జరుగుతోందని [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] 2.56 [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేసినారు. ఇంకా [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] — చెప్పడానికి వీలు లేని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] సాహిత్య ఎకాడమీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కూడ చెప్పినారు. [illegible] [illegible] [illegible] ఒక [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] ఇంకొక [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] ఖర్చు [illegible] 10,300 [illegible] కూడా కేంద్రప్రభుత్వం [illegible] [illegible] [illegible] [illegible] 10,300 [illegible] కూడా వారి దగ్గరకు వెళ్ళి, [illegible] వచ్చేవరకు [illegible] [illegible] [illegible]. [illegible] విద్యకు సంబంధించిన విషయములపై [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] రాష్ట్రములో హిందీకోసం కేంద్ర ప్రభుత్వమువారు ఖర్చు [illegible]. [illegible] [illegible]. నాన్ హిందీ ఏరియాస్‌లో హిందీకోసం ఖర్చు పెడితే [illegible]. [illegible] [illegible] [illegible] కాన్‌స్టిట్యూషన్‌లో ఒప్పుకున్నాము. [illegible] [illegible] [illegible] [illegible] చేసే టువంటి ఖర్చు [illegible] కూడ కేంద్ర ప్రభుత్వం [illegible] కోరడం న్యాయమైన [illegible] కాదు. పెద్ద [illegible] మేదైనా డిక్షనరీ, యెన్‌సైక్లోపీడియా [illegible] వాటికి [illegible] [illegible] [illegible] గాని, యీ చిన్న విషయాలకు వాళ్ళను [illegible] [illegible] కాదేమో [illegible].

వెంకటసుబ్బయ్యగారు చేసిన ఆక్షేపణ—[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇంకా [illegible] [illegible] [illegible] [illegible]—వారు ప్రధానంగా చెప్పారు. అందులో జిల్లాలవారీగా [illegible] [illegible] లేదు; 60 మందిలో—ఆంధ్ర [illegible] గాని, తెలంగాణాలో గాని ఉన్నవారందరినీ [illegible] వీలుకాదు. [illegible] గాక [illegible] [illegible] [illegible] మాత్రం, నామినేట్ చేశారు. [illegible] ఎలక్షన్ [illegible]. [illegible] 60 మందిని నామినేట్ చేస్తున్నప్పుడు ఉండవలసిన [illegible] జిల్లాలవారి [illegible] లేకపోయినందుకు [illegible] (గవర్నమెంటే) విచారిస్తున్నాం. అయినప్పుడు, దాని మీద పెద్ద విమర్శ చేసి, దానికి తగి నటువంటి ప్రతిష్ఠ లేకుండా చేయటం న్యాయం కాదు. [illegible] సంవత్సరాలైన తరువాత ఎలక్షన్ జరుగుతుంది. ఆ ఎకాడమీ—అందరి [illegible] బలము, ప్రతిష్ఠ, అధికారాన్ని సంపాదించి దేశానికి, భాషకు, సాహిత్యానికి— సేవ చేయవలసి [illegible].

చేపల విషయంలో గంగారెడ్డిగారు హాస్యముగా చెప్పారు. [illegible] విషయానికి ఆక్షేపణ చెప్పలేదు, చాలా సంతోషం. [illegible] నేను చూచాను—ఆస్ట్రేలియా [illegible] తెచ్చిన చేపలు గోదావరిలో **thrive** అవుతున్నాయి. **Experiment** చేసే డిపార్టుమెంట్ [illegible] [illegible] అనేక పరిశోధనలు చేస్తూ [illegible]. [illegible] **experiments**.

[illegible] [illegible] [illegible] [illegible] ఎన్నో. [illegible] [illegible] కాదు, చేపల నిల్వ [illegible] ఉండేవి. చేపలు [illegible] దానికి [illegible] [illegible] చేసుకోవాలి. ఈనాడు కొత్తగా moons కనిపెడు తున్నారు. పరిశోధనా జ్ఞానం పెరుగుతోంది. [illegible] ఏ [illegible] [illegible] [illegible], చేపలు తెచ్చి అవి మన water లో, tank లో పెంపొందుతాయా లేదో experiment చేయటం అవసరం. చేపలు తీసుకుపోవ టానికి లారీలు కావాలని, marketing facilities కావాలని దానికి ప్రత్యేకం కావాలని కోరాను. అది పెద్ద విషయం కాదు.

Famine విషయంలో, ఎక్కువ కష్టము [illegible] తీసుకుంటున్నాం. Board of Revenue వారు, కలెక్టర్లు, జిల్లాలలోని పరిస్థితులు తెలుసుకుంటూనే ఉన్నారు. ఎక్కడెక్కడ పంటలు నష్టమైనవో అక్కడ తప్పకుండా కరవు నివారణ కార్యక్రమాలు చేస్తున్నారు. అన్ని జిల్లాలనుంచి కలెక్టర్లు రిపోర్ట్సు పంపిస్తున్నారు. అవన్నీ సమగ్రంగా పరిశీలించి యింకా ఏవి చేయటానికి సాధ్యం అవుతుందో అది అంతా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విన్నవిస్తున్నాను. ప్రమాదంతో ఉంటుందని అనుకో నక్కరలేదు.

Electricity లో కోటి రూపాయలు తగ్గించాలని అన్నారు. అది ఆర్థిక కారణాల వల్లనే. electricity కోసం, మద్రాసు గవర్నమెంటువారు చాలా ఖర్చుపెడుతున్నారన్నారు. వాస్తవమే. మనకు అలవి కాని ప్రోగ్రాం వేసుకున్నాం. ప్రణాళికలో 35 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఖర్చు పెట్టవలెను. ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 175 కోట్లు ఖర్చుపెట్టవలెనంటే, మనకు డబ్బు కావాలి. పన్నుల మూలంగానో small savings మూలంగానో, డబ్బు వసూలు చేసుకుంటేనే సాధ్యం అవుతుంది. గాని, అంతా కేంద్ర ప్రభుత్వమే యిస్తుందని అనుకోవడం న్యాయంకాదు. బడ్జెట position examine చేసి electricity మీద ఇంతకన్న ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీలు లేదని నిర్ణయించటం జరిగింది.

మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు పెట్టవలెనని రాజగోపాల్ నాయుడుగారు చెప్పినారు. దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ఆంధ్ర దేశంలో చాలా స్కీములు వున్నాయి. ఎన్ని చేసినా చెయ్యాలిసి ఎక్కువ కనపడుతున్నాయి. నాకు తెలుసు. ఆ విషయంలో చాలా శ్రద్ధ వహించి మనం పని చేసుకోవలసి యున్నది.

మొత్తం మీద సుందరయ్యగారు మొదలుకొని ఎవరూ యీ పద్దుల మీద ఆక్షేపణ చెప్పలేదని నా ఉద్దేశం. కాని ఈ అవకాశం తీసుకొని చాలామంది జిల్లాలలోని అనేక విషయాలను గురించి చెప్పటం తటస్థించింది. ప్రొహిబిషన్ మీదకూడ కొన్ని ఉపన్యాసాలు జరిగాయి. ఈ మాదిరిగా అనేక విషయాల మీద అభిప్రాయాలు చెప్పినందుకు సంతోషం. అసలు పద్దుల మీద ఎలాంటి ఆక్షేపణ లేనందుకు గౌరవ సభ్యులకు నమస్కారములు చెప్పుతున్నాను. నేను మరల విజ్ఞప్తి చేస్తున్నాను— స్మాల్ సేవింగ్సు విషయంలో గౌరవ సభ్యులందరూ సహాయం చేయండి [illegible] [illegible] వుండాలి

కాని లేనిపోని ఆక్షేపణలు చేసి పని చేసేవారిని నిరుత్సాహ పరచవద్దు. వచ్చే నాలుగైదు మాసాలలో 8 కోట్లకు పైగా పనులు చేయాలి.

శ్రీ పి. సుందరయ్య :—కొత్తవాటికి, యిదివరకు చేసే గ్రాంట్సు లో నుంచి మిగిలితే ఖర్చు పెట్టతామంటున్నారు. అంటే యిదివరకు బడ్జెటులో చూపినవి అసలు పెట్టకపోతే మిగులుతుంది. అది సరైన పద్ధతేనా? ఇదివరకు sanction అయినవి మాని వేస్తారా? ఆ position ప్రభుత్వం examine చేస్తారా?

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—అది కాదు. ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీ విషయం తీసుకుంటే, details లేకపోయినా వచ్చే సంవత్సరం వారి requirements కు యింత ఖర్చు పెట్టుతారని ఒక మొత్తం యిచ్చియున్నాము. Details తరువాత వస్తాయి. సరైన బడ్జెటు లేకపోయినా అది blanket provision అనుకోండి దీనిలో డిపార్టుమెంట్సుకు ఉన్న ఇబ్బందులు గమనించాలి. వచ్చే సంవత్సరమునకు అనగా 1958-59 లో కావలసిన requirements, 1959 మార్చి ఆఖరువరకు జరుగవలసిన విషయాలు ఊహించుకొని, Plan వేసుకొని, 1957 నవంబరు, డిసెంబరు నెలలలో, అనగా 16 మాసాలు ముందుగా పంపాలంటే ఎంత కష్టమో, Heads of Departments కు ఎంత ఇబ్బందైన విషయమో ఆలోచించమని కోరుతున్నాను. 16 మాసాలకు వచ్చే విషయాలు ముందుగా ఆలోచించి చేయుట సాధ్యం కాదు. అందువల్ల blanket provision యివ్వాలి. Details లేకపోయినా, ముందు sanction యివ్వాలి. "ఉన్న provision లో సంబాళించుకుంటాము, మీరు sanction చేయండి" అని అడుగుతారు. నిజమైన బడ్జెటు కావాలంటే—యింత ఆదాయం వస్తుందని, యీ పనులు చేయబోతున్నామని ఇంత ఖర్చు అవుతుందని, చెప్పాలి. అంత accurate గా తయారు చేయడం కుదరదు. ఇది అంతా gamble. ఎంత ఆదాయం వస్తుందో ఎంత ఖర్చు అవుతుందో గట్టిగా చెప్పటం కష్టం. అనేక bottle necks ఉంటాయి. ఒక సమయంలో సిమెంట్ లేకుండా ఉంటుంది. ఆటువంటి పరిస్థితులో accurate గా తయారు చేయటం కష్టం అయినా డిపార్టుమెంట్సు వారు అనుభవం గణిస్తున్నారు. Accurate గా చెప్పాలని ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి సుందరయ్య గారు ఈ విషయంలో కొంత సానుభూతి పూర్వకంగా చూస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.సుందరయ్య :—నేను అడిగినది blanket శాంక్షను చేసిన దానిలో ఖర్చుపెట్టే విషయం కాదు. బడ్జెటులో items యిచ్చి ఆ స్కీమ్సు క్రింద ఈ సంవత్సరం ఖర్చు పెట్టేదమని చెప్పి వాటికి ఖర్చు పెట్టకుండా, వాటి విషయం ప్రస్తావించకుండా, వదిలి వేసి ఆ డబ్బును కొత్త స్కీములకు ఖర్చుపెట్టే పద్ధతి సరైనదేనా?

డా. బి. గోపాలరెడ్డి :—వాటిని వదలివేయుటంకాదు ; మళ్ళీ అనేక విషయాలు తరువాత పునరాలోచించుకోవలసి వుంటుంది. కొన్నింటికి priority యివ్వవలసి వస్తుంది. అనేక considerations ఉంటాయి. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు

బడ్జెటును యదార్థం చేయటానికి ప్రయత్నం చేస్తాము. బడ్జెటు కేవలం ఒక్క తమాషా ఒక mockery గాకుండా, ప్రజా ప్రతినిధులవద్ద ఆమోదం పొందటం అనే విషయమే. గాకుండా, బడ్జెటుకు గౌరవం, ప్రతిష్ట విలువ యివ్వాలి అనటమనే విషయంలో సుబ్బరయ్య గారితో ఏకీభవిస్తున్నాను. అయితే బడ్జెటులో చాలా యిబ్బందులు కూడ ఉన్నవని చెప్పగలను.

మిస్టర్ చైర్మన్:—ఈ సమావేశం ఇంతటితో ముగిసినది. తిరిగి రేపు 8½ గంటలకు సమావేశమవుతుంది.

The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 31st October, 1957.
